LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక 17, | పేజీలు -12 | ఆదివారం - 16 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


# భూ బ్యాంకుపై సర్కార్ ఫోకస్

## ఫ్యూచర్ సిటీ..

- ప్రభుత్వ, అసైన్డ్ భూములపై అధికార యంత్రాంగం దృష్టి
- భూ బ్యాంకును సిద్ధం చేసే పనిలో అధికారులు
- ప్రభుత్వం ఫోర్త్‌సిటీని నిర్మించే విషయంలో ప్రపంచ స్థాయిలో పెట్టుబడిదారులను ఆహ్వానిస్తోంది
- యాచారం, కందుకూరు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మంచాల, కడ్తాల్, మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి తదితర మండలాల్లో భూ బ్యాంకును సిద్ధం




యాచారం: ప్రభుత్వ, అసైన్డ్ భూములపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. ఫ్యూచర్‌సిటీ ఏర్పాటు చేస్తున్న ఆయా మండలాల్లో ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఎన్ని ఉన్నాయో గుర్తించే పనిలో నిమగ్నమైంది. తాజాగా సర్కార్ ఆదేశాల మేరకు ఆయా తహసీల్దార్లు తమ మండలాల పరిధిలోని ఏయే గ్రామాల్లో ప్రభుత్వ, అసైన్డ్, భూదాన్, సీలింగ్ భూములున్నాయో రికార్డులను పరిశీలిస్తున్నారు. మిగతా..2లో

# గంగా నదిలానే బీజేపీ విజయం కూడా..

- బీహార్ లో గెలుపుపై మోదీ కీలక వ్యాఖ్యలు
- గంగా నది బీహార్ మీదుగా బెంగాల్ కు పారుతుంది
- బీహార్ లో బీజేపీ గెలుపు బెంగాల్ లో విజయానికి మార్గం సుగమం
- పార్టీ కార్యకర్తలే బీజేపీకి బలమన్న మోదీ



ఢిల్లీ: “గంగా నది బీహార్ మీదుగా పశ్చిమ బెంగాల్ కు పారుతుంది.. ఆ నదిలాగానే బీజేపీ విజయం కూడా..” అంటూ ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం తర్వాత ఢిల్లీలోని బీజేపీ కేంద్ర మిగతా..2లో




## హైడ్రాపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు హైకోర్టు తీవ్ర హెచ్చరిక
- కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టీకరణ
- తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ పనులపై కోర్టు ధిక్కరణ పిటిషన్
- చట్ట ప్రకారమే పనులు చేయాలని న్యాయస్థానం సూచన
- ప్రజారోగ్యం కోసమే వ్యర్థాలు తొలగించామన్న కమిషనర్

# అది మాకు గుణపాఠం

**బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం**

ప్రతిపక్ష ఇండియా కూటమికి ఎదురుదెబ్బ

ఫలితాల నుంచి ఎంతో నేర్చుకోవాలన్న స్టాలిన్



బీహార్ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. ఈ ఎన్నికల ఫలితాలు ‘ఇండియా’ కూటమికి ఒక పాఠం లాంటివని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు అభినందనలు తెలియజేస్తూనే, కూటమి ఓటమిపై

# హరీశ్‌రావు నైజం మోసం చేయడమే

## హరీశ్‌రావుపై మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించిన కవిత

పార్టీలో ఉంటూనే హరీశ్ ద్రోహం చేశారని ఆరోపణ

కేటీఆర్ సోషల్ మీడియా వదిలి బయటకు రావాలని హితవు



హైదరాబాద్: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మోసం చేయడమే ఆయన నైజమని, పార్టీలో ఉంటూనే ద్రోహం చేశారని ఆమె ఆరోపించారు. మెదక్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఓటమికి కారణం తాను కాదని తప్పించుకోవడం హరీశ్‌రావుకు అలవాటని, ఆయన గురించి గట్టిగా మాట్లాడినందుకే తనను పార్టీ నుంచి బయటకు పంపారని గుర్తుచేశారు. మిగతా..2లో



## క్షమాపణలు చెప్పినా తగ్గని ట్రంప్..

**బీబీసీపై భారీ దావాకు సిద్ధం**

- బీబీసీపై 5 బిలియన్ డాలర్ల దావా వేస్తానన్న ట్రంప్
- తన ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేశారని ఆరోపణ
- వచ్చే వారం దావా వేయనున్నట్లు స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు
- ఇప్పటికే క్షమాపణ చెప్పిన బీబీసీ.. దావాకు చట్టబద్ధత లేదన్న సంస్థ
- 2021 నాటి క్యాపిటల్ హిల్ అల్లర్ల ప్రసంగంపై వివాదం

## కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో భారీగా నియామకాలు.. 15 వేల పోస్టులకు నోటిఫికేషన్

ఇప్పటికే ప్రారంభమైన దరఖాస్తులు.. డిసెంబర్ 4 తో ముగియనున్న గడువు




టీచింగ్, నాన్ టీచింగ్ విభాగాల్లో ఖాళీలు

రెండంచెల రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక

# సీఐఐ సదస్సు వేదికగా ఏపీకి పెట్టుబడుల పంట..

**రేమాండ్ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన**

- సీఐఐ సదస్సు రెండో రోజు పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ
- రూ.1201 కోట్ల రేమాండ్ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన
- అనంతపురం జిల్లాలో మూడు యూనిట్లు ఏర్పాటు చేయనున్న రేమాండ్
- ఈ ప్రాజెక్టులతో 6,500 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు
- ఎల్జీ కెమ్, ఇఫ్కో, జపాన్, న్యూజిలాండ్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశం




అమరావతి: విశాఖపట్నం వేదికగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఏపీకి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోంది. సదస్సు రెండో రోజు సీఎం చంద్రబాబు.. ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ రేమాండ్ గ్రూప్‌కు చెందిన మూడు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రూ.1201 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టులను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనున్నారు. మిగతా..2లో



## ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం నా అదృష్టం: పురందేశ్వరి

- రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి త్వరలో టెండర్లు పిలుస్తామని ప్రకటన
- మొంథా తుపాను నష్టంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించానని వెల్లడి
- గోదావరి పుష్కరాల నిర్వహణపై అధికారులతో సమావేశం

# నితీశ్‌కు పదోసారి సీఎం యోగం..

**బీజేపీ మద్దతు వెనుక బలమైన కారణాలు**

ఎక్కువ సీట్లు గెలిచినా బీజేపీ ఆయనకే మద్దతు

కేంద్ర ప్రభుత్వంలో జేడీయూ ఎంపీల పాత్ర కీలకం

మహిళలు, ఈబీసీ వర్గాల ఓటు బ్యాంకు ప్రధాన కారణం

ఐదేళ్లూ పదవిలో కొనసాగడంపై రాజకీయ వర్గాల్లో చర్చ

9 సార్లు ఎమ్మెల్సీగానే ముఖ్యమంత్రిగా రికార్డు



బీహార్ : బీహార్ ముఖ్యమంత్రిగా మరోసారి నితీశ్ కుమార్ పగ్గాలు చేపట్టడం దాదాపు ఖాయమైంది. బీజేపీకి జేడీయూ కన్నా ఎక్కువ సీట్లు ఉన్నప్పటికీ, ఎన్డీయే కూటమి ఆయన నాయకత్వానికే మొగ్గు చూపుతోంది. మిగతా..2లో

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి..

**ప్రత్యక్షమైన బెట్టింగ్ సైట్!**




తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి

సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

## జేడీయూ, బీజేపీ కన్నా ఎక్కువ ఓట్లు ఆర్జేడీకే.. అయినా తప్పని ఓటమి



బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల షేర్ లో ఆర్జేడీదే ఆధిక్యం

మొత్తం ఓట్లలో 23 శాతం ఓట్లు తేజస్వీ యాదవ్ పార్టీకే..

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com


# భూ బ్యాంకుపై సర్కార్ ఫోకస్

మొదటి పేజి తరువాయి

వివరాల సేకరణలో అధికారులు

ఫ్యూచర్‌సిటీ ఏర్పాటు చేస్తున్న సమీపంలోని మండలాల్లో భూ బ్యాంకును సిద్ధం చేసే పనిలో అధికారులు తలమునకలయ్యారు. యాచారం, కందుకూరు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మంచాల, కడ్తాల్, మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి తదితర మండలాల్లో భూ బ్యాంకును సిద్ధం చేస్తున్నారు. ఆయా మండలాల్లో 250 ఎకరాలున్న గ్రామాలు, సర్వే నంబర్లను గుర్తిస్తున్నారు. ఎంత మంది అసైన్డ్ రైతులున్నారు.. కబ్జాలో ఉన్న వారెందరు.. ఆ భూములు చదునుగా ఉన్నాయా.. గుట్టలు, రాళ్లు, రప్పలతో ఉన్నాయా అనే విషయాలపై గూగుల్ మ్యాప్‌లతో నివేదిక సిద్ధం చేస్తున్నారు. చెరువులు, కుంటలున్నాయా.. సాగుకు యోగ్యమైనది ఎంత అనే విషయాలపై భూములను పరిశీలిస్తున్నారు.

గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో..

ప్రభుత్వం ఫోర్త్‌సిటీని నిర్మించే విషయంలో ప్రపంచ స్థాయిలో పెట్టుబడిదారులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు కందుకూరు మండల పరిధిలోని మీరాఖాన్‌పేటలో వచ్చే నెల 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటుకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. పారిశ్రామికవేత్తలు తమ సంస్థల ఏర్పాటుకు అడిగిన వెంటనే కావాల్సిన భూమిని అప్పగించేందుకు అధికార యంత్రాంగం భూ బ్యాంకును సిద్ధం చేస్తోంది. యాచారం మండల పరిధిలోని యాచారం, మొండిగౌరెల్లి, చింతుల్ల, చింతపట్ల, నల్లవెల్లి, తక్కళ్లపల్లి, మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో వందలాది ఎకరాల అసైన్డ్, ప్రభుత్వ భూములున్నట్లు గుర్తించారు. మంచాల, కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు గ్రామాల్లో వందలాది ఎకరాలున్నట్లు లెక్కలు వేశారు. భూ బ్యాంకు సిద్ధంపై ఓ రెవెన్యూ అధికారిని 'సాక్షి' సంప్రదించగా నిజమేనని తెలియజేశారు. మరోవైపు భూ బ్యాంకు కోసం అధికార యంత్రాంగం ఉరుకులు, పరుగులు పెడుతుండటంతో ఆయా గ్రామాల్లోని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. జీవనోపాధి పొందే భూములను సేకరిస్తే బతికేది ఎలా అని ఆందోళన చెందుతున్నారు.

# గంగా నదిలానే బీజేపీ విజయం కూడా..

మొదటి పేజి తరువాయి

ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో మోదీ పాల్గొన్నారు. పార్టీ ఆఫీసుకు వచ్చిన మోదీకి కార్యకర్తలు, నేతలు ఘన స్వాగతం పలికారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అగ్రనేతలు, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ మోదీని గజమాలతో సత్కరించారు. అనంతరం నరేంద్ర మోదీ పార్టీ నేతలు, కార్యర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కార్యకర్తలే బీజేపీకి బలమని పేర్కొన్నారు. 'మీ ఆశలే నా ఆశయాలు, మీ కలలే నాకు స్ఫూర్తి, పార్టీకి మీరే బలం' అంటూ కార్యకర్తలపై పొగడ్తల వర్షం కురిపించారు. బీహార్ లో బీజేపీ సంచలన విజయానికి కార్యకర్తల నిర్విరామ కృషే కారణమన్నారు. గంగా నది బీహార్ నుంచి బెంగాల్ కు ప్రవహిస్తుందని, బీహార్ లో బీజేపీ విజయం బెంగాల్ లో పార్టీ విజయానికి మార్గం చూపుతోందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగబోయే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక్క బెంగాల్ మాత్రమే కాదు, ఈ విజయం దక్షిణాది రాష్ట్రాల్లోనూ పార్టీని విజయతీరాలకు చేర్చేలా కార్యకర్తల్లో ఉత్సాహం నింపిందని మోదీ చెప్పారు. బీహార్ లో జంగిల్ రాజ్ పాలనను అంతమొందించినట్లే పశ్చిమ బెంగాల్ లోనూ జంగిల్ రాజ్ ను తరిమికొట్టాలని అక్కడి బీజేపీ కార్యకర్తలకు మోదీ విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఇప్పటి నుంచే రంగంలోకి దిగాలని పార్టీ కార్యకర్తలకు మోదీ సూచించారు.

# అది మాకు గుణపాఠం

మొదటి పేజి తరువాయి

కూటమి ఓటమిపై తన అభిప్రాయాలను వెల్లడించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 243 స్థానాలకు గాను ఎన్డీఏ కూటమి 202 స్థానాల్లో జయభేరి మోగించింది. మరోవైపు, అధికారమే లక్ష్యంగా బరిలోకి దిగిన మహాఘట్‌బంధన్ కేవలం 34 సీట్లకే పరిమితమై ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో స్టాలిన్ ఎక్స్ వేదికగా స్పందించారు. "బీహార్‌లో విజయం సాధించిన నితీశ్ కుమార్‌కు అభినందనలు. గట్టిగా పోరాడిన తేజస్వి యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను. ఎన్నికల ఫలితాలు అనేవి సంక్షేమ పథకాలు, సరైన పొత్తులు, రాజకీయ సందేశంపై ఆధారపడి ఉంటాయి. ఈ ఫలితాలు ఇండియా కూటమికి ఒక పాఠం. దీని నుంచి మనం ఎంతో నేర్చుకోవాలి" అని స్టాలిన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇండియా కూటమిలో అనుభవజ్ఞులైన నేతలు ఉన్నారని, సవాళ్లను అధిగమించే వ్యూహాలను వారు రచిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ఎన్నికల సంఘం (ఈసీ) పనితీరుపై స్టాలిన్ విమర్శలు గుప్పించారు. ఈసీపై వస్తున్న ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేయలేమని, దాని ప్రతిష్ట దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. జాతీయ రాజకీయాల్లో స్టాలిన్ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# షాకిచ్చిన ఉప ఫలితాలు

న్యూఢిల్లీ: వివిధ రాష్ట్రాల్లోని 8 నియోజకవర్గాలకు ఈనెల 11వ తేదీన జరిగిన ఉప ఎన్నికల్లో నాలుగింటిని అధికార పక్షాలు దక్కించుకున్నాయి. బీజేపీ పాలిత రాజస్తాన్‌లో కాంగ్రెస్ ఒక సీటును గెలుచుకోగా, జమ్మూకశ్మీర్‌లోని బుద్గాం స్థానం అధికార నేషనల్ కాన్ఫరెన్స్ మొట్టమొదటిసారిగా ఓటమి పాలైంది. ఇక్కడ పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ(పీడీపీ)అభ్యర్థి విజయం సాధించారు. జమ్మూకశ్మీర్‌లోని నగ్రోటా సీటును బీజేపీ నిలబెట్టుకుంది. మిజోరంలో ప్రధాన ప్రతిపక్షం మిజో నేషనల్ ఫ్రంట్(ఎంఎన్‌ఎఫ్) డంపా సీటును, పంజాబ్‌లోని తరన్‌తరన్ స్థానాన్ని ఆప్, జార?ండ్‌లోని ఘట్‌శిలా స్థానాన్ని జేఎంఎం నిలబెట్టుకున్నాయి. అదేవిధంగా, తెలంగాణలోని జుబ్లీహిల్స్ స్థానాన్ని బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ దక్కించుకుంది. ఒడిశాలోని నౌపద స్థానాన్ని బీజేపీ భారీ మెజార్టీతో తిరిగి గెలుచుకుంది. ఉప ఎన్నిక ఫలితాలపై ప్రధాని మోదీ స్పందించారు. బీజేపీ అభ్యర్థులకు విజయం అందించిన జమ్మూకశ్మీర్‌లోని నగ్రటా, ఒడిశాలోని నౌపడ నియోజకవర్గాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొత్తగా ఎమ్మెల్యేలైన దేవయాని రాణా, ధొలాకియాలను ఆయన అభినందించారు. వీరి గెలుపునకు అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు ఎక్స్‌లో ధన్యవాదాలు తెలిపారు.

కంచుకోటలో ఎన్‌సీ ఓటమి

బుద్గాం నియోజకవర్గం అబ్దుల్లాల కుటుంబానికి కంచుకోటగా ఉంది. గతేడాది జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స(ఎన్‌సీ) అగ్రనేత ఒమర్ అబ్దుల్లా బుద్గాంతోపాటు గండేర్‌బల్ స్థానాల నుంచి పోటీ చేసి గెలుపొందారు. అనంతరం, సీఎం అయ్యాక బుద్గాంకు రాజీనామా చేశారు. దీంతో, 11న ఉప ఎన్నిక జరిగింది. తాజాగా వెలువడిన ఫలితాల్లో ఇక్కడ ప్రతిపక్ష పీడీపీ అభ్యర్థి ఆగా సయ్యద్ ముంతజీర్ విజయం సాధించారు. ఎన్‌సీ అభ్యర్థి ఆగా సయ్యద్ మెహ్మూద్‌పై ముంతజీర్ 4,478 ఓట్ల తేడాతో గెలుపొంది రికార్డు నెలకొల్పారు. 1957లో మొదటిసారిగా ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఓటమి ఎరుగని ఎన్‌సీకి మొట్టమొదటి పరాజయమిది.

డిపాజిట్ కోల్పోయిన ఎన్‌సీ

జమ్మూకశ్మీర్‌లోని నగ్రోటా స్థానాన్ని బీజేపీ అభ్యర్థి దేవయాని రాణా గెలుచుకున్నారు. జమ్మూకశ్మీర్ నేషనల్ పాంథర్స్ పార్టీ(జేకేఎన్‌పీపీ)కి చెందిన హర్‌ష్ దేవ్ సింగ్‌పై 24,647 ఓట్ల తేడాతో దేవయాని గెలిచారు. ఇక్కడ నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థిని షమీమ్ బేగం డిపాజిట్ కోల్పోయారు. ఆమెకు కేవలం 10,872 ఓట్లు మాత్రమే దక్కాయి. దివంగత ఎమ్మెల్యే దేవేందర్ సింగ్ రాణా కుమార్తె దేవయాని. దేవేందర్ మరణంతో ఉప ఎన్నిక జరిగింది.

నౌపడలో బీజేపీ భారీ మెజార్టీ

ఒడిశాలోని నౌపద స్థానాన్ని బీజేపీ అభ్యర్థి జే ధొలాకియా గెలుచుకున్నారు. సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్‌కు చెందిన ఘాసీ రామ్ మాఝిపై 83,748 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. దివంగత బీజేడీ ఎమ్మెల్యే రాజేంద్ర ధొలాకియా కుమారుడు జె. రాజేంద్ర మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.

అధికార పార్టీకి ఎదురుదెబ్బ

రాజస్తాన్‌లో అధికార పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. అంటా స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ చేతిలో పరాజయం పాలైంది. బీజేపీ అభ్యర్థి మోర్పాల్ సుమన్‌పై కాంగ్రెస్ నేత ప్రమోద్ జైన్ భయా 15,612 ఓట్ల తేడాతో గెలిచారు. బీజేపీకి చెందిన ఎమ్మెల్యే కన్వర్ లాల్ మీనా ఓ క్రిమినల్ కేసులో దోషిగా తేలడంతో అనర్హత వేటు పడింది. దీంతో, ఇక్కడ ఉప ఎన్నిక జరిగింది.

సీటు నిలుపుకున్న ఆప్

పంజాబ్‌లోని తరన్ తరన్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఆప్ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధు తన సమీప ప్రత్యర్థి, శిరోమణి అకాలీదళ్‌కు చెందిన సుఖ్‌వీందర్ కౌర్ రణ్‌ధవాపై 12,091 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆప్ ఎమ్మెల్యే కశ్మీర్ సింగ్ సొహాల్ జూన్‌లో చనిపోవడంతో ఇక్కడ ఉప ఎన్నిక జరిపారు.

జార్ఖండ్‌లో బీజేపీ ఓటమి

జార్ఖండ్‌లోని ఘట్‌శిలా నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో జార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం)కు చెందిన సోమేశ్ చంద్ర సోరెన్, సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన బాబూలాల్ సోరెన్‌ను 38,500 ఓట్ల తేడాతో ఓడించారు. జేఎంఎం ఎమ్మెల్యే రాందాస్ సోరెన్ కుమారుడే సోమేశ్. రాందాస్ ఆగస్ట్ 15వ తేదీన హఠాన్మరణం చెందగా ఉప ఎన్నిక చేపట్టారు.

స్వల్ప తేడాతో విజయం

అధికార జొరాం పీపుల్స్ మూవ్‌మెంట్(జెడ్‌పీఎం) అభ్యర్థి వన్‌లాల్ సైలోవా స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఆయనపై ఎంఎన్‌ఎఫ్ అభ్యర్థి ఆర్.లాల్‌థంగ్లియా 562 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఎంఎన్‌ఎఫ్‌కు చెందిన డంపా శాసనసభ్యుడు లాల్‌రిన్‌ట్లువాంగా సైలో జూలైలో చనిపోవడంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించారు.

# సీఐఐ సదస్సు వేదికగా ఏపీకి పెట్టుబడుల పంట..

మొదటి పేజి తరువాయి

వీటి ద్వారా సుమారు 6,500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌తో పాటు రేమాండ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ మైనీ, కార్పొరేట్ డెవలప్‌మెంట్ హెడ్ జతిన్ ఖన్నా పాల్గొన్నారు. రేమాండ్ గ్రూప్.. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అప్పారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోదు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఈ సదస్సులో భాగంగా సీఎం చంద్రబాబు పలు దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఎల్జీ కెమ్, అట్మాస్పియర్ కోర్, ఇఫ్కో, కార్డెలియా క్రూయిజెస్, సుమిటోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ వంటి ప్రముఖ సంస్థల అధిపతులతో పాటు న్యూజిలాండ్, జపాన్, మెక్సికో దేశాల ప్రతినిధులతోనూ చర్చలు జరపనున్నారు. సీఎం సమక్షంలో శ్రీసిటీలోని పలు ప్రాజెక్టులతో పాటు మరిన్ని సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదరనున్నాయి.

# నితీశ్‌కు పదోసారి సీఎం యోగం..

మొదటి పేజి తరువాయి

ఒకవేళ ఇదే జరిగితే, నితీశ్ కుమార్ పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి రికార్డు సృష్టించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉందని ఎన్డీయే వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో మహిళలు, దళితులు, అత్యంత వెనుకబడిన వర్గాల (ఈబీసీ) ఓట్లు ఎన్డీయే కూటమికి భారీగా పడటంలో నితీశ్ కీలక పాత్ర పోషించారు. దీనికి తోడు కేంద్రంలో బీజేపీ, టీడీపీ తర్వాత 12 మంది ఎంపీలతో జేడీయూ మూడో అతిపెద్ద భాగస్వామ్య పక్షంగా ఉంది. ఈ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో నితీశ్‌ను కాదని బీజేపీ ముందుకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. ఎల్జేపీ ఎంపీ శాంభవి చౌదరి, 'హమ్' నేత జితన్ రామ్ మాంఝీ వంటి మిత్రపక్ష నేతలు కూడా నితీశ్‌కే మద్దతు తెలుపుతున్నారు. అయితే, నితీశ్ ఐదేళ్ల పూర్తికాలం సీఎంగా కొనసాగుతారా? అనే దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకున్న బీజేపీ.. ఒకటి, రెండేళ్ల తర్వాత తమ అభ్యర్థిని సీఎం పీఠంపై కూర్చోబెట్టాలని భావించవచ్చని అంచనాలున్నాయి. నితీశ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని కూడా ఒక కారణంగా చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. నితీశ్‌కు 'పల్టూ రామ్' అనే విమర్శలు ఉన్నప్పటికీ, 'సుశాసన్ బాబు'గా ప్రజల్లో ఆదరణ పొందారు. ఇప్పటివరకు 9 సార్లు సీఎంగా ప్రమాణం చేసిన ఆయన, ప్రతిసారీ శాసనమండలి సభ్యుడిగానే (ఎమ్మెల్సీ) ఆ పదవి చేపట్టడం విశేషం.

## కుటుంబానికో పారిశ్రామికవేత్తే లక్ష్యం: మంత్రి లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్ల హబ్‌గా, దేశానికి టెక్ రాజధానిగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. "కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త" అన్నదే తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఆర్‌ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ.10,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిందని తెలిపారు. సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో 'ఆర్ టిఐహెచ్-వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్' అంశంపై జరిగిన సదస్సులో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2029 నాటికి రాష్ట్రాన్ని ఇన్నోవేషన్ ఆధారిత వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దీని ద్వారా 20,000కు పైగా స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలు సృష్టించడమే ధ్యేయమని వివరించారు. ఇది కేవలం స్టార్టప్‌ల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని, విద్యార్థుల నుంచి ప్రభుత్వ శాఖల వరకు అందరిలోనూ ఇన్నోవేషన్ మైండ్‌సెట్ కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ దార్శనికతకు కార్యరూపం ఇచ్చేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులను ఇది ఒకే వేదికపైకి తెస్తుందన్నారు. స్టార్టప్‌లకు ప్రభుత్వమే తొలి కస్టమర్‌గా ఉంటుందని, ప్రభుత్వ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు హ్యాకథాన్‌లు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ లక్ష్యాల సాధన కోసమే 'ఏపీ ఇన్నోవేషన్ - స్టార్టప్ పాలసీ 2024'ను ప్రవేశపెట్టినట్టు లోకేశ్ వెల్లడించారు.

## మంత్రి లోకేశ్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూ

ఈ కార్యక్రమం సందర్భంగా మంత్రి లోకేశ్ సమక్షంలో 6 సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) జరిగాయి. ముఖ్యంగా ఆర్‌ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూ.10,000 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా, స్టార్టప్ యూఏఈ, క్వాంటమ్ ఏఐ, ఏపీ వాగ వంటి ఇతర సంస్థలతోనూ ఒప్పందాలు కుదిరాయి. ఈ కార్యక్రమంలో ఆర్ టీఐహెచ్ సీఈఓ ధాత్రి రెడ్డి, టాటా ఇన్నోవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి అరోరా తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పాలసీలు అద్భుతం... సీఎం చంద్రబాబును ప్రశంసించిన రేమాండ్స్ గ్రూప్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి పథంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక టౌన్‌షిప్‌గా ఉన్న శ్రీసిటీకి అదనంగా 6 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నట్టు వెల్లడించారు. శ్రీసిటీని రాష్ట్ర అభివృద్ధికి ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. సదస్సు రెండో రోజైన శనివారం సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొని, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిపై తన దార్శనికతను ఆవిష్కరించారు. సీఐఐ సదస్సు నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు, రేమాండ్స్ గ్రూప్‌కు చెందిన 3 ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, శ్రీసిటీలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన 5 కంపెనీలను లాంఛనంగా ప్రారంభించారు. శ్రీసిటీలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన పలు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "భారతదేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక టౌన్‌షిప్ శ్రీసిటీ. డైకెన్, ఇసుజు, క్యాడ్బరీ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇక్కడి నుంచే తమ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నాయి. మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు శ్రీసిటీకి రావాలి. ఇప్పటికే బెల్జియం, జపాన్, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి దేశాలకు చెందిన హెల్త్‌కేర్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ పరికరాల కంపెనీల నుంచి రూ.8.87 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చాం" అని తెలిపారు. గత రెండు రోజులుగా జరిగిన సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, మొత్తంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని చంద్రబాబు వివరించారు. "త్వరలోనే శ్రీసిటీకి మరో 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. రాబోయే రోజుల్లో 50కి పైగా దేశాలకు చెందిన కంపెనీలు శ్రీసిటీ నుంచి పనిచేస్తాయి. తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగాలు లభించి, శ్రీసిటీ ఒక అభివృద్ధి మోడల్‌గా మారుతుంది. దీని సమీపంలోనే ఒక ఎయిర్‌స్ట్రిప్ నిర్మించే ఆలోచన కూడా ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం శ్రీసిటీ తరహా మోడల్స్ రాష్ట్రంలో మరిన్ని రావాలి. దేశంలోనే తొలిసారిగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఏపీ ప్రభుత్వం ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తోంది. 2028 నాటికి శ్రీసిటీని దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి బాటలు.. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం

రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. "2014-19 మధ్య కాలంలోనే కియా కార్ల ఫ్యాక్టరీని సీమకు తెచ్చాం. ఇప్పుడు అదే ప్రాంతంలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్లు కూడా రాబోతున్నాయి. అనంతపురం జిల్లాకు రేమాండ్స్ సంస్థ రావడం శుభపరిణామం. కియా సమీపంలోనే రేమాండ్స్ ఆటో కాంపోనెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3-4 ఏళ్లలోనే చేరుకుంటాం. రేమాండ్స్ సంస్థ 2027 నాటికి తమ ప్రాజెక్టులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. విమానాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రేమాండ్స్ ఉత్పత్తులు తయారు చేయడం అభినందనీయం" అని అన్నారు.

ఏపీ పాలసీలు భేష్: రేమాండ్స్ గ్రూప్ ప్రశంస

రేమాండ్స్ గ్రూప్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ ప్రతినిధి గౌతమ్ మైనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. "ఏపీలో పరిశ్రమలకు అనుమతులు చాలా వేగంగా లభిస్తున్నాయి. ఇక్కడి పారిశ్రామిక విధానాలు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా మేము ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లోకి అడుగుపెట్టాం. ఈ రంగాల్లో మా గ్రూప్ మరింత బలోపేతం అవుతుంది" అని ఆయన వివరించారు.

రూ.3,500 కోట్లకు పైగా కొత్త పెట్టుబడులు

రేమాండ్స్ గ్రూప్ రాష్ట్రంలో మొత్తం రూ.1,201 కోట్ల పెట్టుబడితో మూడు ప్రాజెక్టులను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనుంది. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అపారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోడు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్లను నెలకొల్పనుంది. వీటి ద్వారా ప్రత్యక్షంగా 6,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. మరోవైపు, శ్రీసిటీలో ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా రంగాల్లో 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.2,320 కోట్ల విలువైన ఎంఓయూలు కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా మరో 12,365 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె.విజయానంద్, శ్రీసిటీ ఎండీ రవి సానారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైడ్రాపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హైడ్రా) కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌కు హైకోర్టు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేసింది. మీకు అధికారం ఉంటే, తమకు అంతకంటే ఉన్నతమైన అధికారం ఉందని స్పష్టం చేసింది. కోర్టు అధికారం రుచి చూడాల్సి వస్తుందని, ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని ఘాటుగా వ్యాఖ్యానించింది. మంచి పనులు చేసి ప్రజల మన్ననలు పొందితేనే అందరూ అంగీకరిస్తారని, చట్టబద్ధంగా, పద్ధతి ప్రకారం ముందుకెళ్లాలని హితవు పలికింది. రంగారెడ్డి జిల్లా ఖానామెట్‌లోని తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ పనులకు సంబంధించి దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. గత ఆదేశాల మేరకు ఆన్‌లైన్‌లో హాజరైన కమిషనర్ రంగనాథ్‌ను ఉద్దేశించి న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. చెరువుల పరిరక్షణ మంచిదే అయినా, అది చట్ట ప్రకారం జరగాలని సూచించారు. వారాంతాల్లో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా 50-100 గజాల స్థలాల్లోని చిన్న నిర్మాణాలను కూల్చివేస్తున్నారని, కోర్టు ఉత్తర్వులు ఆచరణలో ఉల్లంఘనకు గురవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ రంగనాథ్ స్పందిస్తూ, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించే ఉద్దేశం తమకు లేదని విన్నవించారు. తమ్మిడికుంట ప్రాంతం డంపింగ్ యార్డుగా మారి, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, అందుకే వైద్య వ్యర్థాలు, చెత్తను మాత్రమే తొలగించామని వివరించారు. కోర్టు స్టే ఇచ్చిన వెంటనే పనులు నిలిపివేశామని తెలిపారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ, కోర్టు ఆదేశాల తర్వాత కూడా పనులు కొనసాగించారని, దీనివల్ల భూములు ముంపునకు గురయ్యాయని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, తదుపరి విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా వేశారు.

# క్షమాపణలు చెప్పినా తగ్గని ట్రంప్..

## బీబీసీపై భారీ దావాకు సిద్ధం

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రముఖ మీడియా సంస్థ బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ) మధ్య వివాదం ముదురుతోంది. 2021లో తాను చేసిన ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేశారని ఆరోపిస్తూ, బీబీసీపై వచ్చే వారం 5 బిలియన్ డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. 2021 జనవరి 6న యూఎస్ క్యాపిటల్ భవనంపై తన మద్దతుదారులు దాడి చేసిన రోజున ట్రంప్ చేసిన ప్రసంగాన్ని బీబీసీ తన డాక్యుమెంటరీలో వక్రీకరించిందని ట్రంప్ న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. డాక్యుమెంటరీని ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పడంతో పాటు ఒక బిలియన్ డాలర్లకు తగ్గకుండా నష్టపరిహారం చెల్లించాలని వారు శుక్రవారాన్ని గడువుగా విధించారు. ఈ డాక్యుమెంటరీ వల్ల తమ క్లయింట్ కీర్తి ప్రతిష్ఠలకు, ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై బీబీసీ స్పందిస్తూ, ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేయడం తప్పుడు నిర్ణయం అని అంగీకరించింది. గురువారం ట్రంప్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు కూడా తెలియజేసింది. అయితే, తమపై దావా వేయడానికి ఎలాంటి చట్టపరమైన ఆధారాలు లేవని స్పష్టం చేసింది. దీనిపై ఫ్లోరిడా పర్యటనకు వెళ్తూ ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడిన ట్రంప్, "మేము వారిపై 1 నుంచి 5 బిలియన్ డాలర్ల వరకు దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఇది జరగవచ్చు. వారు నా నోటి నుంచి వచ్చిన మాటలనే మార్చేశారు. వారే మోసం చేశారని అంగీకరించినప్పుడు నేను దావా వేయక తప్పదు" అని అన్నారు. ఈ విషయంపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో ఇంకా మాట్లాడలేదని, ఈ వారాంతంలో ఫోన్ చేసి చర్చిస్తానని ట్రంప్ తెలిపారు. బీబీసీ తన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ పనోరమాలో ప్రసారం చేసిన ఈ డాక్యుమెంటరీలో ట్రంప్ ప్రసంగంలోని మూడు వేర్వేరు వీడియో భాగాలను కలిపి.. అల్లర్లను ఆయనే రెచ్చగొట్టినట్లుగా చిత్రీకరించారని, ఇది పూర్తిగా అవాస్తవం, పరువు నష్టం కలిగించే చర్య అని ట్రంప్ న్యాయవాదులు వాదిస్తున్నారు.

# ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం నా అదృష్టం: పురందేశ్వరి

అమరావతి: ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించడం తన అదృష్టంగా భావిస్తున్నానని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఇటీవల కామన్వెల్త్ మహిళా సదస్సులో ఐదు రోజుల పాటు పాల్గొని తిరిగి వచ్చిన ఆమె ఈరోజు రాజమండ్రిలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పురందేశ్వరి పలు జాతీయ, స్థానిక అంశాలపై స్పందించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం ద్వారా ప్రజలు స్పష్టమైన సందేశం ఇచ్చారని వ్యాఖ్యానించారు. స్థానిక అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ, రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని పురందేశ్వరి హామీ ఇచ్చారు. తన కృషి ఫలితంగా కొవ్వూరులో రెండు రైళ్లు, అనపర్తిలో జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం కల్పించగలిగామని తెలిపారు. పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, మొంథా తుపాను వల్ల కలిగిన నష్టంపై కూడా కేంద్రంతో చర్చించానని ఆమె పేర్కొన్నారు. అనంతరం గోదావరి పుష్కరాల నిర్వహణపై అధికారులతో పురందేశ్వరి సమీక్ష సమావేశం నిర్వహించారు. పుష్కర పనులకు సంబంధించిన అంచనాలను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు. శాఖాపరమైన విధానాలపై వారికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

# జేడీయూ, బీజేపీ కన్నా ఎక్కువ ఓట్లు ఆర్జేడీకే.. అయినా తప్పని ఓటమి

బీహార్ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) ఓటమి పాలైన విషయం తెలిసిందే. కాంగ్రెస్, వామపక్ష పార్టీలతో జట్టు కట్టి మహాఘట్ బంధన్ తో ఆర్జేడీ ఈ ఎన్నికలను ఎదుర్కొంది. అయితే, ఫలితాల్లో మాత్రం ఊహకందని రీతిలో కేవలం 35 సీట్లను మాత్రమే గెల్చుకుంది. ఆర్జేడీ సొంతంగా కేవలం 25 సీట్లను మాత్రమే గెల్చుకుంది. పార్టీ చరిత్రలోనే ఇంత తక్కువ సీట్లు గెల్చుకోవడం ఇది రెండోసారి కావడం గమనార్హం. అయితే, ఈ ఎన్నికల్లో ఆర్జేడీ పార్టీకి ఓట్లేసిన వారి సంఖ్య మిగతా పార్టీలకంటే ఎక్కువగా ఉండడం విశేషం. ఈ ఎన్నికల్లో అన్ని స్థానాలలోనూ కలిపి మొత్తం పోలైన ఓట్లలో 23 శాతం ఓట్లు ఆర్జేడీ పార్టీకే పడ్డాయని ఎన్నికల సంఘం పేర్కొంది. ఘన విజయం సాధించిన బీజేపీ, జేడీయూ పార్టీలు ఓట్ షేర్ లో మాత్రం వెనుకంజలోనే ఉన్నాయి. బీజేపీకి 20 శాతం ఓట్లు పోలవగా.. సీఎం నితీశ్ కుమార్ సారథ్యంలోని జేడీయూకు 19.25 శాతం ఓట్లు పోలయ్యాయి.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి..

## ప్రత్యక్షమైన బెట్టింగ్ సైట్!

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం తీవ్ర కలకలం రేపింది. కొందరు వినియోగదారులు ఆర్డర్ కాపీలు, కేసుల వివరాల కోసం సైట్‌ను యాక్సెస్ చేయగా, అది అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ వెంటనే హైకోర్టు వెబ్‌సైట్ స్థానంలో ఓ బెట్టింగ్ సైట్ ప్రత్యక్షమవడంతో సిబ్బంది, న్యాయవాదులు షాక్‌కు గురయ్యారు. విషయాన్ని గుర్తించిన వెంటనే హైకోర్టు రిజిస్ట్రార్ సిబ్బంది హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హ్యాకింగ్ వెనుక ఎవరున్నారు? హ్యాకర్లు సర్వర్‌లోకి ఎలా యాక్సెస్ సంపాదించారు? సర్వర్ భద్రతలో ఏమైనా లోపాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన కారణంగా హైకోర్టు వెబ్‌సైట్ సేవలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేసుకోవడంలో, కేసుల వివరాలు తెలుసుకోవడంలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం టెక్నికల్ బృందాలు వెబ్‌సైట్ భద్రతను బలోపేతం చేసే పనుల్లో నిమగ్నమయ్యాయి. న్యాయవ్యవస్థకు సంబంధించిన కీలక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో

## భారీగా నియామకాలు.. 15 వేల పోస్టులకు నోటిఫికేషన్

ఢిల్లీ: దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి(ఎన్వీఎస్)లలో ఖాళీగా ఉన్న దాదాపు 15 వేల పోస్టుల భర్తీకి సీబీఎస్ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. టీచింగ్, నాన్ - టీచింగ్ పోస్టుల భర్తీకి ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ నెల 14 నుంచే ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది. దరఖాస్తులకు తుది గడువు డిసెంబర్ 4 గా పేర్కొంది. అసిస్టెంట్ కమిషనర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీఎస్), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ సహా లైబ్రేరియన్ వంటి నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ లో 9,126 పోస్టులు, నవోదయ విద్యాలయ సమితిలో మొత్తం 5,841 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు పేర్కొంది.

అర్హతలు: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి పీజీ, బి.ఎడ్, బి.లైబ్రరీ సైన్స్, ఎం.కాం, బి.కాం, బి.టెక్/బీఈ, ఏదైనా డిగ్రీ.. పోస్టులకు అనుగుణంగా అర్హతల్లో మార్పులు ఉంటాయి. పూర్తి వివరాలకు అధికారిక నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు తెలిపింది.

వయోపరిమితి: 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు (పోస్టును బట్టి మార్పులు). నిబంధనల మేరకు రిజర్వేషన్ల ప్రకారం సడలింపు ఉంటుంది.

ఎంపిక విధానం: రెండంచెల రాత పరీక్ష, ఆ తర్వాత ఇంటర్వ్యూ, స్టెనోగ్రాఫర్ పోస్టుకు స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు.

# హరీశ్‌రావు నైజం మోసం చేయడమే

మొదటి పేజి తరువాయి

జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, 15 మంది ఇండిపెండెంట్లు ఎవరికి మద్దతివ్వాలని తనను అడిగితే తనకు సంబంధం లేదని చెప్పానని, అయితే వారే హరీశ్‌రావు వద్దకు వెళ్లగా 'మీ ఇష్టం' అని ఆయన సమాధానమిచ్చారని కవిత ఆరోపించారు. తాను బీఆర్ఎస్‌లో లేను కాబట్టి దూరంగా ఉన్నానని, కానీ పార్టీలో కీలక నేతగా ఉన్న హరీశ్‌రావు ఇలా వ్యవహరించడం మోసం చేయడమేనని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు పేరుకే కృష్ణార్జునులని, ట్వీట్లు చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమ ఆస్తులు పెంచుకున్నారు కానీ, పార్టీ కేడర్‌ను పెంచుకోలేదని కవిత దుయ్యబట్టారు. జగదీశ్ రెడ్డి, మదన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి వారికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒకప్పుడు కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించి పార్టీని వీడిన పద్మా దేవేందర్‌రెడ్డికి ఇప్పుడు హరీశ్‌రావు ఎందుకు మద్దతిస్తున్నారని నిలదీశారు. మరోవైపు, ప్రస్తుత ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల కల్పనలో విఫలమైందని, యువతకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. హరీశ్‌రావు బినామీలకు, వారి కంపెనీలకు ముఖ్యమంత్రితో సంబంధాలున్నాయని కూడా ఆమె ఆరోపించారు.

# వంగూరి వాచకం- నవరత్నాలు



1.నచ్చలేదని మొదట
వచ్చిన సంబంధాల తిరస్కారం
రాజీపడదామనుకుంటే పిదప
రావడం లేదని మనస్తాపం.

2.ఇంటర్నెట్ వుందిగా
అందుబాటులో అందరికీ
ఇంటిలో దూరే
అవసరమేంటి దొంగలకు.

3.అవసరమున్నప్పుడు
అంటారు నువ్వే అంతా
అవసరం తీరాక
అయితే అంటారు నువ్వెంత.

4.ఎన్నికలున్నప్పుడే కదా
ఓటర్లను చూసుకునేది
చలిపెట్టినప్పుడే కదా
ఎండను కాపుకునేది.

5.కల చెదిరితే
కనిపించేది నిజ జీవితం
వెల తెలిస్తే
కలిగేది అసలైన అభిప్రాయం.

6.చలి చెలరేగితే
ఎవరికైనా కలిగి తీరదా కంపనం
ఆదిత్యుడే అదిరిపోయి
ఆలస్యంగా ఇస్తున్నాడుగా దర్శనం.

7.మెతుకులే కదా
బతుకుకు
ఆధారం
అటుకులే కదా
ఆదిమిత్రుల ఫలహారం.

8.జ్ఞానితో సంభాషిస్తేనే
మనసు పొందేది సంతృప్తి
గాలిలో కలిస్తేనేగా
సుగంధం చెందేది వ్యాప్తి.

9.వృక్షంపైనే పక్షులు
కక్ష కడితే కష్టమెవరికి
సాగరంపైనే నదులు
అలిగితే నష్టమెవరికి

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

## తాళ్ళమడ లో శ్రీ లక్ష్మి నారాయణస్వామి రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



ఖమ్మం జిల్లా సత్తుపల్లి: లోకల్ గైడ్ :సత్తుపల్లి మండలం, తాళ్ళమడ గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ లక్ష్మి నారాయణస్వామి రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు. ఈ సందర్భంగా పార్టనర్స్ వడ్లపూడి రాంబాబు, కొనకళ్ళ పాండురంగా రావు, కొనకళ్ళ శంకర్ రావు, పాకలపాటి శ్రీనివాసరావు, జల్లిపల్లి విశ్వేశ్వరరావు, కోరుకొండ రామమధు బాబు లకు శుభాకాంక్షలు తెలియజేసారు. వారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర గారిని పార్టనర్స్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వర రావు, మల్లూరి అంకంరాజు, చంద్ పాషా, నరుకుల్ల శ్రీను, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు తదితరులున్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గం- సత్తుపల్లి పట్టణం - ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయం.



సత్తుపల్లి నియోజకవర్గం లోకల్ గైడ్ :శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా జరిగినవి...... అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు తుమ్మల గారి పుట్టినరోజు సందర్భంగా పండ్లు, బ్రేడ్ లు అందించిన...డాక్టర్ మట్టా దయానంద్ , కాంగ్రెస్ శ్రేణులు..... ఈ కార్యక్రమం లో సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సీనియర్ నాయకులు చలసాని సాంబశివరావు, దొడ్డా శ్రీను, చల్లగుళ్ల కృష్ణయ్య, సత్తుపల్లి మాజీ వైస్ చైర్మన్ సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్,సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, తుమ్మల అభిమానులు, యూత్, నాయకులు పాల్గొన్నారు..



## పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నెలాఖరు నాటికి పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై శనివారం ఆమె గృహనిర్మాణ శాఖ పీడి,ఆర్డీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దాదాపుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయ్యాయని ,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు .ఇందులో భాగంగా బుధవారం నాటికి లబ్ధిదారుల జాబితాలను రూపొందించాలని, లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నచోట శుక్రవారం లాటరీ ద్వారా ఎంపిక చేయాలని, ఎంపికైన లబ్ధిదారులకు. ఇండ్లను పంపిణీ చేసేందుకుగాను శనివారం నాటికి ప్రొసీడింగ్స్ సిద్ధం చేయాలని, సంబంధిత శాసనసభ్యుల సమ్మతితో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మంత్రుల ద్వారా లబ్దిదారులకి ఇండ్లను పంపిణీ చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలాంటి ఆరోపణలకు తావివ్వకుండా, జీవోలోని నియమ, నిబంధనల ప్రకారం ప్రక్రియ మొత్తం నిర్వహించాలని, ప్రత్యేకించి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మొత్తం వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ తోపాటు, ఆర్డీవోలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తయారు చేయాల్సిన ప్రొసీడింగ్స్, తదితర అంశాలపై మాట్లాడారు. కొన్ని ఇళ్లకు ఇదివరకే ప్రభుత్వం చెల్లింపులు చేయడం జరిగిందని, లబ్ధిదారులకు కేటాయించిన తర్వాత తక్కిన బ్యాలెన్స్ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలోపే నేరుగా జమ చేయడం జరుగుతుందని ,ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని ఆమె గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని ఆమె ఆదేశించారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, తహసిల్దార్లు, తదితరులు మాట్లాడారు

## ఈనెల 16న నిర్వహించే బ్రాహ్మణ ఔత్సాహితుల రాజకీయ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి.

### తెలంగాణ బ్రాహ్మణ సంఘం సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఈనెల 16న నిర్వహించే తెలంగాణ ఔత్సాహితుల రాజకీయ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచపల్లి రమణారావు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.ఈనెల 16, ఆదివారం రోజున అబిడ్స్ లోని రాఘవ రత్న టవర్స్ లో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4:00 వరకు తెలంగాణ బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన బ్రాహ్మణ రాజకీయ నాయకులకు , భవిష్యత్తులో రాజకీయ రంగంలోకి వచ్చే ఔత్సాహికులకు సంబంధించిన రాజకీయ రౌండ్ టేబుల్ సమావేశం డాక్టర్ సుశీల్ కుమార్ , డాక్టర్ వింజమూరి సుధాకర్ , మహిళా అధ్యక్షురాలు నడింపల్లి యమునా పాఠక్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది పేర్కొన్నారు. ఇట్టి సమావేశానికి బ్రాహ్మణ రాజకీయ నాయకులు అందరూ హాజరై వారి అభిప్రాయాలను వారి వారి అనుభవాలను వ్యక్తపరుస్తూ నూతనంగా రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్న బ్రాహ్మణులకు దిశా నిర్దేశం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు వారి కార్యవర్గం తరపున విజ్ఞప్తి చేశారు.

## రేపు బీసీల న్యాయసాధనద దీక్షను విజయవంతం చేయండి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్




మిర్యాలగూడ నవంబర్ 15 (లోకల్ గైడ్,తెలంగాణ )తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో మరియు విద్యా ఉద్యోగాలలో బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు రేపు మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బీసీల న్యాయ సాధన దీక్ష నిర్వహించడం జరుగుతుందని మిర్యాలగూడ బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన.మాట్లాడుతూ బీసీలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వాలు అడుగులు వేయడం లేదని ఆయన అన్నారు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42% రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన అన్నారు బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత లేకుండా ఎన్నికలకు ముందుకెళ్తే మాత్రం సహించేది లేదని ఆయన హెచ్చరించారు బీసీలకు న్యాయబద్ధంగా దక్కవలసినటువంటి రిజర్వేషన్లు కొంతమంది అగ్రవర్ణాలు అడ్డుకోవడం న్యాయం కాదని ఆయన అన్నారు బీసీ రిజర్వేషన్లకు అడ్డుకుంటున్న కొంతమంది అగ్రవర్ణాల కు బీసీలు త్వరలోనే తగిన బుద్ధి చెప్పే రోజులు ఉన్నాయని ఆయన హెచ్చరించారు రేపు మిర్యాలగూడ లో జరిగే న్యాయ సాధన దీక్షకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు బీసీల సహాయాన్ని పరీక్షిస్తే మాత్రం పార్టీలు ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. దాసరాజు జయరాజ్, జక్క నాగేశ్వరరావు, పట్టేటి రమేష్, బోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చలి తీవ్రత పట్లద ప్రజలు జాగ్రత్త తీసుకోవాలి డాక్టర్ ఉమా శ్రీ



ఖానాపూర్: లోకల్ గైడ్ జన్నారం15 నవంబర్ మండలంలో చలి తీవ్రత పెరుగుతున్న నైపద్యంలో ప్రజలు జాగ్రత్త తీసుకోవాలని జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది సూచించారు ప్రభుత్వ ఆసుపత్రి, వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు శనివారం జన్నారం మండలంలోని తపాలపూర్ లింగాయపల్లి మల్యాల పొంగల్ గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు ప్రజలకు బిపి షుగర్ ఫీవర్ తదితర వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు

## కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.




గద్వాల, లోకల్ గైడ్ :రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లిస్తూ వరి, పత్తి, మక్క జొన్నలను కొనుగోలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ అధికారులు రైతులకు ఇబ్బంది కలగకుండా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులతో వరి, మక్క, పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యల పట్ల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు నాణ్యత లేదని తిప్పి పంపే పరిస్థితి ఏర్పడకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సీసీఐ నిబంధనల ప్రకారం తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని, రంగు మారిన పత్తి, తేమశాతం 8 నుండి 12 శాతం ఉండేలా చూసుకున్న పిదప పత్తి కొనుగోలు కేంద్రాలకు పంపించే విధంగా చూడాలన్నారు. నాణ్యతలేని పత్తిని సిసిఐ వారు తిరస్కరించడం వల్ల రైతులు అసౌకర్యానికి గురి అవుతున్నారని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టాయన్నారు. వచ్చే రెండు నెలలు రైతులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తగా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇప్పటికే మానుపాడు, కృతూర్ లవద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మొక్కలు సేకరించడం జరుగుతుందని, మరో రెండు కొనుగోలు కేంద్రాలు రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొక్కజొన్న మద్దతు ధర క్వింటాలకు 2,400 అందించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం 14 శాతం తేమ ఉండేటట్లు చూడాలని సూచించారు. ప్రస్తుతం వరి కొనుగోలు సాఫీగా నిర్వహించడం జరుగు తుందన్నారు. పత్తి, ధాన్యం సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ బాషా, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, మార్క్ ఫీడ్ డియం చంద్రమౌళి, వ్యవసాయ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ జగ్గు నాయక్, సీసీఐ ప్రతినిధి రాహుల్, అన్ని మండలాల మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బాలల దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గోపీనగర్ ప్రాథమిక పాఠశాల, నెహ్రూనగర్ ఉర్దూ పాఠశాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఏంఆర్ వై ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మారబోయిన రవి యాదవ్ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్ లు, పెన్సిళ్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థులను ఉత్సాహ పరిచిన రవి యాదవ్, విద్య భవిష్యత్తుకు వెలుగునిస్తుంది. చదువుతో పాటు క్రీడలలో పాల్గొనాలి, క్రీడలు ఆత్మవిశ్వాసం పెంచుతాయి అని సూచించారు. ప్రతి పిల్లవాడు వజ్రం లాంటివాడు. పిల్లల విద్య, ఆరోగ్యం, అవకాశాల కోసం ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేయాలి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, వెంకట్ రెడ్డి, వాకిటి శంకర్, రాజు గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్,స్థానిక నాయకులు, పాఠశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, పిల్లల విద్య, ఆరోగ్య సేవలు, అవసరాల పరంగా సహకారం అందిస్తానని రవి యాదవ్ హామీ ఇచ్చారు.

## జాతీయ పోటీలో గీతం విద్యార్థికి బంగారు పతకం

### -ఇండియన్ పికిల్ బాల్ నేషనల్స్-2025లో అద్భుత ప్రతిభ చాటిన ఆశ్రిత రాజు దాట్ల




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): భారతీయ పికిల్ బాల్ జాతీయ పోటీ- 2025లో 18 ఏళ్లలోపు బాలికల రాష్ట్ర జట్టు ఈవెంట్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని బీ.ఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల అద్భుత ప్రతిభ కనబరచి బంగారు పతకాన్ని గెలుపొందింది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ టోర్నమెంటును భారతీయ పికిల్ బాల్ అసోసియేషన్ బెంగళూరులో ఈనెల 13 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తోంది. కర్ణాటక పికిల్ బాల్, ప్రియా ఉత్పత్తి- సబాలా (మిల్లెట్లతో తయారీ), ఇండియన్ పికిల్ బాల్ అసోసియేషన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఛాంపియన్ షిప్, దేశవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి యువ ప్రతిభను ఒకచోట చేర్చింది. ఈ పోటీలో అసాధారణ నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి, అంకితభావాన్ని ప్రదర్శించిన ఆశ్రితకు డైరెక్టర్ ప్రవృత్ బి.హెచ్.చీఫ్ రిఫరీ కునాన్ పోఖామా సంతకాలతో కూడిన ప్రశంసా పత్రంతో పాటు బంగారు పతకాన్ని ఇచ్చి సత్కరించారు. ఆశ్రిత సాధించిన అత్యుత్తమ విజయానికి గీతం సీనియర్ నాయకత్వం అభినందనలు తెలిపింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎం.నారాయణరావు చౌదరి తదితరులు జాతీయ వేదికపై గీతం తరపున అద్భుతంగా ప్రాతినిధ్యం వహించి, విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచినందు కు ఆమెను ప్రశంసించారు. క్రీడా రంగంలో ఆమె నిరంతరం రాణించాలని వారు అభిలషించారు.

## దాతృత్వ స్ఫూర్తిని చాటిన గీతం బీ-స్కూల్ విద్యార్థులు

### -నల్లగండ్లలోని శిశు మంగళ్ అనాథాశ్రమ విద్యార్థులతో ఆహ్లాదంగా ఓ రోజు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బాలల దినోత్సవాన్ని శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదు విద్యార్థులు వినూత్నంగా నిర్వహించారు. ప్రతి యేడాది మాదిరే, ఈసారి కూడా 'జాయ్ ఆఫ్ గివింగ్' (ఇవ్వడంలోనే ఆనందం) పేరిట నల్లగండ్లలోని శిశు మంగళ్ అనాథాశ్రమ విద్యార్థులను గీతంకు ఆహ్వానించి, రోజంతా వారిలో ఉత్సాహాన్ని నింపడమే గాక, దయ, దాతృత్వ స్ఫూర్తిని చాటారు. వారిలో కొంగొత్త ఆశలను రేకెత్తించారు. శిశు మంగళ్ కు చెందిన ముగ్గురు స్వచ్ఛంద సేవకుల నేతృత్వంలోని 47 మంది బాలలను ఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు గీతం ప్రాంగణానికి ఆహ్వానించి, వారితో కలిసి ఆనందంగా, వినోదాత్మకంగా, అర్థవంతమైన కార్యక్రమాల తో రోజంతా గడిపారు. ఆ బాలల కోసం ఆకర్షణీయ మైన ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఎంబీఏ విద్యార్థులు నిర్వహించారు. తాము అనాథలం కాదు, మనకోసం ఎందరో ఉన్నారనే ఐక్యతా వాతావరణాన్ని సృష్టించడమే గాక, వివిధ పోటీలలో గెలుపొందిన వారందరికీ ఆకట్టుకునే బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎంబీఏ విద్యార్థులలో సానుభూతి, సామాజిక బాధ్యత, నాయకత్వం యొక్క విలువలను పెంపొందించడానికి తోడ్పడింది. వారు తమ ఆదర్శనీయమైన పనులు, సంభాషణల ద్వారా సానుకూలతను ప్రేరేపించడమే గాక, సమాజాభివృద్ధికి గీతం యొక్క నిరంతర నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మబీ బీ-స్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా పాల్గొని, విద్యార్థుల చొరవను ప్రశంసించారు. ఇంత మంచి సంప్రదాయాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నందుకు అభినందించారు. కీలకమైన నాయకత్వ లక్షణం-కరుణ యొక్క ప్రాముఖ్యతను వారు ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ జాయ్ ఆఫ్ గివింగ్' కార్యక్రమాన్ని జీఎస్ బీ అధ్యాపకురాలు డాక్టర్ నాగప్రియ, విద్యార్థి నిర్వాహకులు దీక్ష, షేక్ అంజుమాతో కలిసి సమన్వయం చేశారు. బాలల సంక్షేమం, విద్య పట్ల గీతం యొక్క అచంచలమైన అంకితభావంలో భాగంగా, శిశు మంగళ్ బాలలందరికీ స్వెట్టర్లు, స్టేషనరీ, టీ-షర్టులను పంపిణీ చేశారు. దీనికి అదనంగా, విద్యార్థులు, అధ్యాపకులు కలిసి సమిష్టిగా లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఇది అర్థవంతమైన, స్థిరమైన సమాజ కార్యక్రమాల ద్వారా యువ జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేయాలనే గీతం లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది.

## కార్మికుడు విధి నిర్వహణలో మరణం -జిహెచ్ఎంసి నిర్లక్ష్యంపై మున్సిపల్ సంఘం ఆగ్రహం




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో పారిశుద్ధ్య సేవలు నిర్వహిస్తున్న పాముల ఆంజనేయులు 2025 నవంబర్ 14 ఉదయం విధులకు హాజరైపని చేస్తున్న సమయంలోనే దుర్మరణం పాలయ్యారు. నర్సరీ ప్రాంతంలో చెత్త తొలగించే పనిలో ఉండగా, ఆయన శవం చెత్త డంప్‌లో కాలిపోయిన స్థితిలో కనిపించడంతో తోటి కార్మికులు, కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘటనపై తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యేసురత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మరణించడం తో, బాధిత కుటుంబానికి జిహెచ్ఎంసి నుండి రు.30 లక్షల ఆర్థికసహాయం, అలాగే అందుబాటులో ఉన్న అన్ని బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాస్, మున్సిపల్ సంఘం అధ్యక్షులు ఉజ్జిని హరినాథరావు, చర్లపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పాలెం లో కార్తిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

### 106 భక్తుల కుటుంబాలతో కార్తిక వ్రతాలు...



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ లక్ష్మి అలెర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని కార్తిక చివరి శనివారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజ చార్యులు తెలిపారు.కార్తీక శనివారం కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్వామి అమ్మ వార్లను దర్శించుకుని, శ్రీ వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు.శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్న,పూజించిన, విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం శివాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. స్వామి వారి వ్రతం చేయడంతో భక్తులకు సంకల్పించిన కోరికలు త్వరగా నెరవేరుతాయి అని అన్నారు.కోరిన భక్తులకు ప్రతిరోజు దేవాలయం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని అర్చకులు చెప్పారు.ప్రతి శనివారం విచ్చేసినటువంటి భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజనవసతి కల్పిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈకార్యక్రమంలో అర్చకులు జయంత్, శుక్లా, చక్రపాణి, బాలాజీ అన్న సత్రం సభ్యులు డాక్టర్ పి.గోపాల్,గాడి సురేందర్,కృష్ణ గౌడు, గోపాలస్వామి,శేఖర్, జగదీష్ కుమార్ ,ఆలయసిబ్బంది బాబయ్య ,శివ కుమార్ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ

ఆదివారం -16-నవంబర్,- 2025

# పుస్తకాలను శ్రద్ధగా చదివి జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలి.

## ప్రతి ఒక్కరు గ్రంథా పఠనం అలవర్చుకోవాలి"

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సందర్శించి పుస్తకాలను చదవే అలవాట్లు అలవర్చుకొని తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు శ్రద్ధగా పుస్తకాలు చదివి జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వై శ్యాంసుందర్ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ లుసూచించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ కార్యదర్శి వై శ్యాంసుందర్ లు ప్రారంభించారు..ఈ సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాలకు వచ్చి తమకు కావాల్సిన పుస్తకాలను తీసుకొని చదివి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కోవాలనే సూక్తిని వివరించారు. చరవాణిలో వచ్చే మీడియా యొక్క వ్యసనాలను వీడి ప్రతిరోజు తమ ఎన్నుకున్న పుస్తకాన్ని శ్రద్ధగా చదివి జీవిత లక్ష్యాలను చేరుకోవాలని వివరించారు. తన భవిష్యత్తును తనే నిర్ణయించుకోవాలని సూచించారు.నిరుద్యోగులకు కావలసిన వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను తెప్పించి అందుబాటులో ఉంచామని వారికి కావాల్సిన వసతులను కల్పించినట్లువారు తెలిపారు. విద్యార్థులకు కావలసిన పుస్తకాలను సైతం అందుబాటులో ఉంచామని గ్రంథాలయాలలో కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. గ్రంథాలయాలలో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయం ఇంచార్జి ఆర్ పరమేశ్వరి, గ్రంథ పాలకురాలు ఎండి జిలాని బేగం, ఉద్యోగులు అరుంధతి, కర్నె వెంకటేష్, తాజ్ ద్దీన్, గ్రంథాలయ పాఠకులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## : ప్రారంభమైన నందిపాడు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు



మిర్యాలగూడ నవంబర్ 15 (లోకల్ గైడ్, తెలంగాణ ) మిర్యాలగూడ పట్టణంలోని నంది పాడు బైపాస్ నందు నూతంగా శంకుస్థాపన చేసిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నేషనల్ హైవే అధికారులు మాట్లాడుతూ..గతంలో మంజూరై శంకుస్థాపన చేసిన



ఫ్లైఓవర్స్ నిర్మాణ పనులు పలు సాంకేతిక లోపాల వలన ఆలస్యం అయ్యాయి.. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక కృషితో నిర్మానానికి అప్రూవల్ వచ్చింది.మార్కింగ్ చేసి పూర్తిగా క్లియర్ చేస్తున్నాము.. నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేస్తామనితెలియజేసారు..

## కేకేసీ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు



ఖమ్మం, లోకల్ గైడ్: అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్( కేకేసీ ) జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది... తుమ్మల గారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మరెన్నో ఉన్నత శిఖరాలను అవరోదించి ప్రజలకు మరింత సేవ చేసే సౌభాగ్యం భగవంతుడు తనకు కల్పించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిద్ధల నగేష్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ నగర ప్రధాన కార్యదర్శి పగిళ్లపల్లి రవి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట నాయుడు కరుణగిరి అడ్డా ప్రెసిడెంట్ పుల్లారావు మయూరి సెంటర్ అడ్డా ప్రెసిడెంట్ దాసరి వెంకట్ , జానీ, తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఘనవిజయం

### -నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన

### -సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, ప్రీతం




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి ప్రజాభిమానాన్ని మరోసారి చాటుకుంది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిచిన నేపథ్యంలో, శేరిలింగంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, ప్రీతం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసానికి గౌరవంగా, ఎన్నికల సమయంలో చేసిన ప్రతి హామీని నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పరిపాలనలతో జూబ్లీహిల్స్ నియోజకవర్గా న్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి 24,739 ఓట్ల భారీ మెజారిటీ రావడం ప్రజల తీర్పు ఎంత స్పష్టంగా ఉందో తెలియజేస్తుందని వారు పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ అపారమైన ఆశీర్వాదానికి నవీన్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి పథంలో నడిపించే దిశగా తగిన విధంగా పని చేస్తామని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టు కునేందుకు కృషి చేస్తామని నాయకులు భరోసా ఇచ్చారు.

## బిజీ బిజీగా యువనేత సిద్ధార్థ



మిర్యాలగూడ నవంబర్ 15 (లోకల్ గైడ్,తెలంగాణ )మిర్యాలగూడ నియోజకవర్గ పరిధి పట్టణంలో నందిపహాడ్ టిఎన్ఆర్ గార్డెన్స్, బృందావన్ గార్డెన్స్ హౌసింగ్ బోర్డ్ లో గల



పివిఆర్ గార్డెన్స్ నందు జరిగిన వివాహ శుభకార్యాలకు హనుమాన్ పేటలో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతానికి మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..వారి వెంట ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, ఎండి. షోయబ్, పాలారపు సత్యనారాయణ ,ఐల వెంకన్న గౌడ్, తేలుకుంట్ల శేఖర్, వడిత్య శివ, బాల శ్రీనివాస్ నాయుడు, భావండ్ల పాండు, అనిల్ నాయక్, పెద్ది సైదులు గౌడ్ తదితరులు ఉన్నారు..

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకలు

## జిల్లాస్థాయి ఐక్యత పాదయాత్ర విజయవంతం,

లోకల్ గైడ్ :నాగర్ కర్నూల్ జిల్లాదేశ ఐక్యతను ప్రతిబింబించేలా కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలకు అనుగుణంగా నీటి యువతరం ముందుకు సాగాలి, ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్,జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డిస్వాతంత్ర్య సమరయోధుడు భారత తొలి ఉప ప్రధానిగా, హెూమ్ మంత్రిగా దేశ స్వాతంత్ర్యానంతరం స్వదేశీ సంస్థాలను భారత యూనియన్‌లో విలీనం చేసిన ఉక్కు మనిషి, బర్డోలీ వీరుడు, ఇండియన్ బిస్మార్క్‌గా పేరు పొందిన వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ మహనీయుని ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని గుజరాత్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్





పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జిల్లా యువతకు పిలుపునిచ్చారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ ఏ జయంతిని సందర్భంగా ఐక్యత మార్చ్ ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ, మేరా యువభారత్, జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి యూనిటీ మార్చ్ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గుజరాత్ ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరయ్యారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రచురణలో చేసి ప్రారంభించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్, బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం గుండా గాంధీ పార్క్ వరకు ఈ పాదయాత్ర సాగింది.జిల్లాస్థాయి పాదయాత్ర కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జెండా ఊపి ప్రారంభించారు.ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. వందే మాతరం, 'జైహింద్' నినాదాలతో నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రం మార్మోగింది. ఈ సందర్భంగా గుజరాత్ రాజ్యసభ సభ్యులు, దేశ స్థాయి నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు కేటాయించిన 150 యూనిటీ మార్చ్ పాదయాత్ర ముఖ్యఅతిథి డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్ విద్యార్థులు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ....నేడు త్రివేణి సంగమం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామని, 150 వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు, గిరిజన ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండా 150 జయంతి ఉత్సవాలు, వందేమాతర గీతం 150 ఏళ్ల పూర్తి చేసుకున్న రచన కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నట్లు ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం యువతలో దేశభక్తి పెంపొందించేందుకు 'ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్' భాగంగా ఐక్యత మార్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.దేశ సమైక్యత వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారత పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు.తాను సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మించిన స్థానం గుజరాత్ రాష్ట్రం నుంచి రావడం జరిగిందని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు కృషి చేశారని దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల హృదయాలను ఏకం చేయాలని ఆలోచనతో దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దూర దృష్టితో ఆలోచన చేసి ఇండియన్ సర్వీసెస్ అధికార వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్లనే నేడు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు దేశ సమైక్యత అభివృద్ధికి నాంది పలుకుతున్నారని అధికారులకు స్వేచ్ఛ అందించి, ప్రజలకు నిష్పక్షపాతంగా వ్యవహరించేలా నిర్వహించేందుకు ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకు వచ్చిన వ్యవస్థ అని ఆయన గుర్తు చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ......సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. 536 సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతావనిని నిర్మించిన మహనీయుడు అని,హైదరాబాద్ సంస్థానం విలీనంలో కూడా ఆయన పాత్ర అమూల్యం అని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంగా విరజిల్లుతుందని కలెక్టర్ తెలిపారు.సర్దార్ పటేల్ సేవలు దేశ ఏకతకు ఆదర్శం. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి దేశ సేవలో ముందుండాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.....స్వాతంత్ర సమరయోధులు మహనీయుల ఆశయాలకు అనుగుణంగా యువతరం, విద్యార్థులు ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు అనేక రకాల పోరాటాలను నిర్వహించిన వ్యక్తి అని, అలాంటి మహనీయునికి గుజరాత్ రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఏక్తా విగ్రహాన్ని ఇటీవలే తాను సందర్శించానని అద్భుతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీకి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.మహనీయుల స్ఫూర్తితోనే యువత ముందుకు వచ్చేలా తమ ఆలోచనలను ఆశయాలను ఆచరణలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. విద్యార్థులు యువతతో దేశ ఐక్యత సమగ్రత మరియు భద్రతను కాపాడటానికి కృషి చేస్తానని రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యూత్ అధికారి కోట నాయక్, మేరా భారత్ జిల్లా కన్వీనర్ పంజుగుల నాగేంద్ర గౌడ్, జిల్లా యువజన సర్వీసుల అధికారి సీతారాం నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డిఎంహెచ్వో రవి నాయక్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, వివిధ శాఖల అధికారులు , ఇతర ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ఏకతా కోసం కృషి చేద్దాం

## గుజరాత్ ఎంపీ డాక్టర్ ఫార్మర్ యాశ్వంత్ సింగ్ పిలుపు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్,జిల్లా: భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం దేశంలో ఉన్న 560 కి పైగా స్వతంత్ర రాజ్యాలను తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సామంత రాజులను భారతదేశంలో విలీనం చేసి భారతదేశం ఐక్యతను పటిష్టపరిచారని, అదే స్ఫూర్తితో మనమంతా కూడా భారత దేశంలో ఏకతాను సాధించేందుకు కృషి చేద్దామని గుజరాత్ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఫార్మర్ యశ్వంత్ సింగ్ యువతకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, అనంతరం భారతదేశ ఐక్యతను చాటి చెప్పిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను యావత్ భారత దేశంలో సంవత్సరం పొడవునా నిర్వహించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించి అక్టోబర్ 26న ప్రారంభించారని తెలిపారు. నేటి యువతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశం ఐక్యతను చాటి చెప్పేందుకు చేసిన కృషిని వివరించేందుకే సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను భారత యువజన క్రీడామంత్రిత్వశాఖ ద్వారా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత భారత ఐక్యతను కొనసాగిస్తూ 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ ఆర్థిక సంపన్న దేశంగా తీర్చిదిద్దేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అందులో మనమంతా కూడా భాగస్వాములై ఐక్య భారతదేశం ఆత్మ నిర్భర దీక్షిత్ భారత్ గా మార్చేందుకు మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు మాట్లాడుతూ అభివృద్ధికే బీహార్ ప్రజలు పట్టం కట్టారని, వారసత్వ రాజకీయాలకు, జంగిల్ రాజ్యానికి తాము వ్యతిరేకమని అభివృద్ధికి మద్దతిస్తామంటూ తీర్పు ఇచ్చారని, ఇకమీదట రాబోయే ఏ ఎన్నికల్లో కూడా ప్రజలు ఇదే తీర్పును ఇస్తారనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి ఫలాలు నాగర్కర్నూల్ జిల్లాలో కూడా కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారులైన 167కే, జడ్చర్ల కోదాడ తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మన్ననూర్ శ్రీశైలం కారిడార్ జాతీయ రహదారి పనులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి నిధులు మంజూరు చేసిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. డోర్నకల్ గద్వాల రైల్వే లైన్ సర్వే తుది దశకు వచ్చిందని త్వరలోనే ఇట్టి పనులకు కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి నిధులు మంజూరు చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో వ్యవసాయం తోపాటు అనుబంధ రంగాలను అభివృద్ధిపరిచి రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి దన్,ధాన్య కృషి యోజన పథకం అమలు కోసం ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్ గద్వాల నారాయణపేట జిల్లాలను ఎంపిక చేసిందని జిల్లాలో ప్రతి సంవత్సరం 240 కోట్లు చొప్పున నిధులు ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ పథకం అమలు కోసం జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిందని ఇట్టి పనులను పర్యవేక్షించి, రైతులకు ప్రభుత్వ ఫలాలు అందించే కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు కేంద్ర ప్రభుత్వ స్థాయి ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించి పర్యవేక్షించే బాధ్యతను అప్పగించారని తెలిపారు. రాబోయే రోజుల్లో పశ్చిమబెంగాల్ తెలంగాణ రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా సంస్థగతంగా బలోపేతం చేసేందుకు జాతీయ నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజుగుల నాగేంద్రం గౌడ్, నాయకులు పోల్ దాస్ రాము, ప్రమోద్ కుమార్ , చందు, పదిర భీమేష్ , సూరంపల్లి సుధాకర్ కొమ్ముల సత్యనారాయణ ,వెంకటేష్ ,శివ, సూరిబాబు, బాలస్వామి, అలా రాజు తదితరులు పాల్గొన్నారు.

# : జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం: లోకల్ గైడ్:మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం - ఆరోగ్యకరమైన జీవన శైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత






వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని, షుగర్ శరీరంలో అన్ని అవయవాలను పాడు చేస్తుందని అన్నారు.ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటెమ్స్ లేకుండా చూసుకోవాలని, మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు. చిన్నపిల్లల్లో కూడా మధుమేహం వస్తుందని, పిల్లలు ఎక్కువగా ఫోన్ వాడకుండా ఔట్ డోర్ గేమ్స్ ఎక్కువ ఆడాలని అన్నారు.దైనందిన జీవితంలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగా ఆరోగ్యం దెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి మండలంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఉదయం కనీసం అరగంట సమయం వాకింగ్ చేయాలని, అన్నం తగ్గించాలని, చిరు ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా స్వీకరించాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకొని మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసినఆరోగ్యకరమైన సహజసిద్ధమైన ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు. అంతకుముందు ఎస్.ఆర్. గార్డెన్స్ నుండి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఉదయం డయాబెటిస్ రోగులకు కలెక్టరేట్ లో వైద్య పరీక్షలు చేసి సంబంధిత డాక్టర్లచే మధుమేహం రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నియంత్రణ జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కల్పించారు. సమాచార శాఖ సాంస్కృతిక సారధి కళాకారులచే మధుమేహం, ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఆట, పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు డా. గణేష్, డా. సీతారాం, డా. వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఫ్యాకల్టీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శనేశ్వర స్వామి వ్రతాలు

# 306 మంది దంపతులతో శనీశ్వర స్వామి వ్రతాలు

## జన్మరిత్య గోచార రీత్యా శని గ్రహ నివారణ నిమిత్తమే శనేశ్వర వ్రతాలు

## ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి.



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:మానవునికి జన్మ రిత్యా గోచార రీత్యా అష్టమ, అర్ధాష్టమ,ఏలినాటి శని గ్రహ ప్రభావం నివారణ నిమిత్తం శనేశ్వర స్వామి వ్రతాలు నిర్వహించడంతో గ్రహశాంతి ప్రాప్తిస్తుందని అన్నారు.బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల నందీశ్వర శనేశ్వర ఆలయంలో కార్తీక చివరి శనివారం నాడు 306 మంది దంపతులతో శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణల మధ్య శనేశ్వర స్వామి వ్రతాలు కన్నుల పండుగగా జరగాయని ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వేద ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శనీశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన శనేశ్వర స్వామి వ్రతాలలో పాల్గొన్నారు. శనీశ్వర స్వామి అనుగ్రహం పొందుటకు స్వామివారికి తిలతల అభిషేక పూజలు చేశారు. స్వామివారి సంపూర్ణ అనుగ్రహం పొందుటకు,తృప్తి చెందుటకు శనీశ్వర స్వామి వ్రతాలు నిర్వహిస్తారని అన్నారు. వేదమూర్తులైన బ్రాహ్మణులు శనేశ్వర స్వామి వ్రతాలు వేద మంత్ర చరణల మధ్య నిర్వహించి స్వామివారి యొక్క కథలను వినిపించారు. అనంతరం వేద ఆశీర్వచనం తీసుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. బ్రహ్మ సూత్రం గల పరమశివుని భక్తులు దర్శించుకున్నారు.ఆలయ ఆవరణలో దేవాలయం, గ్రామస్తులు నిర్వహించిన కార్తిక వనభోజనంలో వేలాదిగా పాల్గొన్న భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు నీటి వసతి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, అడ్వకేట్ వీరశేఖర్, ప్రభాకర చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమటం ఉమామహేశ్వర్, శాంతి కుమార్, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి, గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెండ్లి పాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద దెబ్బతిన్న పనులన్నింటినీ పుణదరించాలి పునరుద్ధరించాలి .

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (చెరువు)





కింద దెబ్బతిన్న పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులతో కలిసి కొండమల్లేపల్లి మండలం, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పాత చెరువు) ను పరిశీలించారు. ఒకటవ వీయర్ నుండి 5 వ వీయర్ వరకు కాలినడకన పర్యటిస్తూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద వర్షాలకు తెగిపోయిన కాలువలు ,దెబ్బ తిన్న ,రహదారి,బాట, కట్ట పరిస్థితిని పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి పేర్వాల రిజర్వాయర్ నిండి పొంగి ప్రవహించి ప్రమాద స్థాయికి చేరుకోగా దానికి అనుకొని ఉన్న రెండు తాండాలు హీర్యా తండా, సింగ్యా తండా ప్రజలను ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించిన విషయం తెలిసిందే. పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద దెబ్బ తిన్న పనుల పునరుద్ధరణకు జిల్లా యంత్రాంగం ఎఫ్ డి ఆర్ కింద ప్రతిపాదనలు పంపించడం జరిగింది.అయితే భారీ వర్షానికి తెగిపోయిన, దెబ్బ తిన్న కాలువలు,కట్టతో పాటు,కట్టమీద నుండి హీర్యా తండా, సింగ్యా తండా,అలాగే మరో రెండు తాండాలైన గుడి తండా, కారోబార్ తాండలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ స్థిరీకరణ,సామర్థ్యం , ఎత్తు పెంచితే మునకకు గురయ్యే విస్తీర్ణం,గ్రామాలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల రిజర్వాయర్ కింద దెబ్బతిన్న కాలువలు, కట్ట,రహదారి పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పెండ్లి పాకాల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రస్తుత పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పాత) నీటి నిలువ సామర్థ్యం 251.5 ఎఫ్ఆర్ఎల్ ఉండగా,హీర్య తండా, గుడి తండా, పత్యా తండాలు పూర్తి రిజర్వాయర్ సామర్థ్యానికి బయట ఉన్నప్పటికీ ప్రస్తుత కట్ట సామర్థ్యాన్ని పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచితే ఇవన్నీ మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం పెండ్లిపాకల రిజర్వాయర్( చెరువు)సామర్థం 0.54 టీఎంసీల మేర ఉండగా, దీనిని 2.2 టీఎంసీలకు పెంచినట్లయితే ఈ నాలుగు తండాలు మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తు పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచేందుకుగాను, 1204 కోట్ల రూపాయలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా 2771 ఎకరాలు భూసేకరణ అవసరం కాగా, ఇప్పటివరకు 1917 ఎకరాలు పూర్తి చేయడం జరిగింది. 854 ఎకరాలకు అవార్డు పాస్ అయినప్పటికీ చెల్లింపులు చేయవలసి ఉంది.ఈ రిజర్వాయర్ పూర్తయితే గ్రావిటీ ద్వారా నల్గొండ జిల్లాలోని ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది. ఈ రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ భద్రు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ, నాయక్ ,డి ఈ రాములు, ఏఈఈ భాస్కర్ రావు, శ్రవణ్, సతీష్, తదితరులు ఉన్నారు.

# అమీన్పూర్ లో గ్రాండ్ టీ అడ్డా, ఫుడ్ జోన్‌ను, -క్రైసేన్ అబ్ లో ' టీన్స్ అండ్ టోట్స్' ప్రారంభించిన

## –మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట్, బీఈఐఎల్ మెట్రో ఎక్స్‌రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ టీ అడ్డా, ఫుడ్ జోన్ ను అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అమీన్ పూర్ పరిధిలో "క్రైసేన్ హబ్‌లో 'టీన్స్ అండ్ టోట్స్' సెంటర్‌ను అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు యూనస్, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కేఫ్ నిర్వాహకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

## ఐద్వా జాతీయ కమిటీ సభ్యురాలు పాలడుగు ప్రభావతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభలు హైదరాబాద్‌లో జనవరి 25 నుండి 28 వరకు జరుగనున్నాయని సంఘం జాతీయ కమిటీ సభ్యురాలు పాలడుగు ప్రభావతి తెలిపారు.నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఐద్వా అని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు, దౌర్జన్యాలను అరికట్టడంలో ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఐద్వా ముందుంటుందని తెలిపారు.దేశంలో అనేక రాష్ట్రాలలో నేటికీ మహిళలపై అఘాయిత్యాలు నిలిచిపోవడం లేదని బాధ వ్యక్తం చేశారు.పురుషులతో సమానంగా మహిళలకు అన్ని రంగాల్లో వాటా దక్కాలి అని అన్నారు.సమాఖ్య కార్యక్రమాలలో మహిళలువృద్ధులుచిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వెయ్యిమంది ప్రతినిధులు హైదరాబాదులో జరిగే నాలుగు రోజుల మహాసభల్లో పాల్గొని మహిళల హక్కులు, రక్షణ, సామాజిక అభివృద్ధిపై చర్చించనున్నట్లు వివరించారు.భవిష్యత్తులో మహిళల హక్కులు, సమాజ అభివృద్ధికి దోహదపడే భారీ కార్యక్రమాల రూపకల్పనకు ఈ మహాసభలు కీలకమని ప్రభావతి తెలిపారు.ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్ట సరోజ, చనబోయిన నాగమణి, కారంపొడి ధనలక్ష్మి, సుల్తానా, కనుకుంట్ల ఉమారాణి, బి. మంజుల, శీలం పద్మ, శాంతమ్మ, తంగళ్ళ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూనే, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

## అత్యంత ఘనంగా నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాలు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా విద్యా పరంగా అభివృద్ధి చెందాలి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ఎంతో విలువలున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత గిరిజనుల అందరి పైనే ఉంటుందని, బిర్సా ముండా ఆశయాలు ఆదర్శాలను ముందుకు తీసుకో పోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.శనివారం ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా గుజరాత్ లోని దేడియాపాడ నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించి, ప్రసంగించారు.ప్రధాని ప్రసంగ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, విద్యాశాఖ అధికారి ఏ



రమేష్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన ఆదివాసి నాయకులు మహిళలు విద్యార్థులు తదితరులు ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు. అంతకుముందు కలెక్టర్, అధికారులు గిరిజన సంఘాల నాయకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ..గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, గిరిజనులు, బంజారాల ప్రాముఖ్యతను చాటే సాంస్కృతిక, సాంప్రదాయ కట్టుబాట్లు, ఆచారాలను కాపాడుకుంటూనే హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నవంబర్ 15 నాడు బిర్సా ముండా జయంతిని 'జన్ జాతీయ గౌరవ్ దివస్'గా ప్రకటిస్తూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. విస్మృత పోరాట యోధుణ్ణి స్మరించుకోవడం, ఆదివాసీల్లో పోరాట భావాలను రగిలించిన తొలి వీరుడు బిర్సా ముండా అని కలెక్టర్ తెలిపారు. నాటి బెంగాల్ ప్రావిన్స్‌ని బిహార్ (నేటి జార?ండ్)లో ఆదివాసీల రాజ్యాన్ని తేవటానికి సమరశంఖం పూరించాడు. ఆయన తన ఆదివాసీ ప్రజలకు 'రాణి రాజ్యానికి అంతం పలుకుదాం-మన రాజ్యాన్ని స్థాపిద్దాం' అనే నినాదం ఇచ్చాడు అని తెలిపారు. ఈ నినాదం ప్రజలను తిరుగుబాటు వైపుకు నడిపించిందన్నారు.ముండా తెగకు చెందిన సుగుణ, కార్మిహాలు దంపతులకు 1875 నవంబర్ 15న ఛోటానాగపూర్ సమీప చెల్కడ ప్రాంతంలోని బాబా గ్రామంలో ఆయన జన్మించాడు. ప్రాథమిక విద్యను కొద్దికాలం అభ్యసించిన తర్వాత ఒక జర్మన్ మిషనరీ స్కూల్లో చేరాడు. పాఠశాలలో చేరాలంటే క్రైస్తవుడై ఉండాలన్న నిబంధన ఉండడం వల్ల ఆయన మత మార్పిడి చేసుకున్నాడు. అయితే కొన్నేళ్లలోనే స్కూల్ నుంచి బయటికి వచ్చి క్రైస్తవాన్ని త్యజించి తన సొంత ఆదివాసీ ఆచారాలనే ఆచరించడం ప్రారంభించాడు. ఆదివాసీలందరినీ స్థానిక విశ్వాసాలనే అనుసరించమని బోధించాడు. తాను తన జాతీయులను ఉద్ధరించడానికి అవతరించినట్లు ప్రకటించాడు. ఆయన బోధనలు ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేశాయని చెప్పారు.ముండా ప్రజలు ఆయన్ని దేవునిగా భావించి 'భగవాన్' అని పిలవడం ప్రారంభించారు. అయితే బిర్సా ముండాను అనుసరించనివారు ఊచకోతకు గురవుతారనే గాలివార్త ప్రచారంలోకి రావడంతో ఆయన్ని బ్రిటిష్వాళ్లు ఛోటానాగపూర్ ప్రాంతంలో 1895 ఆగస్టులో అరెస్ట్ చేసి రెండేళ్లకు పైగా జైల్లో ఉంచారు.దీంతో ఆయన విడుదల కోరుతూ జాతీయోద్యమకారులు పెద్దఎత్తున బ్రిటిషర్లపై ఒత్తిడి తెచ్చారు. ప్రభుత్వం ఎట్టకేలకు 1897 నవంబర్లో బిర్సాని విడుదల చేసిందని కలెక్టర్ చెప్పారు.ఆ రోజుల్లో బ్రిటిష్వాళ్లు, వాళ్ల తాబేదార్లు ఆదివాసీల సాగు భూములపై పన్నులు విధిస్తూ... వాటిని కట్టకపోతే ఆ భూములను జమీందారీ భూములుగా చాలా మంది మార్చేవారు. దీంతో అస్సాంలోని తేయాకు తోటల్లో కూలి పనుల కోసం వలస వెళ్లేవారు. దీన్ని గమనించిన బిర్సా ముండా వన జీవులందరినీ సమావేశపరిచి, బ్రిటిష్వాళ్లకు కప్పాలు కట్టవద్దనీ, వాళ్లను తరిమి కొట్టాలనీ పిలుపునిచ్చాడు.అలాంటి మహనీయుల ఆశయాలను గిరిజనులు ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ఈ తరం యువతపై ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా బిర్సా ముండా జీవిత గాధను సవివరంగా వివరించారు.నాగర్ కర్నూలు జిల్లాలోని గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల ను ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి తీసుకువచ్చారు బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలవేసినివాళులర్పించారు. వివిధ గిరిజన పాఠశాలలకు చెందిన విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేలా నిర్వహించిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ అధికారులు, సిబ్బంది, గిరిజనులు ఆయా గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మంగ్య నాయక్, దేశ్య నాయక్, కే రవి, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, వార్డెన్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చందనపల్లి గ్రామంలో పర్చూరు జంక్షన్ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)చందనపల్లి గ్రామంలోని పజ్జూర్ జంక్షన్ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాల్సిందిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం నల్గొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ వెంకటమ్మ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూచందనపల్లి-పజ్జూర్ జంక్షన్ ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, గ్రామస్థులు ప్రతిదినం ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నారని, ఈ ప్రాంతంలో రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేస్తే పర్జూరు, ఎర్రగడ్డలగూడెం, వెంకటాద్రిపాలెం, ఇండ్లూరు, రామారామం గ్రామాల ప్రజలకు పెద్ద సౌకర్యం కలుగుతుందని,నల్లగొండ నుండి సూర్యాపేట, సూర్యాపేట నుండి నల్లగొండకు వెళ్లే ప్రతి ఆర్ టీ సీ బస్ చందనపల్లి వద్ద ఆగేలా ఏర్పాటు చేయాలని కోరారు.అదే విషయంపై ఎంఎల్సీ, నెల్లికంటి సత్యం గారు కూడా డిఎం గారికి అధికారిక లేఖ రాసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నడపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, పూలే సత్యనారాయణ, బొల్లు రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారూ.

# అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న పగడాల నాగరాజు



ఖమ్మం: లోకల్ గైడ్ :ఖమ్మం నగరం 56వ డివిజన్ వాస్తవ్యులు ఆలూరి మొగలయ్య స్వామి నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ధనాభిషేకం, పూలాభిషేకంలో పాల్గొన్న ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని భగవంతుని ప్రార్థించారు.అయ్యప్ప స్వాములకు శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో స్థానిక మాలధారణ స్వాములు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

## –మహోత్సవంలో పాల్గొన్న..మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని అమీన్పూర్ లో మణికంఠ కత్తి స్వామి, మణిరత్నం కన్నస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఓడిఎఫ్ కాలనీలో ప్రకాష్ రెడ్డి కన్నె స్వామి, విజయ రాఘవరెడ్డి కన్నె స్వామి, వి. రామ్ రెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో జరిపిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 20న చేనేత కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). చేనేత కార్మికుల కు తక్షణమే రుణమాఫీ చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని, కోరుతూ నవంబర్ 20న హైదరాబాద్ రాష్ట్ర చేనేత కమిషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు శనివారం నల్గొండ మండలం నర్సింగ్ బట్ల గ్రామపంచాయతీ పరిధిలోని చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జేల్లా నర్సింహా ను , సభ్యుల ను కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తూ ధర్నా జయప్రదానికై ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సహకార సంఘాల వద్ద పేరుకుపోయిన వస్త్ర నిలువలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించి టెస్కో కు పాలకవర్గం ఏర్పాటు చేయాలని, మరణించిన చేనేత కార్మికులకు నేతన్న భీమా నెల ల కొద్ది సాత్సారం చేయకుండా తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు 5 లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలని, అర్హులైన చేనేత కార్మికులకు వేస్తున్న జియో టాక్ నిరంతర ప్రక్రియ గా కొనసాగిస్తూ అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గతంలో రేషన్ షాపుల ద్వారా జనతా వస్త్రాలు అందించినట్టుగా చేనేత వస్త్రాలైన చీర, దోతి, లుంగీలు అందించాలని, చేనేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద రాయితీతో జీరో వడ్డీతో కొత్త రుణాలు ఐదు లక్షల వరకు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ నాంపల్లి చేనేత కమీషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నర్సింగ్ బట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జేల్లా నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు వరం కీర్తి సత్తయ్య ,ఒలంకీర్తి కుమార్, చెరుపల్లి బిక్షమయ్య, నరసింహ, రాపోలు విజయ, కర్నాటి కర్నాటి తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచారు.. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మం: లోకల్ గైడ్ :భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం గొల్లగూడెం ఏజీహెచ్ఎస్ లో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బిర్సా ముండా 19వ శతాబ్దపు చివరిలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉల్గులాన్ ఉద్యమానికి నాయకత్వం వహించారని, 1875 నవంబర్ 15న జార?ండ్ రాష్ట్రంలోని ఉలిహతు గ్రామంలో జన్మించి, ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. బిర్సా ముండా ఉద్యమ చరిత్రలో స్ఫూర్తిదాయకమైన నాయకుడని, ఆయన ధైర్యం, త్యాగం కారణంగా ఆదివాసీలు ఆయనను "బిర్సా భగవాన్"గా ఆరాధిస్తున్నారని చెప్పారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం నవంబర్ 15న 'జన్జాతీయ గౌరవ్ దివస్'గా ప్రకటించడం గర్వకారణమని వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయలక్ష్మి, ఖమ్మం, వైరా ఏటిడిఓలు, ఏసీఎంఓ., ఎస్సిఆర్పి, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయ బృందం, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి లో లైఫ్ కేర్ హాస్పిటల్ ని సందర్శించి డా? ఖాసీం షేక్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర




ఖమ్మం జిల్లా సత్తుపల్లి: లోకల్ గైడ్ :సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన డా? ఖాసీం షేక్ (యమ్.డి. జనరల్ మెడిసిన్) సత్తుపల్లి పట్టణం కాకర్లపల్లి రోడ్ లో నూతన ఏర్పాటు చేసిన లైఫ్ కేర్ హాస్పిటల్ ని సందర్శించి డా? ఖాసీం షేక్ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,. వీరితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, దొడ్డ శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మల్లూరి అంకంరాజు, చంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు తదితరులున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ధైర్యంగా పోరాడిన సునీత గోపీనాథ్ కుటుంబాన్ని

### -పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) శనివారం ఉదయం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సునీత గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఉప ఎన్నికల సందర్భంగా వారు చూపిన ధైర్యసాహసాలను ఆయన ప్రశంసించారు. ఉప ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ వివిధ రకాల దౌర్జన్యాలు, అక్రమాలు చేసినప్పటికీ వాటిని ఎదుర్కొని, ప్రజాస్వామిక విలువలను కాపాడుతూ గట్టి పోటీ ఇచ్చిన సునీత గోపీనాథ్ ధైర్యం, తపన, కుటుంబ సభ్యుల అచంచల మనోబలం కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల వేళ ఎదురైన ఒత్తిడులు, ప్రతికూల పరిస్థితులలోను ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేందుకు సునీత చేసిన పోరాటం ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలలో గెలుపు, ఓటములు సహజమని, ఓటమి ఒక్కదానితో ప్రయాణం ఆగిపోదని, ప్రజల సేవే రాజకీయాల అసలు ధ్యేయమని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సునీత గోపీనాథ్‌కు, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో పార్టీ ఇచ్చే బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన ప్రేమ, మద్దతు పార్టీకి ఎంతో విలువైనదని, వారి ఆశలు, అభిలాషలు నెరవేర్చడానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. ఉప ఎన్నికల అనంతరం సునీత గోపీనాథ్ కుటుంబాన్ని పరామర్శించడం ద్వారా వారికి ధైర్యం చెప్పిన కేటీఆర్ సందర్శన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్స:



ఖమ్మం: లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచంలోనే గాంధీజీ ఎతైన విగ్రహం ఏర్పాటు లో చేస్తున్నకార్యక్రమానికి సంఘీభావంగా ఒక్క అడుగు గాంధీ విగ్రహాలను రాష్ట్రామంతటా సేకరించి హైదరాబాద్ నగరంలో లక్ష విగ్రహాల ప్రదర్శన చేసి ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలకు అలాగే విద్యాసంస్థలలో, లైబ్రరీలకు, పోలీస్ స్టేషన్లో పబ్లిక్ స్థలంలో వారి వారి కార్యాలయంలో టేబుల్ పైన విగ్రహం పెట్టుకునే విధంగా కార్యక్రమం చేస్తున్న తరుణంలో గాంధీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఆఖంక్షాతో మొదటి ప్రోగ్రామ్ గా ఖమ్మం టౌన్ లో భక్త రామదాస్ కాలక్షేత్రం హాల్లో 1200 విగ్రహాలు అలాగే 150 చరకాలతో ప్రదర్శన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ స్టూడెంట్స్ గాంధీ స్ఫూర్తికి అనుబంధంగా ఆటలు, పాటలు దేశభక్తి నృత్యాలు



చేయడం జరిగింది, అలాగే వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించడం జరిగింది తదుపరి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అలాగే ఉత్తమ ప్రతిభ వారికి షీల్డ్స్ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురామ్ రెడ్డి గఅలాగే తుమ్మల యుగేందర్ కమీషనర్ ఆఫ్ పోలీస్ అలాగే ఎంపీ మాట్లాడుతూ స్టూడెంట్స్ కి గాంధీ సిద్ధాంతలను గుర్తు చేస్తూ పిల్లలు ఆ బాటలో నడవాలని కోరారు అలాగే డాక్టర్ ప్రకృతి వైద్యులు రాంచంద్ర గాంధీ ఆశ్రమాల గురుంచి చెప్పారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు విజయాబాయ్ కూడా వారి సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమానికి గాంధీగ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ సంస్థల చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి కన్వీనర్ గాంధారి ప్రభాకర్ వైస్ ప్రెసిడెంట్ నీరుడు దయాకర్ రెడ్డి , స్టేట్ ఆర్గనైజషన్ సెక్రటరీ మెరుగు మధు సుభాష్ చంద్ర బోస్ గూడూరు మదన్ మోహన్ పాల్గొని వారి వారి సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమాని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కాలసాని సంజయ్ రెడ్డి , మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక , అలాగే యూత్ టీం సంతోష్ రెడ్డి, హేమంత్,ఖలీల్, శ్రీకాంత్, రాజ్ కుమార్,, సతీష్ ఎడమడ్ల సంతోష్, శ్రావణి రెడ్డి, బొమ్మ అమర్, క్రాంతి, కాలసాని వర్షా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

## కే ఎన్ ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల శివకృష్ణకు వాణిజ్య శాస్త్రంలో డాక్టరేట్



మిర్యాలగూడ నవంబర్ 15 (లోకల్ గైడ్, తెలంగాణ)డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఎం. శివకృష్ణకు వాణిజ్య శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేసిన సందర్భంగా కేఎన్ఎం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఎం. శివకృష్ణకు ఘనంగా సన్మానం చేశారు. వాణిజ్య విభాగం డీన్ ఆచార్య ఐ. ఆనంద్ పవార్ పర్యవేక్షణలో ఎ కంపారిటివ్ స్టడీ ఆఫ్ ఆపరేషనల్ అండ్ ఫైనాన్షియల్ పెర్ఫార్మన్స్ ఆఫ్ సెలెక్ట్ పబ్లిక్ అండ్ ప్రైవేట్ సెక్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీస్ ఇన్ ఇండియా అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించడం తో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ను అందించినది. శివకృష్ణ ప్రస్తుతం కె ఎన్ ఎమ్ ప్రభుత్వ కళాశాలలో సహాయ ఆచార్యునిగా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్గిరెడ్డి భీమార్జున్ రెడ్డి, సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్ ఎన్ సి సి, సి టి ఓ డాక్టర్ నరేష్ గుమ్మడి, మ్యాథమెటిక్స్ లెక్చరర్ యు. నాగరేఖ రాణి, టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని డాక్టర్ శివకృష్ణను అభినందించారు.

## హైదరాబాదులో మంత్రి పొంగులేటిని కలసి, జూబ్లీహిల్స్ కు ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన నవీన్ యాదవ్ ను అభినందించిన



హైదరాబాద్ : లోకల్ గైడ్ : -రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో సుమారు 25వేల భారీ మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు.శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ యూసఫ్ గూడ లోని నవీన్ యాదవ్ స్వగృహంలో ఆయనను కొత్వాలతో పాటు పలువురు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు శాలువ బొకేలతో సన్మానించారు.ఆయనను అభినందించారు. మంత్రి పొంగులేటిని కలిసిన కొత్వాల: శనివారం సెక్రటేరియట్లో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు కలసి నవీన్ యాదవ్ విజయంలో ప్రధాన బాధ్యత వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పొంగులేటిని శాలువా బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,వై వెంకటేశ్వరరావు,సొసైటీ డైరెక్టర్ ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతను అందిపుచ్చుకొని వివిధ రకాల డిజిటల్ సేవలు: సూపెరింటెండింగ్ ఇంజనీర్.



ఖమ్మం: లోకల్ గైడ్ :వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందించడం లో భాగంగా సాంకేతికతను అందిపుచ్చుకొని వివిధ రకాల డిజిటల్ సేవలు అందిస్తున్నామని ఖమ్మం సర్కిల్ జి.మహేందర్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు . వినియోగదారులకు సౌకర్యంగా ఉండే విధంగా టిజిఎన్పిడిసిఎల్ యాప్ ను రూపొందించడం జరిగిందని , 20 ఫీచర్లతో యాప్ ఉందని అన్నారు. మొదట వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్, ఐఫోన్ లో ప్లేస్టోర్ లో టిజిఎన్ పీడీసీఎల్ టిజిఎన్ పీడీసీఎల్అని టైపు చేసి డౌన్ లోడ్ చేసుకొని సేవలు పొందగలరని కోరారు . ఇందులో 1) రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్ 2) కన్స్యూమర్ గ్రీవెన్స్ ) కంప్లైంట్ స్టేటస్ : ) రి ఓపెన్ కంప్లైంట్ : 3) సెల్ఫ్ రీడింగ్ : 4) పే బిల్స్: 5) బిల్ హిస్టరీ : 6) ఆన్ లైన్ పేమెంట్ హిస్టరీ : 7) కొత్త కనెక్షన్ తీసుకునేందుకు కావాల్సిన వివరాలు : 8) లింక్ ఆధార్ %a% మొబైల్ : 9) డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్ : 10) కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి : 11) పేరు , లోడ్ మార్పు గురించి : 12) పవర్ కంజంప్షన్ గైడ్ లైన్స్ : 13) టారిఫ్ డీటెయిల్స్ : 14) ఎనర్జీ సేవింగ్ టిప్స్ : 15) సేఫ్టీ టిప్స్ : 16) ఫీడ్ బ్యాక్ : 17) మై అకౌంట్ : 18) వినియోగదారుల బిల్లు సమాచారం : 19) వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు :20) కాంటాక్ట్ ఆజ్ ఫీచర్స్ ఉన్నాయని చెప్పారు. అలాగే వినియోగదారులకు సౌకర్యంగా ఉండే విధంగా డిజిటల్ సేవలు భాగంగా కొత్త విద్యుత్ సర్వీసుల మంజూరు మరింత సులభతరం చేశామని వినియోగదారునికి కొత్త సర్వీసుల మంజూరులో ఏమైనా చిన్న లోపాలు ఉంటె దరఖాస్తును తిరస్కరించకుండా మరొక అవకాశం వినియోగదారునికి కల్పిస్తున్నామని చెప్పారు . అట్టి దరఖాస్తు నమోదు చేసుకున్నప్పటి నుండి సర్వీసు రిలీజ్ వరకు ప్రతి దశలో ఎస్ యంఎస్ పంపిస్తున్నామని , అందుకు అనుగుణంగా వినియోగదారుడు ఆ ఎస్ యంఎస్ లో వచ్చిన సందేశం ప్రకారం సంబంధిత పత్రాలు జత చేయవలసి ఉంటుందని వివరించారు . వినియోగదారుడు తన అప్లికేషన్ స్థితిని తెలుసుకోవడానికి కొత్తగా ట్రాకింగ్ చేసే వెసులుబాటు కల్పించాం. దీని ద్వారా వినియోగదారుడు సులభంగా తన అప్లికేషన్ నంబర్ తో టీజీ ఎన్పీడీసీఎల్ వెబ్‌సైట్ నుండి లేదా టీజీ ఎన్పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా వివిధ దశల్లో ఉన్న అప్లికేషన్ స్థితిని తెలుసుకోవడానికి ఈ ట్రాకింగ్ సిస్టమ్ ను రూపొందించడం జరిగిందని చెప్పారు.విద్యుత్ వినియోగదారులు వాట్సాప్ చాట్ బాట్" ద్వారా కూడా తమ విద్యుత్ సంబంధిత సమస్యలను తెలపవచ్చని తెలిపారు. ఇందులో మొదటగా వినియోగదారులు తమ మొబైల్ నుండి వాట్సాప్ లో 7901628348 నంబర్ కు హాయ్ అని చాట్ చేయగానే హాయ్ కాల్ సెంటర్ కు స్వాగతం అని వచ్చి అందులో రిజిస్టర్ కంప్లైంట్ , ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ అని వస్తుంది . అందులో రిజిస్టర్ కంప్లైంట్ ఎంటర్ చేయగానే విత్ యూనిక్ సర్వీస్ నంబర్, విత్అవుట్ యూనిక్ సర్వీస్ నంబర్, ప్రీవియస్ మెను వస్తుంది . ఇలా విత్ యూనిక్ సర్వీస్ నంబర్ ఎంటర్ చేయగానే వినియోగదారుని విద్యుత్ సర్వీస్ వివరాలు వస్తాయి . ఇలా వివరాలను ఒకే చేయగానే కంప్లైంట్ కు సంబంధించిన వివిధ రకాలు సవివరంగా మెనూ లో కనపడుతాయి . అందులో కంప్లైంట్ కు సంబంధించి సబ్ టైప్ లేదా చాట్ విత్ ఏజెంట్ వస్తుంది. ఇలా ఏజెంట్ తో చాట్ చేయవచ్చు లేదా కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని చెప్పారు .రైతులకు వ్యవసాయ ఎస్టిమేట్ కాపీలు తెలుగులో అందచేయడం : రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్ కు సంబంధించిన మెటీరియల్స్ తాలూకు వివరాలు, స్కెచ్ (నక్ష) అన్ని తెలుగులో అందిస్తున్నామని తెలిపారు . రైతులకు వ్యవసాయ ఎస్టిమేట్ కాపీలు తెలుగు లో అందచేయడం వలన సులభంగా అర్థం అవుతాయని తెలిపారు . ఈ వివరాలు, రైతులకు వచ్చే ఎస్ఏంఎస్) లో లింకు క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. ఇలా ఇవ్వడం వలన రైతులకు అందించే మెటీరియల్ లిస్ట్ పై వారికి పూర్తి స్పష్టత కలిగి ఉంటుందని అన్నారు. అలాగే ఎస్ఏంఎస్ కూడా తెలుగు లోనే పంపిస్తున్నామని చెప్పారు .విద్యుత్ వినియోగదారులు తమ తమ నెల వారి విద్యుత్ బిల్లులను వ్యాలెట్ , గూగుల్ పే ఫోన్ పే వంటి తదితర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చెల్లించడానికి సదుపాయం కల్పించామని చెప్పారు .టీజీ ఎన్పీడీసీఎల్ వెబ్ సైట్ ద్వారా కన్స్యూమర్ గ్రీవెన్స్ పోర్టల్ , కొత్త సర్వీస్ కనెక్షన్ , సోలార్ , హెచ్ టి లైన్ షిఫ్టింగ్ , హెచ్ టి కన్స్యూమర్ పోర్టల్ , ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ , ఆన్లైన్ ఎస్టిమేట్ డిమాండ్ నోటీసు చార్జెస్ తదితర సర్వీసులు అందిస్తున్నాని వివరించారు .వినియోగదారునికి కరెంట్ బిల్లు సమాచారం, బిల్లు చెల్లింపు వివరాలు ఎస్ యంఎస్ ద్వారా పంపిస్తున్నామనిచెప్పారు .24 /7 వినియోగదారులకు ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని కోరారు.

## స్వీయ రక్షణ పై బాలికలకు అవగాహన.

### - బాలికలకు చట్టాలపై అవగాహన పెంచాలి.

### - ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహదం.

### - లర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ డైరెక్టర్ పుట్ట శ్రీదేవి




లోకల్ గైడ్ /తాండూర్: స్వీయ రక్షణ పై బాలికలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పుట్ట శ్రీదేవి అన్నారు.. శనివారం తాండూరు లోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో బాలికల భద్రత వారోత్సవాల్లో భాగంగా గంగా, అరుణ ఫౌండేషన్ సౌజన్యంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు హింస అరాచకాలపై వారికి అవగాహన కల్పించడంతోపాటు వాటి నుండి రక్షణ పొందే మార్గాలను తెలియజేయాలన్నారు.బాలికల హక్కులు వారిని సంరక్షించే చట్టాలపై విధిగా వారికి తెలిసేలా చేయాలన్నారు. ముఖ్యంగా బాలికలు లైంగిక వేధింపులకు గురవుతున్న సమయంలో వారికి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు.



స్వీయ రక్షణ నిమిత్తం వారు చేయాల్సిన అంశాలను వారికి వివరించాలన్నారు. ఫోక్సో చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం వంటి వాటిని తెలియచేయాలన్నారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో సురక్షితంగా గౌరవప్రదంగా ఉండేందుకు వారిలో మనోస్థైర్యాన్ని నింపాలన్నారు. స్వీయ రక్షణ కోసం బాలికలకు కరాటే వంటివి నేర్పించాలన్నారు.దీనిలో భాగంగానే లర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో గురుకులాల్లో బాలికలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికీ తమ సంస్థ ఆధ్వర్యంలో 76 వేల మంది బాలికలకు 42,000 మంది మహిళలకు పలు కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తున్న మహిళలకు స్వీయ రక్షణ చట్టాలపై అవగాహన కల్పించామన్నారు. బాలికలకు 15 రోజులపాటు పలు అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ తెలంగాణ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఏజీవో వెంకటరెడ్డి, తాండూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, ఏటీపీ సరిత, లర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ మేనేజర్ శ్రీనివాస్, విశ్వనాథ్, గంగా అరుణ ఫౌండేషన్ కన్వీనర్ జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం గర్వకారణం.

### - కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్. నారాయణరెడ్డి.

### - క్రీడాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహం.

### - జిల్లా రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు నగదుతో పాటు.

### - శాలువా పూలదండలతో ఘన సన్మానం.

లోకల్ గైడ్/ తాండూర్: విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం ఎంతో గర్వకారణం అని




కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్. నారాయణరెడ్డి పేర్కొన్నాడు. శనివారం మండల పరిధిలోని మంబాపూర్ జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో పాల్గొన్న గోవర్ధన్ కు రూ.2 వేలు, జిల్లాస్థాయిలో పాల్గొన్న ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి వేయి రూపాయల చొప్పున నగదు అందించి ప్రోత్సాహాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల, జిల్లా స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచి గోవర్ధన్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన పాఠశాలకు గర్వకారణమని అన్నారు. విద్యార్థులు అందరూ కూడా ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని సూచించారు.ఈ క్రమంలో విద్యార్థులకు మంచి శిక్షణను అందించిన పిఈటి కృష్ణయ్య అభినందించారు. వీళ్ళతో పాటు ఇంకా అనేకమంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొనే విధంగా తగిన శిక్షణను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండి మైపూస్, మంగళి శంకర్, ఆర్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు ఆనందం, మోహన్, సుధాకర్, అశోక్, ఆంజనేయులు, శ్రీనివాస్, శేఖర్, విజయలక్ష్మి, నిర్మల, స్వరూప, సంగీత, నిర్మల, యాదయ్య ,మమత సల్మా, అంజుమ్, నాజియా బేగం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిండి బాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టు నక్కలగండి తండా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్ట్, నక్కలగండి తండా ఆర్ అండ్ ఆర్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం పరిశీలించారు. గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో వరద పరిస్థితిని ఆమె పరిశీలించారు. ముఖ్యంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నక్కలగంటి తాండ, అలాగే రిజర్వాయర్ కట్టను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తయినందున తక్కిన 5 శాతం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిండి ప్రాజెక్టు దిగువ బాగాన ఉన్న రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి ఊట నీటి కారణంగా తమకు ఇబ్బంది కలుగుతున్నదని, తమకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి,పర్యవేక్షక ఇంజనీర్ భద్రు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ ,డి ఈ చక్రపాణి, పవన్, తదితరులు ఉన్నారు .

## కే ఎన్ ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల శివకృష్ణకు వాణిజ్య శాస్త్రంలో డాక్టరేట్



మిర్యాలగూడ నవంబర్ 15 (లోకల్ గైడ్, తెలంగాణ)డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఎం. శివకృష్ణకు వాణిజ్య శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేసిన సందర్భంగా కేఎన్ఎం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఎం. శివకృష్ణకు ఘనంగా సన్మానం చేశారు. వాణిజ్య విభాగం డీన్ ఆచార్య ఐ. ఆనంద్ పవార్ పర్యవేక్షణలో ఎ కంపారిటివ్ స్టడీ ఆఫ్ ఆపరేషనల్ అండ్ ఫైనాన్షియల్ పెర్ఫార్మన్స్ ఆఫ్ సెలెక్ట్ పబ్లిక్ అండ్ ప్రైవేట్ సెక్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీస్ ఇన్ ఇండియా అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించడం తో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ను అందించినది. శివకృష్ణ




ప్రస్తుతం కె ఎన్ ఎమ్ ప్రభుత్వ కళాశాలలో సహాయ ఆచార్యునిగా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్గిరెడ్డి భీమార్జున్ రెడ్డి, సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్ ఎన్ సి సి, సి టి ఓ డాక్టర్ నరేష్ గుమ్మడి, మ్యాథమెటిక్స్ లెక్చరర్ యు. నాగరేఖ రాణి, టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని డాక్టర్ శివకృష్ణను అభినందించారు.

## కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుగా బైరీ నవీన్ గౌడ్ నియామకం





హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాప్రా డివిజన్ కార్యకర్తలు నాయకుల అందరి అభిప్రాయం మేరకు కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుగా బైరీ నవీన్ గౌడ్ ని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కాప్రా డివిజన్ అధ్యక్షుడుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువ నాయకులు బైరీ నవీన్ గౌడ్ ను అభినందిస్తూ ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ నుండీ ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం బిఎల్ఆర్ ట్రస్ట్ ఇంచార్జ్ గా సేవలను అందిస్తూ ఎల్లారెడ్డి గూడా గ్రామ సేవా సంఘం అధ్యక్షులుగా విశిష్టమైన సేవలను అందించి, రాజకీయ రంగంలో అనుభవం ఉన్న కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి నవీన్ గౌడ్ అని బిఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షులుగా పార్టీ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన అశాభావంను వ్యక్తం చేస్తూ నవీన్ గౌడ్ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బైరీ నవీన్ గౌడ్ మాట్లాడుతూ..ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తనపై నమ్మకం ఉంచి కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడుగా నియమించిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కార్యకర్తలను సమన్వయ పరచుకుంటూ పార్టీనీ బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

లోకల్ గైడ్ తెలంగాణ

ఆదివారం -16- నవంబర్,- 2025

## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ , నల్లగొండ ప్రత్యేక లోక్ అదాలత్.






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ ఆధ్వర్యం లో శనివారం జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 12 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లోక్ అదాలత్ లో 31 - సివిలు, 2813 - క్రిమినలు, 45 - మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 06 - చెక్ బౌన్స్ కేసులు, 26 - సైబర్ క్రైమ్ కేసులు, మొత్తం %-% 2921 (పెండింగ్ , ప్రి-లిటిగేషన్) కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ప్రమాద భీమా కేసులలో రూ.2,95,35,000/- నష్టపరిహారం ఇప్పించగ, మరియు సైబర్ క్రైమ్ కేసులో రికవరీ డబ్బులు రూ.217915/- యిప్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో గౌరవ ఇంచార్జి జిల్లా జడ్జి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జి.సంపూర్ణ ఆనంద్ , ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి పి.పురుషోత్తం రావు మరియు ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్ట అనంత రెడ్డి , మంద నగేష్, ఇతర న్యాయవాదులు, లా కాలేజీ విద్యార్థులు, కక్షిదారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల విజయ సంబరాలలో పాల్గొన్న -బొల్లారం బీజేపీ అధ్యక్షుడు..కెజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ (జనతాదళ్ (యూనైటెడ్), బీజేపీ కూటమి) ఘన విజయం సాధించిన సందర్భంగా బొల్లారంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజెఆర్.ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్ని తాకాయి. బీజేపీ కార్యకర్తలు నాయకులు, స్వీట్లు పంచుకుంటూ, పండ్లను పంపిణీ చేస్తూ తమ సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఘనంగా చాటుకున్నారు. కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి స్వయంగా కార్యకర్తలకు, ప్రజలకు పండ్లు పంచుతూ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా -జన్మదిన వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్..




పెద్దపల్లి, నవంబర్15:బి(లోకల్ గైడ్)జర్నలిస్టులకు హక్కుగా దక్కాల్సిన సంక్షేమ ఫలాల కోసం శాయాశక్తుల కృషి చేస్తానని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రెస్ క్లబ్బులో సహచర జర్నలిస్టులు శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక యేళ్ళుగా జర్నలిజం వృత్తినే నమ్ముకొని సమాజసేవలో భాగంగా నిలుస్తున్నవారి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటం శోచనీయమన్నారు. ఎన్నికల సందర్భంగా వరాలు కురిపించడం, జర్నలిస్టులను ప్రకటనలతో మురిపించడం మినహా ప్రభుత్వం నుండి అందుతున్న సహాయం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఒక ప్రణాళిక ప్రకారం ఉద్యమాలను కొనసాగించి పాలకులను ఒప్పించేందుకు పాటుపడతానని, తన జన్మదినం సందర్భంగా దీవెనలందించిన ప్రతీ ఒక్కరికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెళ్ళి మల్లేష్, సీనియర్ జర్నలిస్టులు బొల్లబత్తిని రాజేందర్, అంకరి ప్రకాష్, ఎర్రోజు వేణుగోపాల్, లైశెట్టి రాజు, తిరుపతి యాదవ్, నగిశెట్టి శ్రీనివాస్, బండెల రాజశేఖర్, మారుపాక అంజి, అర్కూటి మాలేష్, తిర్రి సుధాకర్ గౌడ్, దొమ్మటి రాజేష్, సంపత్, రేవెళ్ళి తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, కొయ్యడ తిరుపతి, అనకట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వస్తువు ప్రతి పుస్తకం విలువైనది మీ జీవితాన్ని అందమైనదిగా చేసుకోవాలి.

### గ్రంథాలయాన్ని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలి.

### జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హాఫీస్ ఖాన్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)58వ గ్రంథాలయవారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సరస్వతి తల్లి చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి, జ్యోతిప్రజ్వలన చేసి, పుస్తక ప్రదర్శనను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు, యం.ఎ. హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి వస్తువు, ప్రతి పుస్తకం విలువైనది. మీ జీవితాన్ని అందమైందిగా చేసుకోవాలి. గ్రంథాలయాన్ని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలి. పాఠకులకు ఏ విధమైన పుస్తకాలు కావాలి అన్న కూడా నేరుగా నాదగ్గరికి వచ్చి అడగండి. మీ కావావలసిన పుస్తకాలు, సమాచారం అందిస్తాను అన్నారు . పాఠకుల కు ఇంటర్ నెట్ , వైఫై సౌకర్యం కల్పించబడుతుంది అన్నారు . పాఠకులు కూడా గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలి అని కోరారు. జిల్లా ఉపాధి కల్పనా అధికారి



ఎన్. పద్మ మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతూ ప్రతిరోజు మన జ్ఞానాన్ని పెంచుకోవాలి. ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి ఇక్కడ ఉన్న పుస్తకాలు చదవాలి అన్నారు . గ్రంథాలయం ఒక ఆలయం. మనం అనుకుంటే ఏదైనా సాధ్యమే అన్నారు జిల్లా గ్రంథాలయ సంస్థ, కార్యదర్శి బి. బాలమ్మ మాట్లాడుతూ లైబ్రరీ అభివృద్ధి కోసం అన్నివిదాల కృషి చేస్తానని, విద్యా వైజ్ఞానిక పుస్తకాలను పాఠకులకు అందు బాటులో ఉంచుతనానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ గాదె వినోద్ రెడ్డి, జి.గ్రం. సం. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్ వేణుగోపాల చార్యులు , గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ లో అన్న దాన కార్యక్రమం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు మియాపూర్ 108 డివిజన్ ప్రగతి ఎంక్లేవ్ వాస్తవ్యుడు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డిఎస్ఆర్ కె ప్రసాద్ రాజేష్ ను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసారు. ఈ సందర్భంగా పెదపూడి రాజేష్ మియాపూర్ బొల్లారం చౌరస్తాలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డిఎస్ఆర్ కె ప్రసాద్, ప్రసాద్ టీం పాల్గొన్నారు. మియాపూర్ 108 డివిజన్ నుండి డిఎస్ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డిఎస్ఆర్ కె ప్రసాద్, ఎంఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, తులసి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, పవన్, బాలు, అభిజిత్, రాము, లక్ష్మణ్, నరేష్ (నాని) లు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. సాంప్రదాయ శాలువాతో పెదపూడి రాజేష్ ను సత్కరించారు.

## సైబరాబాద్ మహిళా, శిశు భద్రత విభాగం వారపు నివేదిక

### -సైబరాబాద్ మహిళా, శిశు భద్రత విభాగం డిసిపి కె.సృజన




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టియు) ప్రత్యేక రాత్రి దాడులలో (2025 నవంబర్ 98 నుంచి 2025 నవంబర్ 14 వరకు) ఐదుగురు ట్రాన్స్జెండర్లు, 22మంది సెక్స్ వర్కర్లను గుర్తించి చర్యలు తీసుకుంది. మూడు పీటా కేసులలో నలుగురి బాధితులను రక్షించగా, 8 మంది నిందితు లను అరెస్ట్ చేసింది. సైబరాబాద్ షీ టీమ్స్ 140 డికాయ్ ఆపరేషన్లు నిర్వహించి, పబ్లిక్ ప్రదేశాలలో అసభ్య చర్యలకు పాల్పడుతున్న 87 మందిని పట్టుకున్నారు. వీరిలో 82 మందిపై పేటీ కేసులు నమోదు చేసి, మిగిలిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే మహిళల నుంచి మొత్తం 14 ఫిర్యాదులు స్వీకరించారు. దాంపత్య కలహాల పరిష్కారానికి, సిడిఈ డబ్ల్యూ, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా 28 కుటుంబాలను మళ్లీ కలిపే ప్రయత్నాలు విజయవంత మయ్యాయి. జాగ్రత్త అవగాహన కార్యక్రమాల భాగంగా ఏహెచ్ టియు, షీ టీమ్స్ సైబరాబాద్‌లో వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 304 మందికి మానవ అక్రమ రవాణా, బాలల రక్షణ, ఈవ్, టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, బిగ్గింగ్, సైబర్ మోసాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల కోసం 181, బాలల కోసం 1098, అత్యవసర సేవల కోసం డయల్ 100, సైబర్ మోసాల కోసం 1930 వంటి ముఖ్య హెల్ప్‌లైన్ల వివరాలు తెలియజేశారు.

## నూతనంగా మంజూరు అయిన భవనాల పనులను వెంటనే మొదలుపెట్టాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి పాఠశాల భవనాల మరమ్మత్తులు, యూనిఫాం, డ్రాప్ బాక్స్, విద్యుత్తు, టాయిలెట్స్ తదితర అంశాలపై ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ , ఇడబ్ల్యుఐడిసి ఏఇ లు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నూతనంగా మంజూరు అయిన పెద్దేముల్, తాండూర్, చౌడాపూర్ మండలాల్లో భవిత కేంద్రాలకు వెంటనే పనులు మొదలు పెట్టీ పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనాలపై నీరు నిలవకుండా, చెత్త చెదారం లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా టాయిలెట్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతి లో మంచి ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ముఖ హాజరు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. మండల విద్యాధికారులు పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు, పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని పౌరస అధికారాలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకా దేవి, పంచాయతీ రాజ్ ఇ.ఇ.ఉమేష్, ఎంఇఓ లు పాల్గొన్నారు.

## “ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళి”



పెద్దపల్లి నవంబర్ 15 (లోకల్ గైడ్)కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ కు చెందిన మై భారత్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ లో యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమాయిల్ అంజి రెడ్డి గారు విచ్చేశారు. సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ సాహసం స్ఫూర్తితోనే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతదేశాన్నీ ఐక్యం చేసిందని తెలిపారు, ప్రధానమంత్రి మోడీ గారి పిలుపుమేరకు ప్రతి జిల్లాలోని పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిధులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఐక్యత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గౌరవ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమయిల్ అంజి రెడ్డి గారు ఐటిఐ గవర్నమెంట్ కాలేజ్ నుండి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర ఒగ్గుడోలు కళాకారులతో పాటు ప్రారంభమై గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ పెద్దపల్లి వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. పాదయాత్రలో విద్యార్థులందరూ దేశ భక్తి నినాదాలను చేస్తూ, ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు గారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు దేశానికి చేసిన సేవలు గూర్చి పటేల్ యొక్క విశిష్టత గూర్చి వివరించడం జరిగింది. మై భారత్ పెద్దపల్లి జిల్లా పాదయాత్ర ప్రోగ్రాం కన్వీనర్ బి. శ్రీనివాస్, మేరా యువ భారత్ పెద్దపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం. వెంకట రాంబాబు గారు, మై భారత్ ప్రోగ్రాం అధికారి బి. రవీందర్ , ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ శాతవాహన యూనివర్సిటీ, గవర్నమెంట్ ఐటిఐ పెద్దపల్లి వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పెద్దపల్లి డివైఎస్ఓ ఏ సురేష్ మరియు వివిధ కళాశాలల అధ్యాపకులు, అధికారులు, ఎన్సీసీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, భారత్ స్కౌట్ సైడ్ గైడ్స్ విద్యార్థులు యువజన సంఘాల ప్రతినిధులు, దాదాపు 750 మంది పాదయాత్రలో పాల్గొనడం జరిగింది.

## నాగర్ కర్నూల్ సప్తశక్తి సంఘం కార్యక్రమం ఘనంగా

### మహిళా చైతన్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం : ముఖ్య అతిథి అడ్వకేట్ పూర్ణిమ



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సప్తశక్తి సంఘం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అడ్వకేట్ పూర్ణిమ మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతం అయితేనే సమాజం సంపూర్ణంగా అభివృద్ధి చెందగలదు. ప్రతి రంగంలో మహిళా శక్తి కీలక పాత్ర పోషిస్తోంది. విజయాన్ని సాధించాలంటే మహిళల భాగస్వామ్యం తప్పనిసరి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాట్లాడిన డా. సురేఖ మాట్లాడుతూ లి“స్వతంత్ర సంగ్రామం నుంచి నేటి వరకూ మహిళల పోరాటం అమూల్యం. కుటుంబం, సమాజ అభివృద్ధికి మహిళల ప్రోత్సాహం అత్యవసరం” అన్నారు. విదేశీ వస్తువులను తగ్గించి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని ఆమె పిలుపునిచ్చారు.అతిథి మిడిదొడ్డి శ్రీదేవి మాట్లాడుతూ లిలిఉమ్మడి కుటుంబ వ్యవస్థను ప్రోత్సహించాలని, వివాహ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.పాఠశాల ప్రధానాచార్యురాలు ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ పురాణాల్లో పేర్కొన్న స్త్రీ శక్తులను వివరిస్తూ ద్రౌపది లోని కీర్తి, రుక్మిణిలోని స్త్రీత్వం, గార్గిలోని వాక్పటిమ, కుంతిలోని స్మృతి, సావిత్రిలోని మేధ, సీతలోని ధృతి, గాంధారిలోని క్షమ ు ఈ సప్తశక్తులు ప్రతి స్త్రీలో సజీవం”లిలి అని చెప్పారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పత్తికొండ లక్ష్మీ గారు, ఇతర ప్రముఖులతో కలిసి మిడిదిడి వరలక్ష్మిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు వాస రమేష్ బాబు, కార్యదర్శి బండారు ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి చింతకుంట శేషిరెడ్డి, సహకార్యదర్శి మోహన్ సాగర్ పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు లలిత, గౌతమి, జ్యోతి, చంద్రకళ, విజయలక్ష్మి, కొండయ్య, సుభద్ర, ఉమామహేశ్వరి, బాలరాజు, ప్రసన్న, దివ్య, దుర్గాభవాని, సువర్ణతో పాటు సిబ్బంది స్వాతి, సుజాత కూడా పాల్గొన్నారు.

## గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 50% మాత్రమే చిన్న చేపలు

### ప్రజా ప్రభుత్వం వచ్చాక 100% నాణ్యమైన చేప పిల్లల పంపిణీ

### మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

### మత్స్యశాఖ నిధులపై మంత్రి శ్రీహరి సూచనతో వెంటనే స్పందించిన సీఎం

### మత్స్యరంగ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి భారీగా 123 కోట్లు కేటాయింపు

### ముదిరాజ్ సమాజ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వ ప్రత్యేక పట్టు



మిడ్జిల్ నవంబర్15(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల కేంద్రంలో నల్లచెరువులో రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేపల సంరక్షణ%-%వృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని చేప పిల్లలను చెరువులో వదిలి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ%-%అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చెరువుల పునరుద్ధరణ, చేపల ఉత్పత్తి పెంపు, మత్స్యకారుల జీవనోపాధి స్థిరీకరణకు చేప పిల్లల పంపిణీ కీలకమని తెలిపారు. నల్లచెరువులో వదిలిన అధిక నాణ్యత గల చేప పిల్లలు వచ్చే నెలల్లోనే మత్స్యోత్పత్తి పెరుగుదలకు దోహదం చేస్తాయని, దీని ద్వారా స్థానిక మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక లాభాలు చేకూరతాయని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మత్స్యకారులకు నాణ్యమైన చేప పిల్లలు అందక, 50 శాతం మాత్రమే చిన్న సైజు చేపల పంపిణీ జరిగిందని గుర్తు చేశారు. దీనివల్ల మత్స్యకారులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారుల సమస్యలను సీఎం శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, చేపల సైజు పెంచి 100% చేప పిల్లల పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా చేయాలని తాను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రతిపాదనపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి , మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాజీనామా లేకుండా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు.తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో మత్స్యశాఖకు నిధులు కేటాయించాలని మంత్రి వాకిటి శ్రీహరి ని ప్రతిపాదించగా, వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యశాఖ అభివృద్ధి కోసం 123 కోట్ల రూపాయలు కేటాయించడం ప్రజా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను రుజువు చేస్తుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. 2025- 26 సంవత్సరము గాను జడ్చర్ల నియోజకవర్గంలోని 389 చెరువులకు దాదాపుగా 49.53 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని సౌకర్యాలు, సాంకేతిక సహకారం, శిక్షణను కూడా అందిస్తోందని వెల్లడించిన ఎమ్మెల్యే , ప్రతి గ్రామంలో చెరువులను అభివృద్ధి చేసి వాటిని రైతులు, మత్స్యకారులకు ఉపయుక్తంగా మార్చేందుకు కృతనిశ్చయంతోపనిచేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మత్సశాఖ జిల్లా అధ్యక్షులు గోనెల శ్రీనివాసులు మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,మత్స్య శాఖ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక మత్స్యకార సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 17 నుంచి సీసీఐ మరియు మార్కెట్ యార్డు కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, నవంబర్-15:-( లోకల్ గైడ్) నవంబర్ 17 నుంచి జిల్లాలోని మార్కెట్ యార్డులు, సీసీఐ మరియు ప్రైవేట్ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతాంగానికి విజ్ఞప్తి చేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.భారత పత్తి సంస్థ పత్తి జిన్నింగ్ మిల్లుల విషయంలో విధించిన నిబంధనలు సడలించే వరకు నవంబర్ 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిసిఐ కొనుగోలు, ప్రైవేటు కొనుగోలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు. ఆ సీసీఐ కు పత్తి అమ్ముకునే రైతులు తమ యొక్క స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి తీసుకు రావద్దని తెలిపారు. కొనుగోళ్ల విషయంలో తదుపరి ఆదేశాలు వచ్చేవరకు రైతులు పత్తిని అమ్మకానికి తీసుకొని రావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఈ కిడ్స్ స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్ ఘనంగా నిర్వహణ .



ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం : ఈ కిడ్స్ స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్ ( ఎస్ ఎల్ సి ) ను నారాయణ ఖమ్మం జమ్మిబండ యాజమాన్యం వారు విజయవంతంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా తమ అరవార్షిక విద్యా పురోగతిని తల్లిదండ్రులకు వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



విద్యార్థుల లోని ప్రెజెంటేషన్ నైపుణ్యం , స్వీయ విశ్వాసం , బాధ్యతాభావం మెరుగుపడేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగకరంగా మారింది . ఈ కార్యక్రమానికి ఏజీఎం రామ్కి , అలాగే ఆర్ ఎన్ డి విభాగం నుండి శ్రీమతి సంగీత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . వారు విద్యార్థుల ప్రదర్శనలను అభినందించి , ఇలాంటి కార్యక్రమాలు ఆధునిక విద్యా విధానంలో ఎంతో అవసరమని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఆర్ ఐ క్రాంతి కుమార్ , ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ శ్రీమతి నీలిమ ప్రధానంగా ఉన్నారు . ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రేఖ గారు మాట్లాడుతూ..."ఈ స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్ విధానం ద్వారా పిల్లల్లో స్వీయ విశ్వాసం , సంభాషణ నైపుణ్యం , స్వీయ విశ్లేషణ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని అన్నారు . తల్లిదండ్రులు కూడా పిల్లల అసలు అభ్యాస ప్రగతిని దగ్గరగా తెలుసుకోవడానికి ఇది ఒక అద్భుతమైన పద్ధతి" అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు , విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పలుచోట్ల నేరాలకు పాల్పడిన దొంగ అనంద్ ను -అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రేమ్‌నగర్ బీ-బ్లాక్‌కు చెందిన అనంద్ అనే నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మియాపూర్, చందానగర్, ఆర్‌సి పురం, అమీన్పూర్, బచ్చుపల్లి, రాజేంద్రనగర్, పఠాన్ చేరు, షాద్‌నగర్ వంటి పలు ప్రాంతాలలో దొంగతనాలు, చోరీ కేసులు సహా మొత్తం 25 నేరాలలో ఆయన ప్రమేయం ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఇటీవలి రోజులలో ఈ ప్రాంతాలలో వరుస దొంగతనాలు జరుగు తుండటంతో పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనుమానితుల కదలికలను పరిశీలించారు. ఈ క్రమంలో అనంద్ శారీరక లక్షణాలను గుర్తించిన పోలీసులు అతన్ని ముమ్మరంగా వెతికి పట్టుకున్నారు. అరెస్టు అనంతరం విచారణలో అతను గతంలోనూ పలుచోట్ల నేరాలకు పాల్పడినట్టు ఒప్పుకున్నట్లు సమాచారం. ఈ కేసుతో అనేక పెండింగ్ దొంగతనాల మిస్టరీ వీడిందని, మరిన్ని వివరాల కోసం దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ముకమామిడి గ్రామంలో మోడీ చేత వర్చువల్‌గా ఏకలవ్య మోడల్ స్కూల్ ఆవిష్కరణ

### కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జారే, ఎంపీ రఘురాం రెడ్డి





అశ్వారావుపేట : లోకల్ గైడ్ : ములకలపల్లి మండలం ముకమామిడి గ్రామంలోగిరిజన ప్రాంతాల విద్యా అభివృద్ధికి కొత్త మైలురాయిగా నిలిచేలా, ముకమామిడి గ్రామంలో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం వర్చువల్ విధానంలో ఘనంగా ప్రారంభించారు. గిరిజన విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఇది కీలక భాగమని ప్రధాని పేర్కొన్నారు.



ప్రధానమంత్రి వర్చువల్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లు హాజరయ్యారు.కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, గిరిజన పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ , మార్కెటింగ్, కోపరేషన్, టెక్స్ టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, సంక్రాత్రి సతీష్ చౌదరి, తుమ్మల యువసేన నాయకులు నార్లపాటి రాజశేఖర్ మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బంది తో కలిసి ముందుగా కేక్ కట్ చేసి మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వర్కర్స్ కు రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి దేవరాజు, సత్యవరపు బాల గంగాధర్, బాణాల నారాయణ, సీతారాం, మరియు మున్సిపల్ కార్యాలయ వర్కర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా జుజ్జూరి వెంకన్న బాబు



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట మండల అధ్యక్షులుగా జుజ్జూరి వెంకన్న బాబును నియమిస్తూ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్మాణం లో భాగంగా ఎంతో కాలం నుండి జిల్లాలో ఉన్న మండల మరియు పట్టణ అధ్యక్షులు లేక మండల స్థాయిలో నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసే వారు లేక కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ విషయాన్ని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ ఆదేశాలతో ఖాళీగా ఉన్న అన్ని మండలాలలో పట్టణ, మండల బాద్యులను నియమించామని, చివరగా అశ్వారావుపేట మండల పార్టీ కన్వీనర్ గా జుజ్జూరి వెంకన్న బాబు ఏకగ్రీవంగా ఎన్నికైనందున వారి పేరు ప్రకటిస్తున్నామని, ఈ రోజు నుండి వారు అశ్వారావుపేట మండల పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారిని జిల్లా పార్టీ పక్షాన అభినందిస్తున్నామని, అధిష్టానం ఆదేశాలతో వారంలో జిల్లాలోని మండల పట్టణ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయుటకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని వారు తెలియజేసారు. జిల్లాలో ఎన్నిక ఏదైనా విజయం చేకూరే వరకు కష్టపడి పనిచేయాలని వంద శాతం గెలుపు గుర్రాలకే స్థానిక ఎన్నికలలో టిక్కెట్స్ ఇస్తామని టిక్కెట్ల కోసం పైరవీలు చేయవద్దని పోటీ చేయాలని ఉత్సాహం ఉంటే మీ పూర్తి వివరాలతో నియోజక వర్గ ఇంచార్జిలకు, మండల, పట్టణ అధ్యక్షులకు జిల్లా పార్టీ కి లెటర్లు అందించాలని జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పేరుతో ప్రకటన విడుదల చేశారు.



## పంట మార్పిడి ద్వారా భూములు సారవంతంగా మారుతాయి...

### సేంద్రీయ ఎరువులకు ప్రాధాన్యతనివ్వాలి...

### నియోజకవర్గ రైతులకు 60 కోట్లు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే...

### ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు...



సుల్తానాబాద్ నవంబర్ 15 (లోకల్ గాడి)సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..అనంతరం జిల్లా ఉద్యాన, వ్యవసాయ, జిల్లా సహకార, ప్యాక్ మరియు తిరుమల



ఆయిల్ కెం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేసిన గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు..ముందుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది..ఈ సందర్భంగా మాట్లాడుతూ...రైతులు వరితో పాటు ఆరుతడి పంటలకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఆరుతడి పంటల ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చునని పేర్కొన్నారు. నిత్యం వరి వేయడం ద్వారా భూమిలో ఉన్న సారవంతం పూర్తిగా పోయి భూములు సౌడు భూములుగా మారుతున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా భూములు సారవంతంగా మారే అవకాశాలు ఉన్నాయని అధిక యూరియా వాడడం ద్వారా దిగుబడులు సైతం తగ్గుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఉన్న భూములలో కొంత భాగం ఇతర పంటలకు మార్చుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు శాస్త్రజ్ఞుల సూచనల మేరకు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఖర్చు తక్కువగా ఉండి ఆదాయం ఎక్కువగా వస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో 35 సంవత్సరాలు లాభాలు అర్జించవచ్చునని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను ఉచితంగా అందిస్తుందని 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ అందిస్తుందని పేర్కొన్నారు. చీడ పీడల బెడద ఉండదని తుఫాను లాంటి వాడిని సైతం తట్టుకుంటుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చు అని సూచించారు. అలాగే రైతులందరూ వాతావరణానికి అనుగుణంగా అనురాధ కార్తిలోనే నార్లు పోయాలని రైతులను కోరారు. అలుకుడు ద్వారా దిగుబడి ఎక్కువ వస్తుందని సూచించారు. అతి పెద్ద భారతదేశంలో 150 కోట్ల రైతంగం ఉన్నప్పటికీ ఫామ్ ఆయిల్ ను పక్క దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నయని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులకు ఒక్క ఎకరాకు ఒక లక్ష రూపాయల ఆదాయం చేపడుతుందని పేర్కొన్నారు. రైతులు నానో యూరియాను వినియోగించాలని దీని ద్వారా సత్ఫలితాలు ఉన్నాయని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గం లో 60 వేల కోట్ల రూపాయల రైతు బోనస్ ను అందించామని ప్రస్తుత సీజన్ లో అది 100 వేలకోట్లకు చేరుకునే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో పాలించిన పాలకులు, రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం రైతుల వద్దకు వచ్చి కపట ప్రేమ మొసలి కన్నీరు కారుస్తున్నారని అలాంటి వారిని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. జిల్లా ఉద్యాన శాఖ, తిరుమల ఆయిల్ కం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పై అవగాహన నిర్వహించారు..

## యువ రాజకీయ నాయకులకు ఆదర్శం -ఎమ్మెల్యే నవీన్ యాదవ్..బేరి రామచందర్ యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ నేటి తరం యువ రాజకీయ నాయకులకు ఆదర్శమని తెలంగాణ బీసీ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా బిల్డర్ ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో రహమత్‌నగర్, బోరుబండ, రాజీవ్‌నగర్ ప్రాంతాల బీసీ నాయకులతో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజయ్య యాదవ్, ఐలయ్య యాదవ్, శంకర్ ముదిరాజ్, పాములేటి యాదవ్, సుబ్బయ్య యాదవ్‌తో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. విజేత నవీన్ యాదవ్‌ను సత్కరించిన నాయకులు, బీసీ ఐక్యతే విజయం సాధించడంలో కీలకమని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు పెద్దఎత్తున పోటీ చేసి ముందుకుసాగాలని రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

## వనవాసీ విద్యార్ధులకు చలికోట్లను అందించిన రాహుల్ విద్యార్ధులు

### అభినందించిన రాహుల్ విజ్ఞాన్ ప్రిన్సిపాల్ వర్మరాజు



చర్ల : లోకల్ గైడ్ : క్రమ శిక్షణ వ్యక్తిని ఉన్నతులుగా తీర్చిదిద్దుతుందని, ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ప్రిన్సిపాల్ వర్మరాజు అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా రాహుల్ విజ్ఞాన్ పదవ తరగతి విద్యార్ధులు తమ పాకెట్ మనీ నుండి చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్ధి నిలయం విద్యార్ధులకు చలికోట్లు, టవల్స్ ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ వర్మరాజు విద్యార్ధులను ఉద్దేసించి ప్రసంగించారు. పెద్దలు, ఉపాధ్యాయులు అందచేస్తున్న సూచనలు, సలహాలను విద్యార్ధులు జాగ్రత్తగా గమనించి వాటిని పాటించడం ద్వారా ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జీవితంలో అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగ పరుచుకోవాలని విజ్ఞప్తి చేసారు. తమతో పాటు రాహుల్ విద్యాలయం విద్యార్ధులకు పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డిఎన్ కుమార్ - ప్రతిభ దంపతులు ఆదర్శనీయులని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన చర్లలోని విద్యార్ధులకు ఉత్తమ విద్యను అందచేసేందుకు 2000 సంవత్సరంలో పాఠశాలను ప్రారంభించి ఇక్కడి వారికి నాణ్యమైన విద్యను అందచేస్తున్నారని తెలిపారు. పాఠశాలలో అనేకమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలిచారని వివరించారు. పాఠశాల విద్యార్ధులు చేస్తున్న సేవా కార్యక్రమంకు డాక్టర్ దంపతులు సంతోషం వ్యక్తం చేసారని తెలిపారు. డి ఎన్ కుమార్ దంపతులు విద్యా, వైద్య రంగంలో అందించిన సేవల స్ఫూర్తితో ముందుకు సాగుదామని, మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత ఇతరులకు సహాయం చేస్తే సంతృప్తి నిస్తుందని, నేడు విద్యార్ధులు చేపట్టిన కార్యక్రమం సంతోషం కలిగించిందని అన్నారు. మరోసారి పాఠశాల విద్యార్ధులనందరినీ సేవా కార్యక్రమంలో బాగస్వాములను చేస్తామని విద్యార్ధుల హర్షద్వానాల నడుమ ప్రకటించారు. నిలయ కమిటీ అధ్యక్షుడు తాటి పాపారావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్ధులు, అనాదలు, సింగిల్ పేరెంట్స్ ఉన్న విద్యార్ధులను గ్రామానికి ఒకరు లేదా ఇద్దరినే తమ నిలయంలో చేర్చుకుని వారిని క్రమపద్ధతిలో పెరిగి సమాజానికి ఉపయోగపడేవారిగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. నిలయ కమిటీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందని ఫలితంగానే విద్యార్ధులు ప్రైవేటు బాట పడుతున్నారని అన్నారు. పేదవాడిని నాణ్యమైన విద్య అందినపుడే సదరు విద్యార్ధికి న్యాయం జరుగుతుందని తెలిపారు. మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్ధులను తమ వసతిగృహంలో చేర్పించుకొని దారి తప్పకుండా క్రమశిక్షణ గల విద్యార్ధులుగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. విద్యార్ధులు జీవితంలో స్థిరపడిన తర్వాత సమాజసేవను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. గతంలో కూడా రాహుల్ విద్యాలయం వారు తమ విద్యార్ధులకు ఆట వస్తువులను అంచేసారని గుర్తుచేసారు. వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చదువు మానేసిన డ్రాపవుట్స్ కు విద్యాబుద్ధలు నేర్పుతున్నామని వెల్లడించారు. గిరిజనుల కొరకు 1952 లో ఉమ్మడి మధ్యప్రదేశ్ లోని జస్ పూర్ లో ఆరుగురు విద్యార్ధులతో ప్రారంభమైన సంస్థ నేడు 254 ఆవాలను ఏర్పాటు చేసి వేలమంది విద్యార్ధులకు వసతి కల్పిస్తోందని వెల్లడించారు. రాహుల్ విజ్ఞాన్ విద్యార్ధులు చిన్ననాటి నుండే సేవా భావం కలిగి ఉండటం అబినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయకమిటి సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, రాహుల్ విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ ఎంవిఎల్ నర్సింహారావు, ఉపాధ్యాయులు సునీత, బోస్, మాధురి, ఉస్మాన్, శ్రీదర్ బాబు, సౌజన్య, ఆనంద్ పాల్గొన్నారు.

## బీహార్లో ఎన్డీఏ డబల్ ఇంజన్ సర్కార్...!!! బీహార్ అసెంబ్లీలో బీజేపీ భారీ విజయం...!!!

### వనపర్తి లో మిన్నంటిన సంబరాలు...!!!

### ఎనిమిదో వార్డు బిజెపి ఇన్చార్జి కడమంచి శివ ...!!!



వనపర్తి జిల్లా లోకల్ గ్రాండ్ నవంబర్ 15శుక్రవారం బీహార్లో జరిగినటువంటి ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఘన విజయం సాధించింది. భారతదేశంలో నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రజలు విశ్వ సిస్తున్నారు.దేశం చాలా అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్న నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు చాలా డెవలప్మెంట్ అవుతున్నాయి.అది ఓకే ఒక్క నేత నరేంద్ర మోదీ నాయకత్వం వల్ల. రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేయాలని ఐ కమాండ్ దృష్టి.బీహార్ ఎన్డిఎ ప్రభుత్వానికి. శుభాకాంక్షలు తెలిపిన.వనపర్తి పట్టణ 8వ వార్డు ఇన్చార్జ్ కడమంచి శివ...బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించడంతో వనపర్తి పట్టణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. వనపర్తి పట్టణంలో ఎనిమిదో వార్డు బిజెపి ఇన్చార్జి కడమంచి శివ , పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో భారీగా పటాకులు కాల్చి, బాణాసంచా పేల్చి విజయోత్సవం జరిపారు.కేంద్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పాలనకు ప్రజలు మద్దతు పలికిన సందర్భంలో ఈ విజయం మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని కడమంచి శివ తెలిపారు.

## దారుర్ జాతరలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ డి స్వర్ణ కుమారి



వికారాబాద్ జిల్లాలో లోకల్ గైడ్ :ధరూర్ జాతరలో ఏర్పాటుచేసిన క్యాంపులో ప్రతిరోజు మూడు షిఫ్టులలో సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉండాలని, అన్ని రకాల అత్యవసర మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. క్యాంపులో 128 మందికి అవుట్ పేషెంట్ చికిత్సలు అందించామని గత నాలుగు రోజుల నుండి క్యాంప్ లో సిబ్బంది మూడు షిఫ్టుల బాటు అందుబాటులో ఉన్నారని,గత నాలుగు రోజుల నుండి 828 మందికి అవసరమైన చికిత్సలు అందించామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో అవసరమైతే వెంటనే తరలించడానికి అంబులెన్సులను కూడా సిద్ధంగా ఉంచామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో పాటు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ బుచ్చిబాబు, డిప్యూటీ డెమో శ్రీనివాసులు మరియు అమీర్ పాల్గొన్నారు.

## ఘనంగా గుండ వంశీ రెడ్డి-రుచిత వివాహం



హుస్నాబాద్, నవంబర్ 15: లోకల్ గైడ్:- హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్స్ లో గుండ వంశీ రెడ్డి-రుచిత వివాహం శనివారం ఘనంగా జరిగింది. వీరి వివాహ మహొత్సవానికి మాజీ రాజ్యసభ సభ్యులు వి.కెప్టెన్ లక్ష్మికాంతారావు, హుస్నా బాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, ఇంద్రనీల్ హజరై హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలియజేశారు

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ

ఆదివారం -165- నవంబర్-2025

## కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎ ఎస్ పి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలానికి చెందిన కానిస్టేబుల్ కుమురం రాము రోడ్డు ప్రమాదంలో మరణించాడు.జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్ కానిస్టేబుల్ పార్థివ దేహాన్ని తిర్యాణి మండలం నావగూడ గ్రామంలో సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుడు స్పెషల్ పార్టీలో విధులు నిర్వర్తిస్తు అంకితభావంతో పని చేసాడని ఎఎస్పి గుర్తుచేశారు.అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయం కింద 30వేల నగదు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య,జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయశంకర్ రెడ్డి,రెబ్బెన రెబ్బెన సిఐ సంజయ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర విస్తృత సమావేశం విజయవంతం



వనపర్తి లోకల్ గ్రేడ్ నవంబర్ 15.........తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం హయత్‌నగర్‌లోని మల్లికార్జున కమ్యూనిటీ భవనంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళు_న్నప్పటికీ, ఇంకా అనేక మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీలు, సంక్షేమ పథకాలు నిజంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమిటీని కోరారు. అలాగే ప్రజాసేవ దిశగా ముందుకు వస్తున్న యువ జర్నలిస్టుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సమావేశంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, గద్వాల అధ్యక్షులు గిరిబాబు ఉపాధ్యక్షులు బంకల రవీందర్ తో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గెట్ టుగెదర్

భారీగా పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎన్నారై డాక్టర్ అలోక్ అగర్వాల్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల బూర్గులా హైస్కూల్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల గెట్-టుగెదర్ కార్యక్రమం ఎంతో అద్భుతంగా, ఆనందభరితంగా ప్రగతి వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో జరిగింది. పాత స్నేహితులు మళ్లీ ఒకే చోట కలుసుకోవడంతో నవ్వులు, జ్ఞాపకాలు, అనుభూతులతో వేదిక కళకళలాడింది.పూర్వ విద్యార్థులు తమ స్కూల్ రోజుల్లో జరిగిన మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ, ఇప్పటి వరకు చేసిన ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లు, విజయాలుఅన్నిటినీ హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఈ సమావేశం ప్రతి ఒక్కరికి స్నేహం, బంధం, స్కూల్ జ్ఞాపకాల పండుగలా అనిపించింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ అలోక్ అగర్వాల్ (అధ్యక్షులు), సీనియర్ కోఆర్డినేటర్ శంకర్ , సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళీకృష్ణ ,ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జగదీష్ , వుమెన్ ఎంపవర్‌మెంట్ ఇన్‌చార్జ్ ప్రగతి , వి.వి. శాస్త్రి , రిటైర్డ్ హెడ్‌మాస్టర్ ఎన్.సురేష్ కుమార్ గారు, పెద్ద రేవెల్లి టీచర్లు నర్సింహులు , జానకిరామ్ , అలాగే ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కార్తిక్, శ్రీకాంత్, నవ్య, తులసి, లావణ్య, శృతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా మార్చారు.పూర్వ విద్యార్థులు%-%సంస్థ మధ్య బంధాన్ని బలపరచడంతో పాటు, విద్యార్థుల్లో ఉన్నత విద్యపై అవగాహన పెంచడం, వారి భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు ప్రోత్సాహం అందించడయివి ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఈ కార్యక్రమం ద్వారా అందించాలనుకుంటున్న ప్రధాన ఉద్దేశాలు,సమావేశం మొత్తం నవ్వులు, జ్ఞాపకాలు, అనుభవాలు, ప్రేరణతో నిండిపోయి, అందరికీ చిరస్మరణీయంగా నిలిచింది.

## మేఘన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సు

డాక్టర్లు భగీరథు అత్తే,మేఘన ముడిదే... వెల్లడి.




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ గోపాలపూర్ క్రాస్ రోడ్ లో గల మేఘన మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు నుండి మేఘన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గోపాల్పూర్ వరకు ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని ప్రజల్లో అవగాహన కోసం మధుమేహ వ్యాధి నివారణ కొరకు అవేర్నెస్ వాక్ నిర్వహించినట్లు డాక్టర్లు భగీరథ అత్తే,మేఘన ముడిదే మీడియాకు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ మేఘన భగీరథ మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని డయాబెటిస్ పై అవగాహన కోసం అవేర్నెస్ వాక్ నిర్వహించినట్లు తెలిపారు. వరల్డ్ డయాబెటిస్ డే పురస్కరించుకొని మా హాస్పిటల్లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ హెల్త్ క్యాంప్ నందు ఉచితంగా బిపి,షుగర్ ఈసీజీ ఉచిత డాక్టర్ కన్సల్టెన్సీ,సిపిఆర్ అవేర్నెస్ అండ్ ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్,ప్రొఫెసర్లు,ఫార్మ్ డి విద్యార్థులు సుమారు 300 మంది పాల్గొన్నారు.

## భారత స్వాతంత్రం కోసం మొట్ట మొదట పోరాడిన ఆదివాసీ వీరుడు బిర్స

గాంధీభవన్ లో ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు.

ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా

భూమికోసం భుక్తి కోసం ఆదివాసీ విముక్తి కోసం బిర్సా పోరాటం... శ్రీను నాయక్.



( లోకల్ గైడ్ షాద్ నగర్ )హైదరాబాద్లోనే గాంధీ భవన్ లో ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసీ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు శ్రీను నాయక్ మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో జన్మించిన బిర్సాముండా నవంబర్ 15, 1875 తేదీన జన్మించారు. అరాచకమైన పాలన బ్రిటిష్ పాలన నడుస్తున్నటు వంటి తరుణంలో బ్రిటిష్ వారు అడవుల్లో ఉన్నటువంటి ఆదివాసుల పైన అనేక అఘాయిత్యాలు చేసిన సందర్భంలో శిస్తు పేరిట ఆదివాసి మహిళల పై అరాచకాలను సృష్టిస్తున్న అన్ని పరిణామాలకు వెతిరేకంగా నాడు బీర్సా ముండా ఆదివాసుల ఆత్మగౌరవం కోసం ఆదివాసుల హక్కుల కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించారు. భారత దేశంలో బ్రిటిష్ వారికి మొట్టమొదటగా వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించిన వారిలో బిర్సా ముండా ప్రతములు అదేవిధంగా ఆదివాసులకు దక్కవలసిన అటవీ హక్కుల చట్టాలను అనేక చట్టాలు కావాలని చెప్పేసి ఆ రోజుల్లో వారి యొక్క హక్కులను నినదించి ప్రశ్నించినవాడు బిర్సా ముండా. నేడు ఆదివాసుల చట్టాలను ఆదివాసుల హక్కులను కాల రాసినటువంటి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పేరిట సుందరీకరణ పేరిట అడవులను అడవి సంపదలను నాశనం చేస్తూ ఆదివాసుల యొక్క సంపదను దోచిపెట్టి ప్రైవేటీకరణ చేసి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఈరోజు కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఆదివాసుల యొక్క హక్కులను కాలరాస్తూ చెలగాటమాడుతుంది బిర్సా ముండా యొక్క స్ఫూర్తిని అందరూ ఆదర్శప్రాయంగా తీసుకుంటూ వారి యొక్క ఆశల సాధన కోసం ఆదివాసులంతా ఏకమై ఆదివాసుల హక్కులను అడవి సంపదను ఈ ప్రకృతిని సంరక్షించుకునే బాధ్యత మనదని శ్రీను నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల నుండి వచ్చిన జిల్లా అధ్యక్షులు కార్యకర్తలు షాద్నగర్ నుండి గోపాల్ నాయక్ వినోద్ నాయక్ రఘునాయక్ అదే విధంగా తదితరులు పాల్గొన్నారు..

## రాజీమార్గమే రాజమార్గం న్యాయమూర్తి సాయికిరణ్ కాసమల




లక్షెట్టిపేట లోకల్ గైడ్ లక్షెట్టిపేట 15 నవంబర్ న్యాయస్థానంలో జాతీయ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో న్యాయమూర్తి శ్రీ.సాయికిరణ్ కాసమల .గారు మాట్లాడుతూ క్షణికావేశానికి లోనై చేసే అపరాధాలను రాజీపడడం ద్వారా ఇరుపక్షాల కక్షిదారులు తమ కేసులనుండి సివిల్ క్రిమినల్ కేసులనుండి విముక్తి పొందొచ్చు రాజీమార్గమే రాజమార్గం అని ఆయన అన్నారు ఈరోజు లక్షెట్టిపేట కోర్టు లో 300 కి పైగా కేసులు రాజీ పద్దాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాండ్ల సత్యనారాయణ లోక్ అదాలత్ మెంబర్ కోమిరెడ్డి సత్తన్న,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ %ూ%. ప్రదీప్ కుమార్ సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్ రావు కారుకూరి సురేందర్ గడికొప్పుల కిరణ్ కుమార్ నగూరు రవీందర్ పద్మ సత్యగౌడ్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఆదివాసీ జేఏసీ



చర్ల : లోకల్ గైడ్ : చర్ల ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్ల ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి రామకృష్ణ మాట్లాడుతూ బిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలు సత్కారించుకుంటూ భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ్ దివస్ ప్రకటించింది. 18 వ శతాబ్దంలో ఆదివాసులపై ఆంగ్లేయులు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమానికి తెరలేపిన మొదటి ఆదివాసి ఉద్యమ నాయకుడు బిర్సా ముండ అని, ఆదివాసుల హక్కులు, మా రాజ్యం అనే నినాదంతో ఆదివాసి మొదటి స్వతంత్ర సమరయోధుడిగా గుర్తింపు చెందారని అన్నారు. ఆ మహనీయుడిని గుర్తు చేసుకుంటూ యువత ఉద్యమం చేయాలని, భారత ఆదివాసి గిరిజన ఉద్యమానికి ప్రాణం పోసిన మహోన్నత వీరుడు గిరిజనుల స్వాతంత్రం యుద్ధ దిక్సూచి ప్రేమతో ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఆయన చూపిన ధైర్యం, నిస్వార్ధ సేవా మార్గం, పోరాటం గిరిజనుల గౌరవం, అణగారిన వర్గాల హక్కుల కోసం నిబద్ధత ముందుకు సాగిన పోరాటం నేటికీ మనకు ఆదర్శమని, ప్రతి ఒక్కరు బీర్స ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు హక్కుల సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని, ఆదివాసి సమాజానికి తెలియ జేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆదివాసి నాయక్ పోడు సంఘం రాష్ట్ర నాయకులు పున్నం రామకృష్ణ, నూగూరు తాలూకా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, ఆదివాసి మహిళా నాయకురాలు భీరబోయిన రాణి, గొండ్వాన సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, ఆదివాసి విద్యార్థి జేఏసీ కో కన్వీనర్ ఇర్ప ప్రకాష్, తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం కన్నారావు, మాజీ మత్స్య సొసైటీ చైర్మన్ శ్యామల లక్ష్మణ్, ఆదివాసీ సీనియర్ ఉద్యమకారులు యాలం నరసింహారావు, కారం విజయ్, పొడెం జగదీష్, బిరబోయిన శేఖర్, మడకం రాజశేఖర్, తాటి శ్రీను, ఇరుప రామకృష్ణ, కనితి శ్రీను, యలగాల త్రిమూర్తులు, యలకం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ టోల్ ప్లాజా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

గోపాల్ అనే వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం గాయలతో బయటపడ్డ మరో వ్యక్తి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం రాయికల్ పరిధిలోని జిఎంఆర్ టోల్గేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా పరిధిలోని బూరుగడ్డ తండా కు చెందిన మూడవత్ గోపాల్ నాయక్ తండ్రి హరియా అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్రగాయాలకు బయటపడ్డాడు. షాద్నగర్ నుండి స్వగ్రామానికి వస్తుండగా తమిళనాడుకు చెందిన కంటైనర్ వాహనం టిఎన్ 86 సి 9838 నంబర్ గల వాహనం ఢీకొట్టడం జరిగింది.

## భారత స్వాతంత్రం కోసం మొట్ట మొదట పోరాడిన ఆదివాసీ వీరుడు బిర్స

గాంధీభవన్ లో ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు.

ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా

భూమికోసం భుక్తి కోసం ఆదివాసీ విముక్తి కోసం బిర్సా పోరాటం... శ్రీను నాయక్.






( లోకల్ గైడ్ షాద్ నగర్ )హైదరాబాద్లోనే గాంధీ భవన్ లో ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసీ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు శ్రీను నాయక్ మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో జన్మించిన బిర్సాముండా నవంబర్ 15, 1875 తేదీన జన్మించారు. అరాచకమైన పాలన బ్రిటిష్ పాలన నడుస్తున్నటు వంటి తరుణంలో బ్రిటిష్ వారు అడవుల్లో ఉన్నటువంటి ఆదివాసుల పైన అనేక అఘాయిత్యాలు చేసిన సందర్భంలో శిస్తు పేరిట ఆదివాసి మహిళల పై అరాచకాలను సృష్టిస్తున్న అన్ని పరిణామాలకు వెతిరేకంగా నాడు బీర్సా ముండా ఆదివాసుల ఆత్మగౌరవం కోసం ఆదివాసుల హక్కుల కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించారు. భారత దేశంలో బ్రిటిష్ వారికి మొట్టమొదటగా వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించిన వారిలో బిర్సా ముండా ప్రతములు అదేవిధంగా ఆదివాసులకు దక్కవలసిన అటవీ హక్కుల చట్టాలను అనేక చట్టాలు కావాలని చెప్పేసి ఆ రోజుల్లో వారి యొక్క హక్కులను నినదించి ప్రశ్నించినవాడు బిర్సా ముండా. నేడు ఆదివాసుల చట్టాలను ఆదివాసుల హక్కులను కాల రాసినటువంటి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పేరిట సుందరీకరణ పేరిట అడవులను అడవి సంపదలను నాశనం చేస్తూ ఆదివాసుల యొక్క సంపదను దోచిపెట్టి ప్రైవేటీకరణ చేసి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఈరోజు కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఆదివాసుల యొక్క హక్కులను కాలరాస్తూ చెలగాటమాడుతుంది బిర్సా ముండా యొక్క స్ఫూర్తిని అందరూ ఆదర్శప్రాయంగా తీసుకుంటూ వారి యొక్క ఆశల సాధన కోసం ఆదివాసులంతా ఏకమై ఆదివాసుల హక్కులను అడవి సంపదను ఈ ప్రకృతిని సంరక్షించుకునే బాధ్యత మనదని శ్రీను నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల నుండి వచ్చిన జిల్లా అధ్యక్షులు కార్యకర్తలు షాద్నగర్ నుండి గోపాల్ నాయక్ వినోద్ నాయక్ రఘునాయక్ అదే విధంగా తదితరులు పాల్గొన్నారు..

## మున్నూరు కాపుల కార్తీకమాస వనభోజన మహోత్సవానికి

-వనస్థలిపురం జింకల పార్కులో

నవంబర్ 16 ఆదివారం కార్తీకమాస వనభోజనాలు -కుల బంధువులు అందరూ ఆహ్వానితులే




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): మున్నూరు కాపుల సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రద్ధగా నిర్వహించే కార్తీకమాస వనభోజన మహోత్సవం ఈసారి మరింత వైభవంగా జరగనుంది. నవంబర్ 16, ఆదివారం ఉదయం 10 గంటల నుండి వనస్థలిపురం జింకల పార్క్‌లో ఈ మహోత్సవాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. సంఘ పెద్దలు, మహిళలు, యువత, పిల్లలు, మున్నూరు కాపుల సమాజంలోని ప్రతి ఒక్కరూ ఒకే వేదికపై కలుసుకుని సోదర భావాన్ని పెంపొందించుకునే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ భరితమైన వనభోజనం, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లలకు ప్రత్యేక వినోద కార్యక్రమాలు ఆకర్షణగా నిలవనున్నాయి.అదనంగా, వివాహ పరిచయాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక ద్వారా సంబంధాల కోసం చూస్తున్న కుటుంబాల కు ఇది ఒక మంచి అవకాశం కానుంది. సమాజ అభివృద్ధి కి, ఐక్యతకు, పరస్పర పరిచయాలకు ఉపయోగ పడే ఈ తరహా సాంస్కృతిక సంఘీభావ కార్యక్రమాలు ఎంతో అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. పెద్దలు, పిల్లలు, మహిళలు, కుల సోదరులు అందరూ ఇదే ఆహ్వానంగా భావించి తప్పకుండా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలి అని వారు కోరారు.జై మున్నూరు కాపు!జై జై మున్నూరు కాపు!

## : 17న రిటైర్డ్ పెన్షనర్ల ఛలో హైదరాబాద్ కార్యక్రమం.....

అధ్యక్షుడు శ్రీదర్ల ధర్మేంద్ర వెల్లడి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 15(లోకల్ గైడ్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 17 తేదీన హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద పెన్షనర్ల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్ల మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కో కన్వీనర్,జిల్లా అధ్యక్షుడు శ్రీదర్ల ధర్మేంద్ర మీడియాకు తెలిపారు.హనుమకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర పెన్షనర్ల మహాధర్నా బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీధర్ల ధర్మేంద్ర.ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ మార్చి 2024 నుండి రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గతంలో కలెక్టర్ల ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందని కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో 17 న హైదరాబాద్ ఇందిరాపార్కు ఎదురుగా పెన్షనర్ల మహా ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ మహా ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పదవీ విరమణ పొందిన పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.అనంతరం ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్మాట్లాడుతూ పెన్షనర్లకు బకాయిలు అందకచాలా మంది మానసిక వేదనతో చనిపోతున్నారని,ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అశోక్ రావు,రఘువీర్,డాక్టర్ దుర్గం రవి,మిరియాల రమేష్,శ్రీనివాస్,రాజిరెడ్డి, సారయ్య, రాజేందర్,శ్యామ్ రావు,మహేందర్ రావు, సంజీవరెడ్డి,సాంబయ్య, డాక్టర్ కృష్ణమూర్తి,సంజీవ రావు,వాసుదేవ,కొమురేల్లి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ కేంద్రంగా ఫలవంతమైన కొత్త తరం రూపొందాలి.....

## ఎం జి యు సంఘర్షణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న..

లోకల్ గైడ్ న్యూస్): ఉన్నత విద్యా వ్యవస్థ స్థితిగతులు మరియు నెలకొన్న సమస్యల అధ్యయన మరియు పరిష్కార కార్యాచరణలో భాగంగా నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నల్లగొండ ఎంజియూ సందర్శించి ఎంజీయూలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మొదట విద్యార్థులతో హాస్టల్ మెస్ లో భోజనం చేసిన అనంతరం, విశ్వవిద్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంజీయూలో నెలకొన్న విద్యార్థుల సమస్యలు, సదుపాయాలు మరియు ఉన్నత విద్య స్థితిగతులపై విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రస్తావించిన హాస్టల్ సదుపాయాలు, లైబ్రరీ, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు విధానం వంటి అంశాలపై చర్చించి అనంతరం విద్యార్థులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ కేంద్రంగా ఫలవంతమైన కొత్త తరం రూపొందాలని, విద్యార్థులు జ్ఞానం మరియు సమగ్రత తో మెరుగైన సమాజం పై కృషి చేయాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలతో స్పష్టమైన కార్యాచరణతో అందుకునే అక్షర యజ్ఞం విశ్వవిద్యాలయాల వేదికగా జరగాలన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ మరియు మత్తు పదార్థాల విషయంలో అప్రమత్తంగా ఉంటూ సామాజిక అంశాలపై జనావళికి చైతన్యం కల్పించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఎం జి యు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
www.localguidenews.com
ఆదివారం -16- నవంబర్-2025

## ఎంజియును సందర్శించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

- సన్మానించిన వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

- హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన వైనం

- పలు సమస్యలను తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులు

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శనివారం నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీని సందర్శించారు. దీనిలో భాగంగా వీసిని మర్యాదపూర్వకంగా కలిశారు. యూనివర్సిటీకి వచ్చిన తీన్మార్ మల్లన్న విసి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తన ఛాంబర్ లో ఎమ్మెల్సీ ని రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవితో కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం యూనివర్సిటీ అంశాలపై చర్చించి పలు అంశాలను ఎమ్మెల్సీకి వివరించారు. అనంతరం తీన్మార్ మల్లన్న యూనివర్సిటీలోని హాస్టల్స్ తో పాటు పలు విభాగాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.యూనివర్సిటీలో బాయ్స్ హాస్టల్ లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఆర్ట్స్ బ్లాక్ లోని మినీ సమావేశ మందిరంలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తీన్మార్ మల్లన్న దృష్టికి విద్యార్థులు తీసుకొని వెళ్లారు. సుదీర్ఘంగా రెండు గంటల సమయం పాటు విద్యార్థులతో ఆయన సమావేశం నిర్వహించి పలు అంశాలను తెలుసుకున్నారు. ఆయన వెంట రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ నీలకంఠం శేఖర్, తెలంగాణ రాజాధికార పార్టీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వట్టే జానయ్య యాదవ్, టిఆర్పి నాయకులు తదితరులు ఉన్నారు.

## మెట్టుగుట్ట రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జిడబ్ల్యుఎంసి కమీషనర్

వరంగల్ మహా నగర పాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 15(లోకల్ గైడ్ న్యూస్):కాజిపేట,దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ మెట్టుగుట్ట దేవస్థానములలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్సవాలలో భాగంగా శనివారం ఏకాదశి సందర్భంగా రామకోటి స్థూపానికి అభిషేకం చేసి, రామకోటి రాసిన పత్రాలను స్థూపంలో నిక్షిప్తం చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న పిదప అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చరిత్ర, విశిష్టతని అర్చక స్వాములను అడిగి తెలుసుకున్నారు. ప్రదోషకాలంలో ఆకాశ దీపోత్సవం, రుద్రాభిషేకం, నీరాజన మంత్ర పుష్పం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధికారులు ఆర్. సునీత, ఎస్. సత్యనారాయణ ల ఆధ్వర్యంలో అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ లచే నిర్వహించగా ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.రేపు కార్తీక 4వ సోమవారం సందర్భంగా ఉదయం శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామికి ప్రాతఃకాల రుద్రాభిషేకం చేసి, హారతి అనంతరం భక్తులకు దర్శనం కల్పించబడునని, తదుపరి ప్రదోష కాలంలో ఆకాశ దీపోత్సవం, ప్రదోష కాల రుద్రాభిషేకం అనంతరం తామర పూలతో పుష్పార్చన, నక్షత్ర హారతి, పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని కార్య నిర్వహణాధికారి ఒక ప్రకటన లో కోరారు. మెట్టుగుట్ట పై శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి కవ్వన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం ఉచిత అన్న ప్రసాదం నిర్వహిస్తామని ట్రస్ట్ బాధ్యులు రాజేష్ కుమార్ తెలిపారు.



## సర్దార్ వాళ్లబాయ్ పటేల్ ను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఎంపీ రఘువీర్ రెడ్డి లు అవమానించారు.

డా నాగం వర్షిత్ రెడ్డి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జాతీయ యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుజరాత్ రాష్ట్ర రాజ్యసభ సభ్యులు కేసరి దేవ్ సిన్హ్ ఝాలా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాఎం నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ."భారత్ మాతాకి జై" నినాదాలతో నల్గొండ పట్టణంలోని పుర వీదులు మార్మోగాయి. కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ జూనియర్ కళాశాల వద్ద ముగిసింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులతో జాతీయ సమైక్యత పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తామనే ఏకతా ప్రతిజ్ఞ చేయించడమైనది.ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ముఖ్య అతిధి అయి ఉండి తను పాల్గొనకపోవడమే కాకుండా జిల్లా అధికారులను కార్యక్రమంలో పాల్గొనకపోకుండా చేయడం సిగ్గుచేటని అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యం అనంతరం 565 సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేసిన సమైక్యతవాది, మానవతావాది అని అన్నారు.ఆయనను భారత దేశ ఉక్కు మనిషిగా గౌరవించడం అతని దూరదృష్టి, కర్తవ్యనిష్ఠకు నిదర్శనమని పేర్కొన్నారు.హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో పటేల్ చేసిన కృషి చరిత్రలో అరుదైన ఘనత అని గుర్తుచేశారు.నేటి యువత సర్దార్ పటేల్ ఆదర్శాలను వెంట తీసుకుని జాతి నిర్మాణంలో ముందంజలో ఉండాలని, జాతీయ సమైక్యతతో పాటు అంతర్జాతీయ సమైక్యతలో కూడా భారత యువత ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధానకారదర్శి మండల వెంకన్న , జిల్లా ఉపాధ్యక్షులు పకిరు మోహన్ రెడ్డి ,బిజెపి టూ టౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం ,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి , బిజెపి జిల్లా నాయకులు చింతా శివరామకృష్ణ , బీజేవైఎం జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి శాంతిస్వరూప్ ,దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల వల్ల శారీరక దారుణ్యంతో పాటు మానసిక వికాసం కలుగుతుంది.

నల్లగొండ జిల్లా ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తో పాటు ,మానసిక వికాసం కలుగుతుందని ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి అన్నారు.ఈనెల 14 నుండి 16 వరకు నిర్వహించనున్న 69 వ స్కూల్ గేమ్స్, ఫెడరేషన్ అంతర్ జిల్లా ఫుట్ బాల్ క్రీడా పోటీలను శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం లోని డాన్ బాస్కో పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యంతో పాటు, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అనేక అవకాశాలు కల్పిస్తున్నదని వీటిని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబడచడమే కాకుండా క్రీడలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఇన్చార్జి విమల, డిస్ట్రిక్ట్ సెక్రటరీ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన పోలీసులు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా దేవపూర్ గ్రామానికి చెందిన కాల్వల తిరుపతి అనే వ్యక్తి భార్యతో గొడవపడి చనిపోతానని ఇంటి నుండి వెళ్లిపోయి చాలా సమయం వరకు ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు అతని గురించి చుట్టుపక్కల అంతటా వెతికి,కనిపించక పోయేసరికి అతని పెద్ద కొడుకు శనివారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.దేవాపూర్ ఎస్ఐ గంగారం వెంటనే స్పందించి సాంకేతిక పరిజ్ఞానంతో గంట సమయంలోనే అతను దేవాపూర్ సల్పల వాగు సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్నాడని గుర్తించి వెంటనే తన సిబ్బందిని తీసుకొని అక్కడికి వెళ్ళాడు.తిరుపతి అటవీ ప్రాంతంలో ఒక చెట్టు కింద ఆపస్మారక స్థితిలో పడి ఉండడం గమనించి వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించారు.ప్రస్తుతం అతను ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నాడు.ఫిర్యాదు అందిన వెంటనే వేగవంతంగా స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఎస్ఐ ని,పోలీస్ స్టేషన్ సిబ్బంది మండల ప్రజలు అభినందించారు.

## యువజన కాంగ్రెస్ మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వారు నిర్వహించిన పోటీలలో సత్తా చాటిన త్రివేణి విద్యార్థులు




ఖమ్మం ,లోకల్ గైడ్"భారతదేశాన్ని జాగృతం చేసిన వందేమాతరం %-% జాతీయ ఐక్యత" అనే అంశం పైన యువజన కాంగ్రెస్ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ తెలంగాణ వారు నెహ్రూ జయంతి మరియు వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో పదోతరగతి చెందిన నిహారిక, హరిచందన, 9వ తరగతి చెందిన బేబీ శ్రీ, పూజ శ్రీ, మరియు ఎనిమిదో తరగతి చెందిన హరిచరణ్, స్పందన విజేతలకు నిర్వహకుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నూతన్ గృహప్రవేశంలో పాల్గొన్న కార్పొరేటర్..హమీద్ పటేల్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కొండాపూర్ డివిజన్ లోని ప్రేమ్‌నగర్ బీ బ్లాక్‌కు చెందిన సీనియర్ నాయకులు, ఆర్‌ఎంపి డాక్టర్ రమేష్ గౌడ్ నూతన గృహప్రవేశ వేడుకలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పాల్గొన్నారు. కొత్త ఇంటిలో అడుగుపెట్టిన రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి, వారి కుటుంబం ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ..ప్రజలతో అనుబంధం, వారి కుటుంబ వేడుకలలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషం అని, ఏమీ అవసరం వచ్చినా ప్రజలకు నేను అందుబాటులో ఉంటాను అని తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, బంధువులు పెద్ద ఎత్తున హాజరై రమేష్ గౌడ్ కుటుంబాన్ని ఆశీర్వదించారు. ప్రాంతంలో సుసంస్కృతమైన వాతావరణం నెలకొనడంలో ప్రజల ఐక్యత, నాయకుల సహకారం ఎంతో కీలకమని పలువురు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కొత్త గృహంలో రమేష్ గౌడ్ కుటుంబం ఆనందంగా, అభివృద్ధితో జీవించాలని అందరూ కోరుకున్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంఎంసిఏ క్రీడాకారుల ఎంపిక..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీకి చెందిన క్రీడాకారులు జోనల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ సభ్యులు అల్లం వెంకటేశ్వర్లు,జాడి శేఖర్ తెలిపారు.అండర్ 19విభాగంలో తోట పున్నం చంద్రు,దుర్గం రోహిత్,గూమాల వినీల్ మహబూబ్ నగర్ లో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు.అదేవిధంగా అండర్ 17విభాగంలో కొలిపాక హర్ష,రామటెంకి ప్రియతమ్ ఎంపికయ్యారని వీరు ఆదిలాబాద్ లో జరిగే ఎస్ జి ఎఫ్ జోనల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.అండర్14విభాగంలో సాన సాగ మోక్షిత్,చింత నిప్పుల భువన్,మాచల విహాన్ లు ఆదిలాబాద్ లో జరిగే జోనల్ పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కోచ్ గౌతమ్,ఎంఎంసిఎ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## పాకిస్థాన్ లో పెను సంచలనం.. అసిమ్ మునీర్ కు ప్రమోషన్.. భారీ చిచ్చు..



పాకిస్థాన్ సైన్యాధిపతి, ఫీల్డ్ మార్షల్ అసీం మునీర్‌కు కొత్త అధికారాలతో పాటు జీవితాంతం అరెస్ట్, ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ ఇచ్చే తీర్మానాన్ని ఆ దేశ పార్లమెంట్ ఆమోదించింది.మునీర్‌కు కమాండర్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్స్ (సీడీఎఫ్) పదవిని అప్పగించింది. 27వ రాజ్యాంగ సవరణకు సంబంధించిన ఈ బిల్లు చట్టంగా రూపుదిద్దుకుంది. దీనివల్ల దేశ అత్యున్నత న్యాయస్థానాల పని విధానాల్లోనూ ముఖ్యమైన మార్పులు వస్తాయి.ఈ మార్పులను కొన్ని వర్గాలు మాత్రమే సమర్థిస్తున్నాయి. పాక్ సైన్యాన్ని సరైన రీతిలో తీర్చిదిద్దుకోవచ్చని, కోర్టుల్లో పేరుకుపోయిన కేసులకు ఉపశమనం లభిస్తుందని అంటున్నాయి.విమర్శల జల్లు.. పాక్ ఇక ఎటువైపు వెళ్తుంది?పాకిస్థాన్ సైన్యం ఆ దేశ రాజకీయాల్లో మొదటి నుంచీ కీలక పాత్ర పోషిస్తోంది. కొన్ని సందర్భాల్లో తిరుగుబాట్లతో అధికారంలోకి వచ్చింది. మరికొన్ని సందర్భాల్లో ప్రభుత్వం వెనుక నుంచి సైన్యం ప్రభావం చూపించింది. గతంలో పర్వేజ్ ముషారఫ్, జియా ఉల్ హక్ వంటి సైనిక నేతలు నేరుగా దేశాన్ని పాలించారు.ఈ రాజ్యాంగ సవరణ ద్వారా సైన్యానికి మళ్లీ అధిక ప్రాధాన్యం దక్కుతుందని చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "పాకిస్థాన్ ఇప్పుడు హైబ్రిడ్ దశను దాటి పోస్ట్ హైబ్రిడ్ దశలోకి వెళ్లిందనడానికి ఇది ఓ బలమైన సూచన" అని వాషింగ్టన్‌లోని విల్సన్ సెంటర్ దక్షిణాసియా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ మైకేల్ క్యూగెల్‌మాన్ అన్నారు.మునీర్ 2022 నవంబర్ నుంచి సైన్యాధిపతిగా ఉన్నారు. ఇప్పుడు నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లనూ పర్యవేక్షిస్తారు. ఆయనకు దక్కిన ఫీల్డ్ మార్షల్ బిరుదు, యూనిఫాం జీవితాంతం కొనసాగుతాయి. మునీర్ పదవీ విరమణ తరువాత కూడా అవసరమైతే ప్రధానమంత్రితో అధ్యక్షుడు చర్చించి ఆయనకు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంటుంది.ఈ పరిణామాలతో సైన్యానికి అధిక శక్తి అప్పగించినట్లు అయిందని విమర్శలు వస్తున్నాయి. "పాక్‌లో పౌరులకు, సైన్యానికి మధ్య సమతుల్యత లేదు" అని విశ్లేషకులు అంటున్నారు. సైన్యాన్ని నియంత్రించాల్సిన సమయంలో దానిని మరింత బలపరిచారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిణామాల మధ్య పాక్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సయ్యద్ మన్సూర్ అలీ షా గురువారం రాజీనామా చేశారు. 27వ కానిస్టిట్యూషనల్ అమెండ్మెంట్ ద్వారా న్యాయవ్యవస్థకు స్వేచ్ఛ లేకుండాపోతుందని ఆరోపించారు.ప్రెసిడెంట్‌కు పంపిన రాజీనామా పత్రంలో జస్టిస్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇది రాజ్యాంగంపై తీవ్రమైన దాడిగా నిలుస్తుంది" అని చెప్పారు. ఇది సుప్రీంకోర్టు ప్రధాన అధికారాలను లాక్కుంటుందని తెలిపారు.రాజ్యాంగ సవరణను వ్యతిరేకిస్తూ జస్టిస్ అథర్ మినల్లా కూడా రాజీనామా చేశారు. మునీర్‌కు సుప్రీం పవర్స్ ఇస్తూ 27వ రాజ్యాంగ సవరణకు రాష్ట్రపతి అసిఫ్ అలీ జర్దారీ ఆమోదం తెలపడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.కొత్త చట్ట సవరణ ప్రకారం రాజ్యాంగ పరమైన అంశాల పరిశీలనకు కొత్త ఫెడరల్ కోర్టు ఏర్పడనుంది. సుప్రీంకోర్టు కేవలం సివిల్, క్రిమినల్ కేసుల వరకే పరిమితం కానుంది.

## యూజర్లకు కేంద్ర గుడ్ న్యూస్- కొత్త రూల్స్




జాతీయ రహదారులపై రాకపోకలు సాగించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. టోల్ ట్యాక్స్ చెల్లింపు నిబంధనల్లో భారీ మార్పులు తీసుకుని వచ్చింది.అర్ధరాత్రి నుండి ఇవి అమలులోకి వచ్చాయి. ఈ కొత్త నియమాలు.. వాహనదారులకు ఎంతగానో అనుకూలంగా ఉంటోన్నాయి. వారిపై భారం పడకుండా కేంద్రం ఈ తాజా మార్పులు చేపట్టింది. టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ జామ్ ను తగ్గించడమే కాకుండా డిజిటల్ చెల్లింపులను కూడా ప్రోత్సహించేలా వీటిని రూపొందించింది.టోల్ గేట్ల వద్ద చెల్లింపులు, ఇతర కార్యకలాపాలు మరింత వేగంగా, పారదర్శకంగా ఉంటాయని జాతీయ రహదారుల సంస్థ వెల్లడించింది. ఈ తాజా నిబంధనలను అనుసరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కూడా టోల్ ప్లాజా వద్ద రెట్టింపు మొత్తాన్ని చెల్లించాల్సి వస్తుంది. అలాగే- టెక్నికల్ గా ఫాస్టాగ్ పని చేయకపోయినా ఎక్కువ మొత్తంలో టోల్ కట్టాల్సి వస్తుంది. ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ 2008 హైవే ఫీజులకు అనుగుణంగా దీన్ని సవరించింది.జాతీయ రహదారులపై టోల్ గేట్ల వద్ద ఏదైనా వాహనం.. ఫాస్టాగ్ లేన్‌లో ప్రవేశించినా, అది స్కాన్ కాకపోయినా లేదా వాహనానికి ఫాస్టాగ్ లేకపోయినా ఇకపై ఒకే విధమైన ఛార్జి వర్తించదు. దీనికి బదులుగా వేర్వేరుగా ఫైన్ కట్టాల్సి ఉంటుంది. చెల్లింపు విధానం ఆధారంగా విభిన్న జరిమానాలు కట్టాల్సి ఉంటుంది.కొత్త నిబంధనల ప్రకారం- ఫాస్టాగ్ పని చేయకపోతే సంబంధిత వాహన డ్రైవర్ నగదు రూపంలో ఆ మొత్తాన్ని చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. నిర్దేశిత టోల్‌కు రెట్టింపు మొత్తాన్ని జరిమానాగా చెల్లించాల్సి వస్తోంది. ఈ పరిస్థితిలో ఆ వెహికల్ డ్రైవర్ యూపీఐ, లేదా ఏదైనా ఇతర డిజిటల్ మాధ్యమం ద్వారా ఆ మొత్తాన్ని కడితే అతని నుండి 1.25 రెట్లు మాత్రమే అధికంగా టోల్ వసూలు అవుతుంది.ఉదాహరణకు- ఫాస్టాగ్ ద్వారా చెల్లించాల్సిన టోల్ మొత్తం 100 రూపాయలు అయితే అది పనిచేయనప్పుడు కట్టాల్సిన టోల్ మొత్తం 200 రూపాయలు ఉండేది. అంటే రెట్టింపు అన్నమాట. ఇప్పుడు ఇదే మొత్తాన్ని యూపీఐ/డిజిటల్ పేమెంట్ ద్వారా 125 చెల్లిస్తే సరిపోతుంది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం, వాహనదారులపై పడే భారాన్ని తగ్గించడానికి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.ఫాస్టాగ్ టెక్నికల్ లేదా గడువు ముగియడం, రీడర్ సమస్యల కారణంగా ఒక్కోసారి స్కాన్ అవ్వదు. గతంలో ఇలాంటప్పుడు వారికి రెట్టింపు టోల్ చెల్లించక తప్పనిసరి పరిస్థితి ఉండేది. కానీ కొత్త నిబంధనల తర్వాత, డిజిటల్ చెల్లింపును ఎంచుకోవడం ద్వారా ఈ భారం నుండి ఉపశమనం లభిస్తుంది.డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం ద్వారా టోల్ ప్లాజాల వద్ద క్యూ తగ్గుతుందని జాతీయ రహదారుల సంస్థ చెబుతోంది. ఇది వాహనాల వేగాన్ని పెంచుతుంది. సమయాన్ని ఆదా చేస్తుంది. మొత్తం వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుంది. నగదు లావాదేవీలు తగ్గడం వల్ల మానవ తప్పిదాలు కూడా తగ్గుముఖం పడతాయి.

## నితీశ్‌తో ముగిసిన భేటి.. చిరాగ్ పాశ్వన్ సంచలన వ్యాఖ్యలు



బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయభేరి మోగించిన సంగతి తెలిసిందే. ఈ గెలుపులో లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వన్ అందరి దృష్టిని ఆకర్షించారు.ఈ ఎన్నికల్లో 29 స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ 19 స్థానాల్లో గెలిచింది. అయితే శనివారం సీఎం నితీశ్ కుమార్ ఇంటికి చిరాగ్ పాశ్వన్ వెళ్లారు. ఆయనతో చర్చలు జరిపిన అనంతరం చిరాగ్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించామని పేర్కొన్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో తన పని అయిపోయిందని అందరూ అనుకున్నారని.. కానీ ఈసారి వచ్చిన విజయం తనకు ఎంతో విలువైనదని తెలిపారు.

### విమాన ప్రమాదంలో భారతీయురాలు మృతి.. రూ.317 కోట్ల పరిహారం

ఎన్డీయే కూటమిలో పార్టీలపై అనేక అసత్యాలు ప్రచారం అయ్యాయని.. కానీ మేమందరం కలిసి ఎన్నికలను ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. గతంలో మాకు ఒక్క ఎమ్మెల్యే లేనప్పటికీ మాకు 29 స్థానాలను కేటాయించారని తెలిపారు. జేడీయూ, ఎల్జేపీపై విభేదాలు సృష్టించాలని ప్రయత్నించారని .. కానీ ఫలితాలు వాటిని తిప్పికొట్టాయని తెలిపారు.

### ఘోర అగ్ని ప్రమాదం.. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సజీవదహనం

అంతేకాదు ఆర్జేడీ పార్టీ తమ క్రమంగా తన బలాన్ని కోల్పోతోందని.. తాజాగా వచ్చిన ఫలితాలే దాన్ని నిరూపించాయని తెలిపారు. జంగిల్రాజ్ను ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. 2015, 2020లో కొన్ని పరిస్థితులు అనుకూలించడం వల్లే వారికి మెరుగైన ఫలితాలు వచ్చినట్లు పేర్కొన్నారు. మరోవైపు సీఎం బాధ్యతలకు ఎవరికి అప్పగిస్తారనే దానిపై ఆసక్తి నెలకొంది.

## బిఎంసి ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తాం : కాంగ్రెస్



ముంబయి : బృహన్ ముంబయి మునిసిపల్ కార్పోరేషన్(బిఎంసి) ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగనున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ)లో తలెత్తనున్న ఒత్తిడి నేపథ్యంలో.. రానున్న బిఎంసి ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేయడానికి పార్టీ సిద్ధమవుతోందని కాంగ్రెస్ నేత వర్షగైక్వాడ్ ప్రకటించారు. శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆమె ఈ ప్రకటన చేశారు. కాంగ్రెస్ కార్పోరేటర్ల ఎన్నికను తామే నిర్ధారించుకోవాలని, మొత్తం 227 స్థానాలకు సిద్ధం కావాలని పార్టీ కార్యకర్తలకు తెలిపారు. బిఎంసిలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని పార్టీ కార్యకర్తలు బలంగా నిర్ణయించుకోవాలని పిలుపునిచ్చారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రమేష్ చెన్నితల, మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ సహా సీనియర్ నేతల సమక్షంలో ఆమె ఈ ప్రకటన చేశారు. శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్‌ధాకరే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) నేత రాజ్‌ధాకరేలు బిఎంసి ఎన్నికల్లో కలిసి పోటీ చేసే అవకాశం ఉన్నందున కాంగ్రెస్ ఈనిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఉత్తర భారత్ నుండి వచ్చిన వలసదారులపై రాజ్‌ధాకరే దూకుడుగా వ్యవహరిస్తుండటంతో.. కాంగ్రెస్‌లోని ఒక వర్గం ఎంవిఎలో చేరేందుకు అయిష్టత వ్యక్తం చేస్తోంది. బిఎంసికి వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

## బీహార్ ఎన్నికల్లో 128 స్థానాల్లో రిగ్గింగ్ : కాంగ్రెస్



న్యూఢిల్లీ : బీహార్ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి 202 స్థానాల్లో గెలిచింది. అయితే ఎన్‌డిఎ ఇంత అఖండ విజయం సాధించడానికి కారణం 128 స్థానాల్లో రిగ్గింగ్ జరగడం వల్లేనని కేరళ కాంగ్రెస్ ఆరోపించింది. ఈ నియోజకవర్గాల్లోనే ఎస్ఐఆర్ ప్రక్రియ సమయంలో ఇసి ఓటర్లను తొలగించింది. ఈ నియోజకవర్గాల్లోనే ఓటింగ్‌లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పూర్తి విశ్లేషణతోనే ఈ ఆరోపణలు చేసినట్లు స్పష్టం చేసింది. ఓటర్ల తొలగింపు డేటా, ప్రతి నియోజకవర్గంలోని విక్టరీ మార్జిన్‌తో పోల్చిన తర్వాతే కాంగ్రెస్ ఆరోపణలు చేసింది. ఈమేరకు కేరళ కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్టు చసింది. కాగా, బీహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది. ఎన్‌డిఎ గెలిచిన 202 స్థానాల్లో 128 స్థానాలు ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓట్ల తొలగింపు వల్లే గెలిచాయి. సుప్రీంకోర్టు ఆదేశించిన విధంగా భారత ఎన్నికల సంఘం ప్రచురించిన ఓటర్ల తొలగింపు డేటాను మేము విశ్లేషించాము. ప్రతి నియోజకవర్గంలోని విక్టరీ మార్జిన్ (గెలుపుకు దగ్గరగా)తో పోల్చాము. అక్కడ జీవించి ఉన్న ఓటర్లను ఎస్ఐఆర్ కింత ఏకపక్షంగా తొలగించారు. ఇది స్పష్టంగా ఉంది అని కేరళ కాంగ్రెస్ ఎక్స్ పోస్టులో పేర్కొంది. ఎన్నికల సంఘం విడుదల చేసిన డేటాలో ఒక్క అక్రమ వలసదారుడు కూడా కనిపించలేదు. బీహార్‌లో ఎన్‌డిఎ పాలనలో బాధలుపడుతున్న పేదలు, అంతకంటే దుర్భర దారిద్ర్యంలో ఉన్న ఓటర్లను తొలగించడానికే ఎస్ఐఆర్ పేరుతో మొత్తం ప్రక్షాళన జరిగినట్లు కాంగ్రెస్ పేర్కొంది. ఎస్ఐఆర్ డేటాలో బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్‌ల నుండి వచ్చిన అక్రమ వలసల్ని గుర్తించి తొలగించాల్సి ఉంది. కానీ ఎన్నికల సంఘం విడుదల చేసిన మొత్తం డేటాసెట్‌లో ఆయా దేశాల నుంచి వచ్చిన ఒక్క అక్రమ వలసదారుడి పేరు కూడా లేదు. ఎన్‌డిఎ పాలనలో పేదల్ని ఓటర్ల లిస్టు నుంచి తొలగించారు. ఇక మిగిలిన వారిని ఎన్నికల్లో ఓటు వేయకుండా నిరోధించారు. రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లోనూ మేనేజ్ చేస్తూ ఓటింగ్ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ పదే పదే ప్రజాస్వామ్యం భారతదేశానికి తల్లి అని అంటుంటారు. ఇదేనా ప్రజాస్వామ్యానికి తల్లి అంటే అర్థం. ఇప్పుడు గనుక మనం బిజెపి యొక్క ఈ గేమ్ ప్లాన్ అంతరార్థం తెలుసుకోకపోతే బిజెపి సైలెంట్‌గా మనలో ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితా నుండి తొలగిస్తుంది. మన స్థానంలో డమ్మీ బ్రెజిలియనన్లను చేర్చుతుంది. వారి తరపున ఓట్లు వేస్తూ.. ప్రతి ఎన్నికల్లో ఎప్పటికీ గెలుస్తూనే ఉంటుంది అని కాంగ్రెస్ తెలిపింది.

## ఎన్నికల కమిషన్ ప్రతిష్ట దిగజారింది : స్టాలిన్



చెన్నై : భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) ప్రతిష్ట దిగజారిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యాఖ్యానించారు. బీహార్ ఎన్నికల ఫలితంపై ఆయన శనివారం ఎక్స్‌లో స్పందించారు. ఈ ఫలితం ఇసిఐ దుష్ప్రవర్తన మరియు నిర్లక్ష్యపు చర్యలను కప్పిపుచ్చలేదని అన్నారు. "ఇసిఐ ఖ్యాతి దిగజారింది. ఈ దేశ పౌరులు సమర్థవంతమైన మరియు మరింత నిష్పాక్షికమైన ఇసిఐకి అర్హులు. ఓటమిపాలైన వారిలో కూడా విశ్వాసాన్ని నింపేలా ఇసిఐ ఉండాలి " అని పేర్కొన్నారు. నితీష్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు. ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్ మరియు ఇతర కూటమి నేతలు అవిశ్రాంతంగా ప్రచారం నిర్వహించారని ప్రశంసించారు. ఈ ఫలితంతో ఇండియా కూటమి ఎంతో నేర్చుకోవాలన్నారు. సంక్షేమాలు, సామాజిక, సైద్ధాంతిక సంకీర్ణాలు, స్థిరమైన ప్రచారంపై ఎన్నికల ఫలితాలు ఆధారపడి ఉంటాయన్నారు. ఇండియా కూటమిలో అనుభవజ్ఞులైన రాజకీయ నాయకులు ఉన్నారన్నారు. భవిష్యత్తులో వచ్చే కొత్త రాజకీయ సవాళ్లను పరిష్కరించేందుకు వ్యూహాత్మక ప్రణాళిక వేయగలరన్నారు.

## వినియోగదారుల ఒత్తిడికి తలొగ్గిన ట్రంప్



వాషింగ్టన్ : అధికధరలపై వినియోగదారుల ఒత్తిడికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తలొగ్గారు. ఆవుమాంసం, కాఫీ, ఉష్ణమండలాల్లో పెరిగే పండ్లు సహా విస్తృత శ్రేణి వస్తువులపై సుంకాలను తొలగించే కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం ఆయన సంతకం చేశారు. ఆవుమాంసం ప్రధాన ఎగుమతిదారైన బ్రెజిల్‌పై భారీ సుంకాలు విధించడంతో ఆవుమాంసం ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. దీంతో దాని ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని తాను భావిస్తున్నానని ట్రంప్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. టీ, పండ్లరసం, కోకో, సుగంధ ద్రవ్యాలు, అరటిపండ్లు, నారింజ, టమోటాలు మరియు కొన్ని ఎరువులపై కూడా సుంకాలను తొలగించారు. ఈక్వెడార్, గ్వాటెమాల, ఎల్‌సాల్వడార్, అర్జెంటీనా దేశాల్లో ఉత్పత్తి అయ్యే వ్యవసాయ ఉత్తత్తులపై దిగుమతి సుంకాలను తగ్గించడానికి రూపొందించిన ఒప్పందాలను ఇటీవల అమెరికా కుదుర్చుకున్నట్లు ప్రకటించిన తర్వాత ట్రంప్ ఈ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ట్రంప్ పలు దేశాలపై భారీగా సుంకాలను విధించారు. దీంతో పలువస్తువుల ధరలు తీవ్రంగా పెరిగాయి. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఆఫ్- ఇయర్ ఎన్నికల్లో ఓటర్లు ఆర్థిక సంక్షోభాన్ని ప్రధాన సమస్యగా లేవనెత్తిన సంగతి తెలిసిందే. వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమోక్రాట్‌లు విజయం సాధించారు. దీంతో ట్రంప్ యంత్రాంగం సుంకాల తగ్గింపు చర్యను చేపట్టింది.

# మొగలి పూలు.. రైతుకు సిరులు!

తీరంలోనే కాదు.. అంతర పంటగానూ సాగుకు అనుకూలం

ఒకసారి నాటితే 35 ఏళ్ల వరకు నిర్విరామంగా పంట

మొగలి పూల నుంచి నూనె, అత్తరు, ఆకుల నుంచి నీరు ఉత్పత్తి

ఆకులు, తీగలు, కాండం నుంచి కూడా ఉప ఉత్పత్తుల తయారీ

లీటర్ నూనె ధర సగటున రూ.11 లక్షల పైమాటే

ప్రపంచంలోనే నెం.1 స్థానంలో ఒడిశాలోని బరంపురం

ఏపీలోనూ ఉద్దానం ప్రాంతంలో సాగు చేస్తున్న రైతులు

మొగలి సాగుపై సుగంధ ద్రవ్యాల బోర్డు అధ్యయనం

అమరావతి: సుగంధ పరిమళాలు వెదజల్లే మొగలి పూలు అన్నదాతలకు సిరులు కురిపిస్తున్నాయి. పెద్దగా పెట్టుబడి అవసరం లేని ఈ పూల సాగుపై ఇప్పుడిప్పుడే రైతులు దృష్టి సారిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక విస్తీర్ణంలో మొగలి పొదలున్న ఒడిశాలో అధ్యయనం చేసిన ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు సువిశాలమైన సముద్ర తీర ప్రాంతమున్న ఆంధ్రప్రదేశ్ ఈ మొగలి పూలసాగుకు అత్యంత అనుకూలమైన ప్రాంతంగా గుర్తించింది.

తీరంలోనే కాదు.. అంతర పంటగానూ సాగు చేసే దిశగా రైతులను చైతన్యపరచడానికి అడుగులు వేస్తోంది. మొగలి పూల నుంచి నూనె, అత్తరు, ఆకులు, రెమ్మల నుంచి నీరు, ఆకులు, రెమ్మలు, స్టెమ్‌లను వివిధ రకాల హ్యాండీక్రాఫ్ట్స్‌ను తయారు చేస్తున్నారు. గతేడాది మొగలి పూల నూనె లీటరు రూ.21 లక్షలకు పైగా పలికిందంటే దీని డిమాండ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

### ఇదీ సాగు విధానం..

ప్రపంచంలో మరే ఇతర వృక్ష జాతికి లేని విశిష్టత ఈ మొగలి పొదల సొంతం. మగ చెట్లు పూలు పూస్తే ఆడ చెట్లు కాయలు కాస్తాయి. ఒకసారి నాటితే 35 ఏళ్ల వరకు బతుకుతాయి. 25-30 ఏళ్ల వరకు పంటనిస్తాయి. ఒండ్రు మట్టి, ఇసుక, ఎర్రమట్టి నేలలు వీటి సాగుకు అనుకూలం. దుక్కిదున్ని 2 అడుగుల దూరంలో ఎకరాకు మట్టి స్వభావాన్ని బట్టి 150-280 మొక్కలు నాటుకోవచ్చు. లైన్ల మధ్య 8-10 అడుగులు దూరం ఉండాలి. వీటి సాగులో ఎరువులు, పురుగు మందుల అవసరం ఉండదు. ప్రారంభంలో కొద్దిగా నీళ్లుంటే చాలు. ఎకరాకు రూ.లక్ష వరకు మొదట్లో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఏటా రూ.10 వేల నుంచి రూ. 20 వేల వ్యయం చేస్తే చాలు. అయితే ఇప్పటి వరకు వీటికి ప్రత్యేకంగా నర్సరీలంటూ ఎక్కడా లేవు. ఇప్పటికే సాగులోని మొక్కల స్టమ్‌లను తీసుకొచ్చి చెరకుగడల మాదిరిగా నాటితే వాటంతటవే పెరుగుతాయి. వరి పొలాలు, కాలువ గట్ల వెంబడి, ఇళ్లకు, పశువుల కొట్టాలకు



కంచెలా, రోడ్ల కిరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్‌గానూ నాటుకోవచ్చు. కొబ్బరి, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటల్లోనూ అంతర పంటగా సాగు చేసుకోవచ్చు. క్యాజరీనా, యూకలిప్టస్, జీడి మామిడి, తాటిగచ్చక వంటి వాటికి దీటుగా తీరంలో సముద్ర కోతను సమర్థంగా ఎదుర్కోవడమే కాకుండా, పొలాలకు రక్షణగా కంచెగా, మడ అడవుల్లా, తుపానులు, ఈదురు గాలుల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్ట తీవ్రతను తగ్గించేందుకు ఇవి దోహదపడతాయి.

### ఎకరాకు 11వేల పూల ఉత్పత్తి

జూన్ నుంచి ఆగస్టులోపు మొగలి నాటుకునేందుకు అనుకూలం. ఈ పంటకు తేమ శాతం అధికంగా ఉండాలి. నాటిన మూడేళ్ల తర్వాత ఏటా 3 సీజన్‌లలో పంట (పూలు) చేతికొస్తుంది. జూన్ నుంచి అక్టోబర్ వరకు, డిసెంబర్ నుంచి జనవరి వరకు, మార్చి నుంచి ఏప్రిల్ వరకు ఇలా మూడు సీజన్‌లలో పూలు పూస్తాయి. మూడో ఏట నుంచి చెట్టుకు 15-20 పూలు (ఎకరాకు 5,600)పూస్తాయి. అదే ఐదేళ్లు దాటితే 35-50 పూలు (ఎకరాకు 11,200) పూస్తాయి. ఒక్కో చెట్టు ఏడాదిలో 800-1000 వరకు పూలు పూస్తుంది. వర్షాకాలంలో పూల దిగుబడి ఎక్కువగా ఉంటుంది. తీరానికి 3 కి.మీ. వరకు సాగైన పంట నుంచి నెం.1 క్వాలిటీ పూల దిగుబడి వస్తుంది. ఉదయం 5-6 గంటల్లోపు పూచే పూలను ఫస్ట్ క్వాలిటీ పూలుగా, 6-10 గంటల మధ్య పూచే పూలను సెకండ్ క్వాలిటీగా, 10-11గంటల మధ్య థర్డ్ క్వాలిటీ పూలుగా పరిగణిస్తారు. మొగ్గ దశలోనే వీటిని కట్ చేయాల్సి ఉంటుంది. ఫస్ట్ క్వాలిటీ పూలకు ఒక్కొక్క దానికి రూ.35-45, రెండో రకానికి రూ.20-25, మూడో రకం పూలకు రూ.10-15 ధర లభిస్తుంది. పండుగ సీజన్లలో థర్డ్ క్వాలిటీ పూలు సైతం మార్కెట్‌లో రూ.40 వరకు ధర పలుకుతాయి. తీరానికి 3 కి.మీ.వరకు నాటిన మొక్కల ద్వారా వచ్చే ఫస్ట్ క్వాలిటీ పూలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. గరిష్టంగా ఎకరా పూల ద్వారా 2.75 కిలోల వరకు నూనె ఉత్పత్తి అవుతుంది. సగటున కిలో రూ.9.25 లక్షలు పలుకుతుండగా, మొగలి పూల ద్వారా తయారయ్యే అత్తరు లీటరు రూ.40-80వేలు, మొగలి జలం లీటర్ రూ.5-20వేల వరకు పలుకుతోంది. నూనెను ఫుడ్ బేవరేజస్‌లో విరివిగా వినియోగిస్తారు. అదే మొగలి జలాలను సెంటెడ్ వాటర్ తయారీలో ఉపయోగిస్తారు. రైతుల నుంచి ఫ్యాక్టరీలు నేరుగా పూలను కొనుగోలు చేస్తాయి.

### ఒడిశాలో కుటీర పరిశ్రమగా అభివృద్ధి

మొగలి సాగుకు ప్రపంచంలోనే ఒడిశాలోని గంజాం జిల్లా బరంపురం పరిసర ప్రాంతాలు కేంద్రంగా ఉన్నాయి. ఇక్కడ దాదాపు 20 వేల ఎకరాల్లో మొగలి సాగవుతోంది. ఈ ప్రాంతంలో 400కు పైగా పరిశ్రమలున్నాయి. 12 వేల మందికిపైగా ఈ పంటపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడి ఈ పూలు సాగు చేసే రైతులే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా నూనె, అత్తరు, నీరు వంటి ఉప ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేస్తూ రూ.లక్షలు ఆర్జిస్తున్నారు. ఇదే తరహాలోఉత్తరప్రదేశ్‌లోని కనోజ్‌లో ప్రత్యేకంగా సాగు చేస్తున్నారు. ఏపీలో ఉద్దానం, సోంపేట, ఇచ్చాపురం, కవిటితో పాటు ప్రకాశం, చీరాల, బాపట్ల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ పంట సహజ సిద్ధంగా సాగవుతోంది. ఒడిశా స్ఫూర్తితో శ్రీకాకుళం జిల్లాలో 400 ఎకరాలు వరకు రైతులు మొగలి సాగు చేస్తున్నారు.

### ఆదాయం వచ్చే పంటగా అభివృద్ధి చేస్తున్నాం

మొగలి పొదల సాగు రైతులకు ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటగా అభివృద్ధి చేస్తున్నాం. ఇందుకోసం లోతైన అధ్యయనం సాగుతోంది. మొగలి పొదలు పెంచే రైతులకు అవసరమైన శిక్షణ, సలహాలు, సూచనలు బోర్డు ద్వారా అందజేస్తాం. స్వల్ప వ్యవధిలో ఏపుగా పెరిగే మొక్కల కోసం ఒడిశా నుంచి నాణ్యమైన మొగలి అంట్లు అందుబాటులోకి తీసుకొస్తాం. పంట భూముల రక్షణకు ఏర్పాటు చేసుకునే మొగలి చెట్లు పెట్టుబడిలేని ఆదాయ వనరుగా ఉపయోగపడతాయి. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో మొగలి హెర్బల్ గార్డెన్స్ పెంపకాన్ని బోర్డు ద్వారా ప్రోత్సహిస్తాం.

# విపక్ష కూటమికి బి'హారర్'

అయిదేళ్ల క్రితం బిహార్‌లో అంతంతమాత్రంగా గెలిచి అధికారంలోకొచ్చిన ఎన్డీయే కూటమి ఈసారి అపూర్వ విజయాన్ని సొంతం చేసుకుంటున్న దాఖలా కనబడుతోంది. శుక్రవారం ఉదయం ఈవీఎంలు తెరిచినప్పటినుంచి ఆ కూటమి అప్రతిహతంగా పురోగమించటం తప్ప వెనుకంజ లేదు. దాని ధాటికి దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ విపక్షాల కంచుకోటలనుకున్నవి కుప్పకూలుతున్నాయి. అంగప్రదేశ్, భోజ్‌పూర్, మగద్, మిథిలాంచల్, సీమాంచల్, తిరుత్ తదితర ప్రాంతాలన్నిటా ఎన్డీయే కూటమి విపక్షాలకు అందనంత దూరంలో ఉందంటే... విపక్ష మహాగఠ్‌బంధన్ (ఎంజీబీ)కి సారథ్యం వహించిన ఆర్జేడీ అధినేత తేజస్వీ యాదవే తన స్థానాన్ని నిలుపుకోవటానికి యాతన పడ్డారంటే ఇక ఇతరుల గురించి చెప్పేదేముంది? గత ఎన్నికల్లో ఏకైక అతి పెద్ద పార్టీగా అవతరించిన ఆర్జేడీ ఇప్పుడు కనుమరుగయ్యే స్థితికి చేరువైంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మధ్యలో కొన్నాళ్లు కూటమికి దూరమై... వెనక్కొచ్చినా ఎన్డీయేపై దాని ప్రభావం లేకపోవటం గమనించదగ్గది. 243 స్థానాలున్న అసెంబ్లీలో దాదాపు 200 స్థానాలకు ఎగబాకే దిశగా అది దూసుకెళ్తుండగా కనీసం 40 అయినా వస్తాయా అనే సందిగ్ధంలో ఎంజీబీ పడింది. తన ప్రాభవం గతించి దశాబ్దాలవుతుండగా ఎన్నికలొచ్చి నప్పుడల్లా 'తగుదునమ్మా...' అంటూ అధిక స్థానాల కోసం పట్టుబట్టే కాంగ్రెస్ షరా మామూలుగా 61 తీసుకుని బొక్కబోర్లా పడింది. కూటమికి తాను పెద్ద గుదిబండనని రుజువు చేసుకుంది. గతంలో 70 సీట్లు తీసుకుని కేవలం 19 గెల్చుకున్న కాంగ్రెస్... ఇప్పుడు కేవలం 6తో సరిపెట్టుకునేలా కనబడుతోంది. సీమాంచల్‌లో ఎంఐఎం గతంలో గెల్చుకున్న అయిదు స్థానాలూ నిలుపుకోవటమేకాక రీ కౌంటింగ్ సాగుతున్న ఆరో స్థానంలోనూ నువ్వానేనా అన్నట్టుంది. వామపక్షాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే(సర్) పేరిట ఎన్నికల సంఘం(ఈసీ) ఆదరాబాదరాగా మొదలెట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై విపక్షాలు ఎంత హడావుడి చేసినా, సుప్రీంకోర్టుకెక్కినా... కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఓట్ చోరీ ప్రచారం చేసినా ఓటర్లు దాన్ని పెద్దగా పట్టించుకోలేదని ఫలితాల సరళి చెబుతోంది. అంతేకాదు... కుటుంబాని కొక సర్కారీ ఉద్యోగమిస్తామని ఆర్జేడీ చేసిన వాగ్దానం ఎన్డీయే నగదు బదిలీ ముందు వెలవెలబోయింది. 75 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చే మహిళా రోజ్‌గార్ యోజన ద్వారా యేటా రూ. 10,000




ఇస్తామని చెప్పటమే కాక సెప్టెంబర్ 26న తొలి వాయిదాను అందించటం జనానికి నచ్చింది. బాగా వెనకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వికాస్‌శీల్ ఇన్‌సాన్ పార్టీ వంటి చిన్న పార్టీలను కలుపుకొన్నా 2020 నాటి తన 37.23 శాతం ఓట్లనూ పెంచుకోవటంలో ఎంజీబీ విఫలమైంది. అదే సమయంలో ఎన్డీయే గతం కన్నా పది శాతం మేర పెంచుకుంది. గతం కన్నా మహిళలు ఎన్డీయే వైపు మొగ్గటం,గతంలో అలిగి విడిగా పోటీచేసిన ఎల్‌జేపీ తిరిగి వెనక్కురావటం బాగా కలిసొచ్చింది. పెద్దమాటలు చెబుతూ వచ్చిన ప్రశాంత్ కిశోర్ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లలో చీలిక తీసుకొచ్చి విపక్షాలను దెబ్బతీశారు. ఆధిపత్య కులాల్లో ఓటు బ్యాంకును నిలుపుకొంటూనే బాగా వెనకబడిన ఎంబీసీ కులాలు, మహాదళిత్‌ల ఆదరణ పొందటం ఎన్డీయేకు లాభించింది. ఆ వర్గాలకు ప్రాతి నిధ్యం వహిస్తున్న పార్టీలకు తగినన్ని సీట్లివ్వటమే ఇందుకు కారణం. దీని ముందు ఆర్జేడీ ముస్లిం-యాదవ్ కలయిక పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. 87 స్థానాల్లో దాదాపు 20 శాతం మించి ముస్లిం ఓట్లున్నా అందుకు దీటుగా సీట్లు కేటాయించటంలో ఆర్జేడీ విఫలమైంది. కొద్దోగొప్పో సీమాంచల్‌లో ఇచ్చినా ముస్లింలు 'గెలిచే సత్తా' ఉన్న అభ్య ర్థుల వైపే మొగ్గారు. ఈ ఎన్నికల్లో ఈసీ వ్యవహార శైలి కూడా అధికార పక్షానికి కొంతమేర లాభించింది. 2024లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో అయిదేళ్లుగా ఉన్న పథకాలను సైతం ఎన్నికల ముందు నిలిపేసిన ఈసీ... పెద్ద మనసు చేసుకుని బిహార్‌లో సరికొత్త మహిళా రోజ్‌గార్ యోజన జోలికి పోలేదు. ఎన్డీయే నెగ్గితే మళ్లీ నితీశ్ సీఎం అవుతారా లేదా అన్న సంశయం మొదట్లో ఉన్నా, ఫలితాల సరళి చూస్తే ఆ విషయంలో బీజేపీ పట్టుబట్టక పోవచ్చు. ఏదేమైనా ఇది ప్రధాని నరేంద్ర మోదీ, 'సుశాసన్ బాబు' నితీశ్ కుమార్ కలిసి సాధించిన ఘన విజయం.

# బీమా రంగంపై కార్పొరేట్ పడగ

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్.ఐ.సి) ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యున్నత పది బీమా కంపెనీలలో మూడవ స్థానంలో ఉంది. భారతదేశంలోని 23 ఇన్సూరెన్స్ కంపెనీల పోటీ మధ్య నంబర్ వన్‌గా కొనసాగుతున్నది. దీనికి ప్రధాన కారణం కంపెనీకి రాయబారులుగా పనిచేస్తున్న 14 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు. వారు తమ పాలసీ అమ్మకాలు, సేవల ద్వారా పాలసీదారుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకున్నారు. దీనివల్లనే ఎల్ఐసి ఈ స్థాయికి ఎదిగింది. కేంద్ర ప్రభుత్వ పంచవర్ష ప్రణాళికల నుండి దేశంలోని అభివృద్ధి పనులు, భారీ నిర్మాణాలు, రాష్ట్ర ప్రభుత్వ-స్థానిక సంస్థలు చేపట్టే ప్రజాప్రయోజన ప్రాజెక్టుల కోసం సుమారు రూ.39 లక్షల కోట్ల స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను ప్రజల సంక్షేమం కోసం ఎల్ఐసి అందించింది. ప్రస్తుతం ఎల్ఐసి లైఫ్ ఫండ్ రూ.47.84 లక్షల కోట్లు. వివిధ సంస్థలలో ఎల్ఐసి పెట్టుబడుల విలువ రూ.54.52 లక్షల కోట్లు. అదేవిధంగా 2025 మార్చి నాటికి రూ.57 లక్షల కోట్ల ఆస్తులను ఎల్ఐసి కలిగి ఉన్నది. గత 68 సంవత్సరాలుగా దేశ ప్రజల సహకారంతో ఈ భారీ మొత్తాన్ని సేకరించగలిగింది. నూతన ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ బీమా సంస్థలను అస్థిరపరచి, ఇన్సూరెన్స్ మార్కెట్‌ను ప్రైవేటు కంపెనీలకు అప్పగించే కార్యక్రమం జరుగుతున్నది. ప్రజా ప్రయోజనాల కోసం అని చెప్పి 1994లో ఆర్.యన్.మల్హోత్రా కమిటీని, 2009లో డి.స్వరూప్ కమిటీని నియమించారు. ఈ రెండు కమిటీలు కూడా పాలసీదారులు, ఏజెంట్లు, ఎల్ఐసి సంస్థకు నష్టం కలిగించే అనేక సిఫార్సులు చేసి పరోక్షంగా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు తోడ్పడే పని చేశాయి. యుపిఎ-1, యుపిఎ-2 ప్రభుత్వాల సమయంలో వామపక్ష పార్లమెంటు సభ్యుల సహకారంతో వీటిని అమలు కాకుండా ఎల్ఐసి ఎఐఐ మిగతా యూనియన్లను కలుపుకుని పోరాటం చేసి నిలుపుదల చేయించగలిగింది. కానీ 2014లో మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సిఫార్సులను వేగంగా అమలు చేశారు. ఫలితంగా ఇన్సూరెన్స్ మార్కెట్లో ప్రయివేటు కంపెనీలో ఆధిపత్యం క్రమేణా పెరుగుతున్నది. ఈ రెండు కమిటీల సిఫార్సుల మేరకు అమలు చేసిన విధానాల వల్ల 2022లో ఐపీఓ ద్వారా 3.5 శాతం ఎల్ఐసి షేర్లను విక్రయించి రూ.20,557 కోట్లు




కేంద్ర ప్రభుత్వం పొందింది. అంతేగాక ఈ సంవత్సరం పది శాతం షేర్లను, 2030 నాటికి 25 శాతం షేర్లను విక్రయించే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. దీనివల్ల ఎల్ఐసికి రావాల్సిన ఆరు లక్షల కోట్ల ప్రీమియాన్ని ఇప్పటి వరకు కోల్పోయింది. భవిష్యత్తులో ఇది మరింత పెరిగే ప్రమాదం ఉంది. అదేవిధంగా గతంలో ప్రభుత్వ పథకాలలో పెట్టుబడి పెట్టి తద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రజలకు చెల్లించే అవకాశం ఇప్పుడు లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని ఐ.ఆర్.డి.ఎ.ఐ సూచనల మేరకు 2024 అక్టోబర్ నుండి ఇన్సూరెన్స్ పాలసీలలో అనేక కొత్త మార్పులు వచ్చాయి. ఒకవైపు పాలసీ సులభంగా రద్దు చేసుకునే అవకాశం పాలసీదారుడికి ఇచ్చి, మరోవైపు పాలసీ రద్దయితే ఆ పాలసీపై ఏజెంట్ ఆపాటికే పొందిన కమిషన్‌ను తిరిగి వెనక్కి తీసుకుంటామని చెప్పడం ప్రభుత్వం అసలు ఉద్దేశాన్ని స్పష్టం చేస్తుంది. పాలసీదారులకు ప్రీమియం రేటు పెంచడంతోపాటు పాలసీ లోన్లపై 8 శాతం నుండి 10 శాతం వడ్డీని వసూలు చేస్తుంది. మరోవైపు ఏజెంట్లకు కొత్త సౌక ర్యాలు కల్పించకపోగా ఉన్న వాటిని తొలగించే ప్రయత్నం చేస్తుంది. వీటితోపాటు ఆన్‌లైన్లో పాలసీలు విక్రయించడం, హెల్త్ ఇన్సూరెన్స్‌లో ఉన్నట్లుగా పాలసీ పోర్టబిలిటీ జీవిత బీమాలో కూడా ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఇది ఎల్ఐసి సంస్థకు పెద్ద ఎదురు దెబ్బ. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు పెద్ద వరంగా మారుతుంది. ఈ విధానాల వల్ల ఎల్ఐసి సంస్థకు, పాలసీదారులకు, ఎల్ఐసి ఏజెంట్లకు అందరికీ నష్టమని ప్రభుత్వానికి తెలిసే వాటిని ప్రోత్సహిస్తున్నది. కాబట్టి ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలంటే గతం కంటే మరింత ఎక్కువ సంఘటితంగా పోరాడాలి. ఈ పోరాటంలో ఉద్యోగులను, పాలసీదారులను, భావ సారూప్యం కలిగిన వ్యక్తులను, సంస్థలను కలుపుకొని ఐక్య ఉద్యమాలను నిర్వహించాలి.

లోకల్ గైడ్ తెలంగాణ

ఆదివారం - 16 - నవంబర్ - 2025

# ఒక్కసారి చార్జింగ్ చేస్తే 172 కిలోమీటర్ల మేర మైలేజ్.. సరికొత్త ఎలక్ట్రిక్ బైక్‌ను లాంచ్ చేసిన మ్యాటర్ మోటార్ వర్క్స్..

ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. దేశంలో రోజు రోజుకీ పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి ఆకాశాన్నంటుతుండడంతో ప్రజలు విద్యుత్ వాహనాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ముఖ్యంగా రోజువారి ప్రయాణం కోసం చాలా మంది ఎలక్ట్రిక్ టూవీలర్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ రంగంలో అనేక మోటార్ సైకల్స్, స్కూటర్లు వచ్చేశాయి. ఇదే కోవలో తాజాగా మ్యాటర్ మోటార్ వర్క్స్ అనే కంపెనీ కూడా ఓ నూతన మోటార్ సైకిల్‌ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. ఏరా 5000 ప్లస్ పేరిట ఈ మోటార్ సైకిల్‌ను చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో లాంచ్ చేశారు. ఈ మోటార్ సైకిల్‌లో పలు అద్భుతమైన ఫీచర్లను అందిస్తున్నారు.




## 172 కిలోమీటర్ల మైలేజ్..

మ్యాటర్ మోటార్ వర్క్స్‌కు చెందిన ఏరా 5000 ప్లస్ మోటార్ సైకిల్‌ను భారతీయ రోడ్లకు అనుగుణంగా రూపొందించారు. ఇందులో హైపర్ షిఫ్ట్ టెక్నాలజీ ఆధారంగా నడిచే 4 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్‌ను ఏర్పాటు చేశారు. దీని వల్ల వాహనాన్ని చాలా స్మూత్‌గా నడిపే అవకాశం ఉంటుంది. ఈ మోటార్



సైకిల్‌లో 3 రకాల రైడ్ మోడ్స్‌ను అందిస్తున్నారు. 5 కిలో వాట్ అవర్ బ్యాటరీ ప్యాక్‌ను ఇచ్చారు. ఈ బ్యాటరీని ఒక్కసారి ఫుల్ చార్జింగ్ చేస్తే ఏకంగా 172 కిలోమీటర్ల వరకు మైలేజ్‌ను అందిస్తుందని కంపెనీ చెబుతోంది. ఈ మోటార్ సైకిల్‌కు ఐపీ 67 డస్ట్ అండ్ వాటర్ ప్రొటెక్షన్‌ను సైతం అందిస్తున్నారు. ఈ బైక్‌కు 7 ఇంచుల స్మార్ట్ టచ్ స్క్రీన్ డ్యాష్‌బోర్డ్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో బైక్‌కు చెందిన నావిగేషన్ ఫీచర్‌తోపాటు మ్యూజిక్, రైడ్ డేటా వంటి సదుపాయాలను యాక్సెస్ చేయవచ్చు. అలాగే ఓటీఏ ద్వారా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్‌ను సైతం పొందవచ్చు.

## కిలోమీటర్ కు 25 పైసల ఖర్చు..

ఈ బైక్‌కు స్మార్ట్ చార్జింగ్ ఫీచర్‌ను అందిస్తున్నారు. దీనికి ఆన్ బోర్డ్ చార్జర్ లభిస్తుంది. 1 లక్షకు పైగా చార్జింగ్ పాయింట్లను యాక్సెస్ చేయవచ్చు. 2.8 సెకన్ల వ్యవధిలో సుమారుగా గంటకు 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైక్‌కు డ్యుయల్ డిస్క్ బ్రేక్‌లను ఇచ్చారు. వీటికి ఏబీఎస్ సదుపాయం కూడా ఉంది. డ్యుయల్ సస్పెన్షన్‌ను ఇచ్చారు. అలాగే పార్కింగ్ అసిస్టెంట్ సదుపాయం కూడా ఉంది. ఈ బైక్‌కు గాను మ్యాటర్ వర్క్స్ మొబైల్ యాప్‌ను అందిస్తున్నారు. దీని సహాయంతో బైక్‌ను లైవ్‌లో ట్రాక్ చేయవచ్చు. అలాగే రిమోట్ లాక్, అన్‌లాక్ సదుపాయం కూడా ఉంది. రైడ్ హిస్టరీని యాప్ లో యాక్సెస్ చేయవచ్చు. ఈ బైక్‌కు స్మార్ట్ కీ సదుపాయం ఉంది. అందువల్ల బైక్‌ను కీ లేకుండానే స్టార్ట్ చేయవచ్చు. ఈ బైక్‌ను నిర్వహించడం కూడా చాలా తేలికే. ఒక కిలోమీటర్‌కు సుమారుగా 25 పైసల ఖర్చు వస్తుందని కంపెనీ చెబుతోంది. దీని వల్ల 3 ఏళ్లలో సుమారుగా రూ.1 లక్ష వరకు పొదుపు చేయవచ్చని చెబుతున్నారు.

## ధర వివరాలు..

మ్యాటర్ మోటార్ వర్క్స్ ఏరా 5000 ప్లస్ మోటార్ సైకిల్ గంటకు గరిష్టంగా 105 కిలోమీటర్ల వేగంతో వెళ్లగలదు. బ్యాటరీ ఫుల్ చార్జింగ్ చేస్తే సుమారుగా 172 కిలోమీటర్ల మైలేజ్ వస్తుంది. సిటీ రోడ్లపై ట్రాఫిక్‌లో అయితే సుమారుగా 125 కిలోమీటర్ల మైలేజ్ వస్తుంది. ఎకో, సిటీ, స్పోర్ట్ అనే రైడ్ మోడ్స్‌ను ఇందులో అందిస్తున్నారు. ఈ బైక్‌లో అందించే బ్యాటరీకి లైఫ్ టైమ్ వారంటీ సదుపాయం కూడా ఉంది. ఈ బైక్‌కు గాను ట్యూబ్‌లెస్ టైర్లను అందిస్తున్నారు. ఆండ్రాయిడ్ 11 ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా ఈ బైక్ పనిచేస్తుంది. 3జీబీ ర్యామ్, 4జీ ఎల్‌టీఈ, వైఫై, బ్లూటూత్, జీపీఎస్ వంటి సదుపాయాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ బైక్‌కు 3 ఏళ్ల వరకు వారంటీ లభిస్తుంది. ఈ బైక్‌ను కాస్మిక్ బ్లాక్, కాస్మిక్ బ్లూ, గ్లేసియర్ వైట్, బ్లేజ్ రెడ్, నోర్డ్ గ్రే కలర్ ఆప్షన్లలో లాంచ్ చేశారు. ఈ బైక్‌కు చెందిన ఎక్స్-షోరూం ధర రూ.1,93,826 గా ఉంది. దీన్ని చెన్నైలో ఉన్న ఈ కంపెనీ షోరూంలో కొనుగోలు చేయవచ్చు. లేదా ఈ కంపెనీకి చెందిన అధికారిక వెబ్‌సైట్‌లోనూ ఆర్డర్ చేయవచ్చు.



# మానవులకు పంది మూత్రపిండాలు.. అవయవ మార్పిడి రంగంలో గొప్ప మలుపు!

న్యూయార్క్ : పంది మూత్ర పిండాలను మానవులకు అమర్చే రోజులు రాబోతున్నాయి. ఇతర జాతుల అవయవాలను మానవులకు అమర్చడంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించే లక్ష్యంతో న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోని లంగోన్ హెల్త్ డాక్టర్లు అధ్యయనాలను నిర్వహించారు. సుదీర్ఘ కాలం నుంచి వేధిస్తున్న మానవ అవయవాల కొరత సమస్యను పరిష్కరించడం కోసం ఇతర జాతుల అవయవాలను ఉపయోగించగలగడంపై పరిశోధనలు చేశారు. దీనినే జెనోట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారు. దీనిలో ప్రధాన సమస్య మానవ శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థ. దీనికి హానికర వైరస్‌లు,



ప్రయోజనకరమైన దాతల అవయవాల మధ్య తేడా తెలియదు. వీటిలో ఏది శరీరంలో ప్రవేశించినా, దానిపైకి యాంటీబాడీస్‌ను పంపిస్తుంది. ఇవి దాత అవయవానికి హాని చేయగలవు. ఫలితంగా అవయవ మార్పిడి విఫలమవుతుంది. బ్రెయిన్ డెడ్ అయిన 57 ఏళ్ల వయసు గల పురుషునికి ఎన్‌వైయూ పరిశోధకులు పంది మూత్రపిండాలను విజయవంతంగా అమర్చారు. ఈ పంది మూత్రపిండాలను జన్యుపరంగా మార్పులు చేశారు. ఆయనను రెండు నెలలపాటు లైఫ్ సపోర్ట్‌పై ఉంచారు. ఆ సమయంలో క్రమం తప్పకుండా ఈ కొత్త అవయవంపై బయాప్సీస్ చేశారు. పంది అవయవం పట్ల రోగిలోని రోగ నిరోధక వ్యవస్థ ఏ విధంగా స్పందించిందో గుర్తించారు. 5,100 పంది, మానవ జన్యువులను మ్యాప్ చేశారు. శరీరంలోని ప్రతి రోగ నిరోధక కణాన్ని గుర్తించారు. ఈ విధానాలను మరో 20 మంది రోగులపై ప్రయోగించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# చిక్కుడు కాయలను తినడం లేదా..? అయితే ఈ అద్భుతమైన లాభాలను మీరు కోల్పోయినట్లే..!

మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉండే కూరగాయల్లో చిక్కుడు కాయలు కూడా ఒకటి. ఇవి సాధారణంగా మనకు రెండు రకాలుగా లభిస్తాయి. గింజలు, కాయ లావుగా ఉండే చిక్కుడు కాయలు, ఆయా భాగాలు పలుచగా, వెడల్పుగా ఉండే కాయలు.. ఇలా చిక్కుడు కాయలు రెండు రకాలుగా లభిస్తాయి. మొదటి రకానికి చెందిన చిక్కుడు కాయలను అడవి చిక్కుడు అని కూడా పిలుస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ కాయలు ఎక్కువగా కాస్తాయి. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. ఇక రెండో రకానికి చెందిన చిక్కుళ్లు మనకు అన్ని ప్రాంతాల్లోనూ, అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. అయితే చిక్కుడు కాయలను తినేందుకు చాలా మంది అంతగా ఆసక్తిని చూపించరు. కానీ ఇవి మనకు అనేక పోషకాలను, ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. చిక్కుడు కాయలను తరచూ తింటే అనేక లాభాలను పొందవచ్చు. ఇవి మన శరీరానికి పోషణను అందిస్తాయి. రోగాలు రాకుండా చూస్తాయి.



## నాన్ వెజ్ తినని వారికి..

చిక్కుడు కాయలను తరచూ తినడం వల్ల వృక్ష సంబంధ ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. నాన్ వెజ్ తినని వారికి చిక్కుళ్లను చక్కని ప్రత్యామ్నాయ ఆహారంగా చెప్పవచ్చు. వీటిని తింటే ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు. దీని వల్ల కండరాలకు మరమ్మత్తులు జరుగుతాయి. కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శారీరక శ్రమ, వ్యాయామం చేసే వారికి చిక్కుళ్లు ఎంతో దోహదం చేస్తాయి. వీటి వల్ల కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. చక్కని దేహ ధారుఢ్యం సొంతమవుతుంది. ఇవి శరీరానికి ఎంతో శక్తిని అందించి ఉత్సాహంగా, యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. వీటిని తినడం వల్ల నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఇక వీటిని తినడం వల్ల ప్రోటీన్లు, ఫైబర్‌ను సమృద్ధిగా పొందవచ్చు. అందువల్ల ఈ కాయలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయం చేస్తుంది.

## రక్తహీనతకు..

చిక్కుళ్లలో ఉండే ఫైబర్ వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి ఉండదు. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. చిక్కుళ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తింటుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది. చిక్కుళ్లలో అధికంగా ఉండే ఐరన్ వల్ల ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందుతాయి. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తం తక్కువగా ఉన్నవారు తరచూ చిక్కుళ్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే వీటిని తింటే ఫోలేట్ సైతం సమృద్ధిగా లభిస్తుంది. ఇది గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. గర్భస్థ శిశువు ఆరోగ్యానికి, ఎదుగుదలకు సహాయం చేస్తుంది. శిశువుకు పుట్టుక లోపాలు రాకుండా జాగ్రత్త పడవచ్చు.

## ఎముకల ఆరోగ్యానికి..

చిక్కుళ్లలో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తిని అందిస్తాయి. మనం తిన్న ఆహారం నుంచి శక్తి శరీరానికి అందేందుకు దోహదం చేస్తాయి. చిక్కుళ్లను తినడం వల్ల వాటిల్లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. చిక్కుళ్లలో ఉండే పొటాషియం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. చిక్కుళ్లో మాంగనీస్, కాపర్ సైతం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల నిర్మాణానికి, సాంద్రత పెరిగేందుకు దోహదం చేస్తాయి. దీని వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా చిక్కుడు కాయలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక ఇకపై చిక్కుళ్లు కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# చలికాలంలో చర్మం పగలకుండా సురక్షితంగా, కాంతివంతంగా ఉండాలంటే ఈ ఆహారాలను తినండి..!

చలికాలంలో చాలా మందికి సహజంగానే చర్మం పగులుతుంది. కొందరికి చర్మం పగలడంతోపాటు దురదలు కూడా వస్తుంటాయి. చర్మంపై పొట్టు రాలి అంద విహీనంగా కూడా కనిపిస్తుంది. చర్మం కాంతిహీనంగా మారి డల్‌గా కనిపిస్తుంది. ఈ క్రమంలోనే చలికాలంలో చర్మాన్ని రక్షించుకోవడం కష్టంగా మారుతుంది. అయితే చలికాలంలో చల్ల గాలి వల్ల చర్మంలో ఉండే తేమ బయటకు వెళ్తుంది. దీంతో చర్మం పొడిగా మారుతుంది. ఫలితంగా చర్మం పొట్టు రాలడం, దురదగా ఉండడం వంటివి సంభవిస్తాయి. అయితే చలికాలంలో ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకుంటే దాంతో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఉండే ఆహారాలను తీసుకుంటే ఈ సీజన్‌లో చర్మానికి ఎంతో మేలు జరుగుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.



## ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..

ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తీసుకుంటే చర్మం సురక్షితంగా ఉంటుంది. ఇవి శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటాయి. అందువల్ల చర్మంపై ఉండే ఎరుపుదనం, దురద వంటివి తగ్గిపోతాయి. చర్మ కణాలు సురక్షితంగా ఉంటాయి. చర్మంలో ఉండే తేమ బయటకు వెళ్లకుండా అడ్డుకోవచ్చు. దీంతో చర్మం పొడిబారకుండా తేమగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు మనకు ఎక్కువగా చేపలు, వాల్ నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలు, అవకాడో, ఆలివ్ ఆయిల్, బాదంపప్పు, బ్రెజిల్ నట్స్, పొద్దు తిరుగుడు విత్తనాలు వంటి ఆహారాల్లో లభిస్తాయి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు విటమిన్ ఇ, జింక్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి చర్మాన్ని సురక్షితంగా ఉంచుతాయి.

## కూరగాయలు, పండ్లు..

నీటి శాతం అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను తీసుకుంటున్నా కూడా చర్మానికి మేలు జరుగుతుంది. ఇవి చర్మానికి కావల్సిన తేమను అందిస్తాయి. చర్మం పొడిబారకుండా చూస్తాయి. కీరదోస, కొత్తిమీర, పుచ్చకాయ, నారింజ పండ్లు వంటి ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుంది. అలాగే చికెన్ లేదా వెజిటబుల్ సూప్‌లను తాగవచ్చు. ఇవి కూడా చర్మానికి కావల్సిన తేమను అందించి చర్మాన్ని పగలకుండా చూస్తాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తినడం వల్ల కూడా చర్మానికి సంరక్షణ లభిస్తుంది. వీటి వల్ల చర్మ కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. చర్మ కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా క్యాప్సికం, బ్రోకలీ, కివి, పాలకూర, క్యారెట్లు, చిలగడదుంపలు, గుమ్మడికాయలు, పప్పు దినుసులు, శనగలు వంటి ఆహారాల్లో లభిస్తాయి. కనుక వీటిని తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

## ప్రో బయోటిక్ ఆహారాలు..

ప్రో బయోటిక్ ఆహారాలను ఈ సీజన్ లో రోజూ తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవి చర్మ కణాలను రక్షిస్తాయి. చర్మం వాపులకు గురి కాకుండా చూస్తాయి. దీని వల్ల చర్మం పగలకుండా సురక్షితంగా ఉంటుంది. పెరుగు, మజ్జిగ, పాలు వంటివి ఈ కోవకు చెందుతాయి. కనుక ఈ ఆహారాలను ఈ సీజన్‌లో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. ఇక చలికాలంలో చర్మం సురక్షితంగా ఉండాలంటే మద్యం అతిగా సేవించకూడదు. అలాగే టీ, కాఫీలను కూడా మరీ అతిగా తాగకూడదు. చక్కెర పానీయాలను తీసుకోవడం మానేయాలి. ప్రాసెస్ చేయబడిన ఆహారాలను ఎట్టి పరిస్థితిలోనూ తీసుకోకూడదు. ఈ విధంగా ఆహారం విషయంలో పలు జాగ్రత్తలను పాటిస్తే చలికాలంలో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. చర్మం పగలకుండా ఉంటుంది.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\